నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

శుక్రవారం | 9 మార్చి 2018 | విజయవాడ

సంపుటి 11 | సంచిక 133

| పేజీలు 12+8+16 | వెల: రూ. 5.00


Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, బహుళ పక్ష తిథి : అష్టమి పూర్తి, జ్యేష్ఠ తె.4.33, వర్జ్యం ఉ.8.40 నుంచి 10.14 వరకు,
రాహుకాలం: ఉ.10.30 నుంచి 12.00 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు, తిరిగి మ.12.24 నుంచి 1.12 వరకు సూర్యోదయం : ఉ.6.32 గం; సూర్యాస్తమయం: సా. 6.21 గం.

ఎన్నికల సంక్షేమం

వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి యనమల పెద్దపీట



మొత్తం బడ్జెట్.. రూ.1,91,063.61కోట్లు
రెవెన్యూ వ్యయం.. రూ.1,50,270.99కోట్లు
మూలధన వ్యయం.. రూ.28.678.49కోట్లు
గతంలో పోలిస్తే 21.70శాతం పెరిగిన బడ్జెట్

- బీసీ సంక్షేమానికి రూ.12,200 కోట్లు • కాపుల సంక్షేమానికి రూ.1,000 కోట్లు
- కేంద్రం నుంచి బయటకు వచ్చేశాం • మరింత కష్టకాలం తప్పదేమో
- నిధులు ఇవ్వకుంటే పోరాటమే • ఇక మరింత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కోక తప్పదేమో
- ఎపి ఆర్థిక మంత్రి యనమల రామ కృష్ణుడు

(అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 -19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.1,91,063.61 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక మంత్రి యనమల రామకష్ణుడు శాసనసభలో బడ్జెట్ ప్రసంగం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి సాయం అందడం లేదని, విభజనలో ఆదాయాన్ని, రాజధానిని కోల్పోవడం రాష్ట్రానికి తీరని నష్టం కలిగించిందన్నారు. అసమంజసంగా జరిగిన విభజనవల్లే రాష్ట్రానికి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. కేంద్రం నుంచి సకాలంలో అందని సాయం సమస్యను మరింత జఠిలం చేసిందన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకుని ముందుకెళ్తున్నామన్నారు. కేంద్రం ఉదాసీనత కనబరచకపోతే మరింత వద్ధి, ప్రగతి సాధ్యమయ్యేదని అభిప్రాయపడ్డారు. హామీల అమలుకు, ఇతర రాష్ట్రాలతో సమానంగా నిలిచేవరకు పట్టుదలతో పోరాడతామన్నారు. మూడేళ్లలో జాతీయ సగటు వద్ధి 7.30 శాతంతో పోలిస్తే రాష్ట్రం రెండంకెల వద్ధి సాధించడం ముదావహమన్నారు. నిస్పృహ నుంచి ఆశ, భ్రమల

మిగతా 6లో



రైతుల ఆదాయం రెట్టింపే లక్ష్యం



- వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ శాఖల బడ్జెట్ రూ.19,070.36 కోట్లు • రెవెన్యూ వ్యయం రూ.18,602.98కోట్లు • పెట్టుబడి వ్యయం రూ.467.38 కోట్లు • ఉపాధి హామీ పథకం కింద వ్యవసాయ అనుబంధ రంగాలకు • రూ.4,730 కోట్లు • వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి సోమిరెడ్డి

మహిళలు స్ఫూర్తిదాతలు



- మేకల్ని అమ్మి మరుగుదొడ్డి నిర్మించుకున్న కున్వర్ బాయి • ప్రతి ఒక్కరి మనసులో ఆమె ఉండిపోతారు • మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ స్పందన

వివరాలు 12లో

బంగ్లాదేశ్‌పై భారత్ విజయం



- ముక్కోణపు సిరీస్‌లో భారత్ బోణీ • 6 వికెట్ల తేడాతో గెలుపు • 55 పరుగులతో రాణించిన శిఖర్ ధావన్ • తొలుత బ్యాటింగ్ చేసి 139 పరుగులు చేసిన బంగ్లాదేశ్ • 8 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించారు

వివరాలు 12లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

హోదా కోసం పార్లమెంటు ముట్టడి యత్నం



- ఢిల్లీలో ఏపీసీసీ నాయకుల అరెస్టు • విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ • అరెస్టయిన వారిలో ఏపీసీసీ అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ, ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి • ఆంధ్ర ప్రజల ఆవేదనను మోడీ సర్కార్ పట్టించుకోవడం లేదని ఆగ్రహం

వివరాలు 11లో

ఇక వెనక్కి తగ్గలేము

ప్రధానితో స్పష్టంగా చెప్పానన్న చంద్రబాబు



- అందుబాటులోని మంత్రులతో చంద్రబాబు సమావేశం
- ప్రధానితో సంభాషణ వివరాల వెల్లడి
- కూర్చుని మాట్లాడుకుంటే సరిపోతుందని ప్రధాని అన్నారు
- నాలుగేళ్లు ఓపికగా వ్యవహరించానని చెప్పాను
- ఇది ప్రజా నిర్ణయమని, సొంత నిర్ణయం కాదని చెప్పాను
- ఓసారి ఢిల్లీకి వచ్చి మాట్లాడాలని మోడీ కోరారన్న చంద్రబాబు



అమరావతి: రాష్ట్రంలో రాజకీయ పరిణామాల నేపథ్యంలో అందుబాటులో ఉన్న మంత్రులతో అత్యవసరంగా సమావేశమైన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధానితో జరిగిన ఫోన్ సంభాషణను వారికి వివరించారు. కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారం అయ్యేదని ప్రధాని తనతో అన్నట్టు సీఎం వెల్లడించారు. నాలుగేళ్లు ఓపికతో ఉన్నామని ప్రధానితో చెప్పానన్నారు. ప్రధాని పిలిచినప్పటికీ ఇప్పుడు వెనక్కి తగ్గే పరిస్థితి లేదని మంత్రులతో సీఎం చెప్పారు. మనం తీసుకున్నది సొంత నిర్ణయం కాదని, ప్రజల సెంటిమెంట్‌ను గౌరవించి తీసుకున్న నిర్ణయమని ప్రధానితో చెప్పానని వివరించారు. అన్ని విషయాలూ మాట్లాడుదామని, ఢిల్లీకి రావాలని ప్రధాని తనను ఆహ్వానించారని సీఎం తెలిపారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వెనక్కి తగ్గలేమని, ఆ స్థాయి దాటిపోయిందని చెప్పినట్టు వివరించారు. రాష్ట్రానికి ఏదైనా చేయాలనుకుంటే మీకు అవకాశం ఉంది.. చేయండి అని ప్రధానిని కోరానని చంద్రబాబు తెలియజేశారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, దేవినేని ఉమామహేశ్వరరావు, పి నారాయణ, నక్కా ఆనంద్ బాబు, రాష్ట్ర ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు. ఓ పార్టీది నమ్మక ద్రోహం, మరో పార్టీ మోసం: తెలుగు దేశం పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకే కేంద్ర మంత్రి పదవు లకు తాము రాజీనామాలు చేశామని అశోక్ గజపతి రాజు తెలిపారు. ఎన్డీయేలో మాత్రం కొనసాగుతున్నట్టు స్పష్టం చేశారు. రాజీనామా పత్రాలను ప్రధాని నరేంద్ర మోడీకి సమర్పించిన అనంతరం సుజనా చౌదరితో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మంత్రులుగా దేశానికి సేవ చేసే అవకాశం కల్పించినందుకు మోడీకి కృతజ్ఞతలు తెలిపినట్టు చెప్పారు. 'ఎలాంటి దాపరికాలూ లేవు. రాజీనామా చేయాల్సిందిగా టిడిపి అధిష్ఠానం మార్గ నిర్దేశం చేసింది. అందుకే ప్రధానిని కలిసి రాజీనామాలను సమర్పించాం. ఇన్నాళ్లూ కలిసి పని చేశాం కాబట్టి ప్రధాని మోడీ మమ్మల్ని పిలిచి మాట్లాడారు. ఆయన బృందంలో పౌర విమానయాన శాఖ మంత్రిగా పని చేసిన నాకు మంచి బృందాన్ని ఇచ్చారు. చాలా తక్కువ మంది

మిగతా 6లో

అటు ఇటు రాజీనామాల ఆమోదం



- కేంద్ర మంత్రుల రాజీనామాను ఆమోదించిన మోడీ సర్కార్ • బీజేపీ మంత్రుల రాజీనామాను ఆమోదించిన టీడీపీ సర్కార్ • కేంద్రం దూకుడుతో టీడీపీ సైతం దూకుడు పెంచే యోచన? • కేంద్రం నిర్ణయం వచ్చే వరకు టీడీపీ సర్కార్ ఓపిక పట్టిందా? • రాజీనామాలు సరే ఎన్డీయేలో భాగస్వాములుగా ఉంటారా విడిపోతారా

(ఏపీ-పొలిటికల్‌బ్యూరో) : కేంద్రం మంత్రి వర్గంలోనూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్గంలోనూ జరిగిన రాజీనామాలకు ఆమోదముద్ర పడింది. ఏపీకి ప్రత్యేక హోదా, విభజన బిల్లులోని హామీల అమలు జరగలేదని కేంద్రం నుంచి టీడీపీ చెందిన కేంద్ర మంత్రులు ఆశోక గజపతిరాజు, సుజనాచౌదరి రాజీనామా చేసి బయటకు వచ్చారు. ఇటు రాష్ట్రమంత్రి వర్గం నుంచి మంత్రి కామినేని శ్రీనివాస్, మాణిక్యాల రావు రాజీనామా చేశారు. అయితే అటు టీడీపీ మంత్రుల రాజీనామాను కేంద్రం ఆమోదించిన వెంటనే బీజేపీ మంత్రుల రాజీనామాలను ఆంధ్రప్రదేశ్‌లోని టీడీపీ సర్కార్ ఆమోదించింది. ఏపీకి హోదా, విభజన బిల్లులోని హామీల విషయంలో ఏపీలో సాగుతున్న ఆందోళనలపై



కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కార్ కాస్త కట్టువుగానే వ్యవహరించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే తమ మంత్రి పదవికి సుజనా చౌదరి, అశోక గజపతి రాజు రాజీనామా చేసి వచ్చాక తొలుత అన్నింటికంటే ముందే నరేంద్రమోడీ సర్కార్ స్పందించి వాటిని ఆమోదించింది. అయితే తమ పదవులకు రాజీనామా చేసిన బీజేపీ మంత్రుతులు మాణిక్యాలరావు, కామినేని శ్రీనివాస్‌ల రాజీనామాలను ఆ పదిప టీడీపీ సర్కార్

మిగతా 6లో

మోడీకి ఇక గడ్డుకాలమే

అందరూ దూరమవుతారని హెచ్చరించిన శివసేన



- శివసేన సంచలన వ్యాఖ్య • ఈ పరిణామాన్ని ముందే ఊహించాం • భాగస్వామ్య పార్టీలను ఎలా చూసుకోవాలో బీజేపీకి తెలియదు • ఇక ఒక్కో పార్టీ వైదొలగుతుంది • శివసేన నేత సంజయ్ రౌత్

11లో

చరిత్రహీనుడు చంద్రబాబు

రాజీనామా చేశామంటూ ఎన్డీయేలో కొనసాగడం ఏంటీ? : జగన్ సూటి ప్రశ్న

- చంద్రబాబుపై వైఎస్ జగన్ ఫైర్ • మా అవిశ్వాసానికి బాబు మద్దతు ఇవ్వాల్సిందే • బాబు కోరితే ఇంకా ముందే అవిశ్వాసం పెడతాం • బాబు దిగిరావడం ప్రజా విజయం • హోదాకు ఎవరు సంతకం చేస్తారో వారికే మా మద్దతు • విలేకరుల సమావేశంలో వై ఎస్ జగన్



(సంతరావూరు నుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చరిత్ర హీనుడిగా మిగిలిపోకుండా ఉండాలంటే తాము ఈ నెల (మార్చి) 21న కేంద్రంపై ప్రవేశ పెట్టబోయే అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చి తీరాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన కోరితే ఇంకా ముందుగానే అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు తాను సిద్ధమని, ఒక వేళ చంద్రబాబే అవిశ్వాసం పెట్టేందుకు ముందుకు వచ్చినా మద్దతు ఇచ్చి తీరుతామని ఆయన హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు మంచి జరిగితే తాను ఎలా పని చేసేందుకైనా సిద్ధమని అన్నారు. మార్చి 21నే

మిగతా 6లో

అంతా ఇంతే!



హోదాపై వీళ్లిద్దరూ కలిసి మనల్ని మోసం చేశారు

బడ్జెట్‌లో మాదిగలకు పెద్దపీట సిఎంకు ధన్యవాదాలు : మంత్రి కె.ఎస్.జవహర్

విజయవాడ, సూర్య బ్యూరో : మాదిగలు, చర్మకారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, 2018-19లో అధిక నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబునాయుడుకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్. జవహర్, మాదిగ జేఏసీ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్ లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా మంత్రి జవహర్ మాట్లాడుతూ, రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా డప్పు కళాకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.12 కోట్లు కేటాయించిందన్నారు. చర్మకారుల అభివ ద్ధికి రూ.60 కోట్లు, లిడ్గ క్యాప్ నకు రూ.40 కోట్లు బడ్జెట్ లో కేటాయించారన్నారు. మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా వారి సంక్షేమానికి పెద్దపీట వేయడం సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రోడ్డుపక్కనున్న చర్మకారులను ఆర్థికంగా అభివ ద్ధి చెందాలనే ఉద్దేశంతో సీఎం బడ్జెట్ లో నిధులు కేటాయించారన్నారు. కాంగ్రెస్ హయాంలో లిడ్గ క్యాప్ నిర్వీర్యమైందన్నారు. ఆ వ్యవస్థకు పునర్జీవం కల్పించిన ఘనత చంద్రబాబునాయుడిదేనన్నారు. 2018-19 బడ్జెట్ లో లిడ్గ క్యాప్ నకు రూ.40 కోట్లు కేటాయించడం ఆనందకరమన్నారు. ఆర్థికమంత్రి యనమల రామక ష్ణుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకూ ఎంతో మేలు కలుగజేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్. జవహర్ కొనియాడారు. ముఖ్యంగా సమాజంలో నిరాదరణకు గురవుతున్న హిజ్రాల శ్రేయస్సును ద ష్టిలో పెట్టుకుని వారి సంక్షేమానికి రూ.20 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు.



ఏపీ 2018-19 బడ్జెట్ వివరాలు
సంక్షేమ రంగానికి పెద్ద పీట

2018-19 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు గురువారం రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా యనమల మాట్లాడుతూ, సంక్షేమ రంగానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. అమరావతిపై ప్రపంచ దేశాలు దృష్టి సారించాయని చెప్పారు. 10.96 శాతం వృద్ధి రేటు సాధించామని తెలిపారు. ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించేలా పని చేస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రం నుంచి నిధులు అందక చాలా బాధలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర బడ్జెట్ – రూ. 1,91,063.61 కోట్లు
కేపిటల్ వ్యయం అంచనా – రూ. 28,678.49 కోట్లు
ఆర్థిక లోటు అంచనా – రూ. 24,205.21 కోట్లు
రెవెన్యూ వ్యయం.. రూ.1,50,270.99కోట్లు
మూలధన వ్యయం.. రూ.28.678.49కోట్లు
గతంలో పోలిస్తే 21.70శాతం పెరిగిన బడ్జెట్
వ్యవసాయ రంగానికి – రూ. 12,355.32 కోట్లు



సాగునీటి రంగానికి – రూ. 16,978.23 కోట్లు
ఇంధన రంగానికి – రూ. 5,052.54 కోట్లు
సంక్షేమ రంగానికి – రూ. 13,720 కోట్లు
గ్రామీణాభివృద్ధికి – రూ. 20,815.98 కోట్లు
మత్స్యకారుల అభివృద్ధికి – రూ. 77 కోట్లు
న్యాయ శాఖకు – రూ. 886 కోట్లు
విద్యా శాఖకు – రూ. 24,185 కోట్లు
సాంకేతిక విద్యకు – రూ. 818 కోట్లు
ఆదరణ పథకానికి – రూ. 750 కోట్లు
కాపు సామాజిక వర్గ విద్యార్థులకు – రూ. 400 కోట్లు
హిజ్రాల సంక్షేమానికి – రూ. 20 కోట్లు



సెకండరీ విద్యకు – రూ. 21,612 కోట్లు
రుణ మాఫీకి – రూ. 4,100 కోట్లు
కాపు కార్పొరేషన్‌కు – రూ. 1000 కోట్లు
బీసీ సంక్షేమం – రూ. 4,477 కోట్లు
వ్యవసాయం, అనుబంధ రంగాలకు గత ఏడాది కంటే 35 శాతం ఎక్కువ నిధులు
ఇరిగేషన్‌కు పోలవరానికి రూ. 9,000 కోట్లు
పట్టణాభివృద్ధికి – రూ. 7,740 కోట్లు
సాధారణ సేవలకు – రూ. 56,113.17 కోట్లు
పరిశ్రమలు, గనులు – రూ. 3,074 కోట్లు
హోమ్ శాఖకు – రూ. 6,226 కోట్లు
పర్యాటక శాఖకు – రూ. 290 కోట్లు
సీఆర్డీఏకు – రూ. 7,761 కోట్లు
కార్మిక, ఉపాధి కల్పనకు – రూ. 902 కోట్లు
క్రీడలు, యువజన సర్వీసులకు – రూ. 1,635 కోట్లు



గృహ నిర్మాణం – రూ. 3,679 కోట్లు
వైద్య రంగం – రూ. 8,679 కోట్లు
చేనేత కార్మికులకు – రూ. 42 కోట్లు
చంద్రన్న పెళ్లి కానుక (బీసీలకు) – రూ. 100 కోట్లు
ఈబీసీల ఫీజు రీయింబర్స్‌మెంట్ – రూ. 700 కోట్లు
ఎంబీసీల ఫీజు రీయింబర్స్‌మెంట్ – రూ. 100 కోట్లు
మేదరుల సంక్షేమం – రూ. 30 కోట్లు
బీసీ కార్పొరేషన్ – రూ. 600 కోట్లు
ఫైబర్ గ్రిడ్ – రూ. 600 కోట్లు
ఎన్టీఆర్ వైద్య సేవ – రూ. 1000 కోట్లు



ఏపీ మెడ్‌టెక్ జోన్ – రూ. 270 కోట్లు
పేదల ఇళ్ల నిర్మాణానికి భూ సేకరణ – రూ. 575 కోట్లు
విశాఖ– చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు – రూ. 1,668 కోట్లు
ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు – రూ. 300 కోట్లు
ఐటీ – రూ. 461 కోట్లు
ఐటీకి ప్రోత్సాహకాలు – రూ. 400 కోట్లు
ఈ– ప్రగతి – రూ. 200 కోట్లు
దుల్హన్ పథకానికి – రూ. 80 కోట్లు
ఇమాం, మౌజమ్‌లకు ప్రోత్సాహకాలు – రూ. 75 కోట్లు
అన్న క్యాంటీన్లకు – రూ. 200 కోట్లు
ఎన్టీఆర్ పెన్షన్ స్కీమ్ – రూ. 5,000 కోట్లు
డ్వాక్రా రుణ మాఫీ – 1,700 కోట్లు
వైశ్యుల సంక్షేమం – రూ. 30 కోట్లు



జనతా వస్త్రాల పంపిణీకి – రూ. 200 కోట్లు
చేనేత కార్మికులకు నూలు పంపిణీలో రాయితీ
50 ఏళ్లు పైబడిన మత్స్యకారులకు పెన్షన్లు
మరపడవలు, వలల సబ్సిడీకి రూ. 72 కోట్లు

బడుగులకు బడ్జెట్‌లో పెద్దపీట

• వెనుకబడిన తరగతుల సంక్షేమానికి రూ. 4475 కోట్లు • కాపుల సంక్షేమం కోసం రూ. వెయ్యి కోట్లు • వైశ్యుల సంక్షేమం కోసం రూ. 30 కోట్లు • విద్యార్థుల ఫీజులకు రూ. 2165 కోట్లు • ట్యూషన్ ఫీజులకు రూ. 700 కోట్లు • కల్లు గీత కార్మికులకు రూ. 70 కోట్లు • ఆదరణ పథకానికి రూ. 750 కోట్లు • బిసి ఉపకార్యాచరణ పథకానికి మొత్తం కేటాయింపులు రూ. 12200 కోట్లు

(వెలగపూడి సూర్య ప్రధాన ప్రతినిధి) : నవ్యాంధ్రలో బడుగుల సంక్షేమానికి ఈ యేడాది బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. బిసి ఉపకార్యాచరణ పథకానికి మొత్తం కేటాయింవులను రూ. 12200 కోట్లుగా కేటాయించింది. వెనుకబడి తరగతుల విద్యార్థుల ట్యూషన్ ఫీజులు ఎన్టీఆర్ విద్యోన్నతి పథకాలకు రూ. 2165 కోట్లను ప్రతిపాదించింది. అలాగే కావు సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు రూ. 400 కోట్లు ప్రతిపాదించారు. చేతి వృత్తుల వారికి ఆదరణ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు రూ. 750 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించారు. దీని ద్వారా 2,55,000 మంది లబ్దిపొందుతారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం రూ. 4477 కోట్లు కేటాయించారు. దాంతోపాటు వైశ్యుల సంక్షేమం కోసం రూ. 30 కోట్లు, కావుల సంక్షేమం కోసం రూ. వెయ్యి కోట్లు కేటాయించారు. చేనేత పనివారికి 50 శాతం సబ్సిడీపై జనతా వస్త్రాలుగా సరఫరా చేయాలని నిర్ణయించారు. ఈ పథకంతోపాటు ఇతర సంక్షేమ పథకాలకు ప్రస్తుత కేటాయింవులను దాదావు 10 రెట్లు పెంచుతూ రూ.200 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించారు. పట్టునేత పనివారికి నూలు కొనుగోలుపై రాయితీ కోసం రూ. 42 కోట్లు ప్రతిపాదించారు. సాంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధి కోసం 77 కోట్లు ప్రతిపాదించగా రజకుల నైవుణ్య అభివృద్ధి కోసం రూ. 70 కోట్లు ప్రతిపాదించారు. దూదేకుల నైవుణ్యాభివృద్ధికి రూ. 40 కోట్లు, నాయీ బ్రాహ్మణుల నైవుణ్యానికి రూ. 30 కోట్లు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ అత్యంత వెనుకబడిన సంక్షేమ అభివృద్ధి సంస్థకు ఆర్థిక సహాయాన్ని రూ. వంద కోట్లుగా ప్రకటించారు. అలాగే కల్లుగీత కార్మికులకు 70 కోట్లు, వాల్మీకి బోయలకు రూ. 50 కోట్లు, వడ్డెరలకు రూ. 50 కోట్లు, విశ్వబ్రాహ్మణులకు రూ. 50 కోట్లు, సగరులకు రూ. 40 కోట్లు, మేదరులకు రూ. 30 కోట్లు, కృష్ణ బలిజ, వూసలకు రూ. 25 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించారు.

వెనుకబడిన విద్యార్థుల విషయంలో విద్యావ్యవస్థను మెరుగుపర్చడానికి మేము తీవ్రంగా కృషి చేస్తున్నామని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తన ప్రసంగంలో పేర్కొన్నాడు. ప్రీ, పోస్టుమెట్రిక్ స్కాలర్ షిప్‌లకు, ట్యూషన్ ఫీజుల వాపసులకు ఎన్టీఆర్ విద్యోన్నతికి, ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ, హాస్టల్, రెసిడెన్షియల్ పాఠశాలకు దాదావు 16 లక్షల విద్యార్థులకు లబ్ధిచేకూర్చే విధంగా బిసి స్టడీ సర్కిల్ వంటి పథకాలకు గతంలో కేటాయించిన రూ. 1732 కోట్లపై 25 శాతం పెంవు చేస్తూ 2065 కోట్లు ప్రతిపాదిస్తున్నాం. అదే విధంగా కావు సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు 400 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.



ఆర్థికంగా వెనుకబడి విద్యార్థులకు ట్యూషన్ ఫీజుకై 700 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు వివరించారు.

సాంఘిక సంక్షేమానికి రూ. 1,050 కోట్లు

నాణ్యమైన విద్య ద్వారా షెడ్యూల్డ్ కులాల సాధికారతకు ప్రభత్వం 1,067 సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో 97930 మంది విద్యార్థుల వసతికి విద్యాభ్యాసానికి రూ. 1,050 కోట్లను ప్రతిపాదించారు. షెడ్యూల్ కుటుంబాల ఆర్థిక సహాయానికి రూ. 901కోట్లు, చర్మ కారుల జీవనోపాధికి రూ. 60 కోట్లు, లిడ్గ క్యాప్ సంస్థకు రూ. 40 కోట్లు డప్పు కళాకారుల పెన్షన్లకు రూ. 12 కోట్లు ప్రతిపాదించారు. 250 కంటే జనాభా కలిగి అనుసంధానం లేని ఎస్సీ



ఆవాసాలను కలువుతూ 446 రహదారులను రూ. 452 కోట్లతో నిర్మించడానికి అనుమతులు మంజూరయ్యాయి. ఈ బడ్జెట్‌లో మొత్తం ఎస్సీ కాంపోనెంట్ కేటాయింవును 14 శాతం పెంచుతూ రూ. 11228 కోట్లుగా ప్రతిపాదించారు.

గిరిజన సంక్షేమానికి ప్రాధాన్యత

రెసిడెన్షియల్ స్కూల్ భవనాల నిర్మాణానికి రూ. 250 కోట్లు, గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్స్ స్కూల్స్ కోసం రూ. 670 కోట్లు, షెడ్యూల్డ్ తెగల ఆర్థిక సహాయానికి, నైవుణ్య పెంవు కార్యాక్రమాలకు రూ. 262 కోట్లు ప్రతిపాదించారు. గిరిజన ప్రాంతాలలో సేవలకు కోసం రూ. 90 కోట్లు, గిరిజన పోషకాహారం కోసం రూ. 40 కోట్లు, ఐటిడిఎలలో మార్కెటింగ్, మౌళిక సదుపాయాల కల్పనకు రూ. 50 కోట్లు ప్రతిపాదించారు. ఎస్టీ కాంపోనెంట్ క్రింది 18 శాతం పెంచుతూ రూ. 4176 కోట్లుగా ప్రతిపాదించారు.

అల్పసంఖ్యాక వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ

విదేశీ విద్య పథకాలకు అల్ప సంఖ్యాక వర్గాల విద్యార్థులకు కేటాయింవు రూ. 30 కోట్లకు పెంచారు. ఇమామ్స్, మౌజమ్స్‌కు రూ. 75 కోట్లు, బ్యాంకులతో అనుసంధానం చేస్తూ ఆదాయ వనరులు చేకూరే పథకాలకు బడ్జెట్ కేటాయింవులు రూ. 100 కోట్ల నుంచి 150 కోట్లకు పెంచుతూ ప్రతిపాదించారు. క్రిస్టియన్ మైనార్టీల కేటాయింవును రెట్టింవు చేస్తూ రూ. 35 కోట్ల నుంచి రూ. 75 కోట్లకు ప్రతిపాదించారు. మొత్తం అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింవును రూ. 840 కోట్ల నుంచి 31 శాతం పెంచుతూ 1102 కోట్లు ప్రతిపాదించారు.

విద్యకు పెరిగిన కేటాయింపులు



• డిజిటల్ తరగతి గదులకు రూ. 117 కోట్లు • మరుగుదొడ్లకు రూ. 100 కోట్లు • మోడల్ పాఠశాలలకు రూ. 377 కోట్లు • ఎడ్యుకేషన్ నాలెడ్జ్ హబ్ కోసం రూ. 160 కోట్లు • పాలిటెక్నిక్ కళాశాలలో సదుపాయాలకు రూ. 158 కోట్లు • ఉన్నత విద్యా శాఖకు మొత్తం రూ. 2835 కోట్లు • సెకండరీ విద్యకు బడ్జెట్‌లో రూ. 21612 కోట్లు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : ప్రభుత్వ స్కూళ్ళలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థుల చదువుకు ప్రభుత్వం చేయూతనిచ్చేలా బడ్జెట్‌లో నిధులను కేటాయించింది. సెకండరీ విద్యకోసం ఈ యేడాది బడ్జెట్‌లో రూ. 21,612 కోట్ల నిధులను కేటాయిం చింది. మోడల్ పాఠశాలల కోసం రూ. 375 కోట్లు, పాఠశాలలో పారిశుధ్య మరుగుదొడ్ల కోసం రూ. 100 కోట్లు, డిజిటల్ తరగతి గదులలో కొత్త తరహా బోధనా విధానం కోసం రూ. 117 కోట్లు ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఎడ్యుకేషన్ నాలెడ్జ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఏర్పాటుచేసిన నాలెడ్జమిషన్ పథకానికి రూ. 160 కోట్లు, మధ్యాహ్న భోజన పథకానికి రూ. 23 కోట్లు కేటాయించారు. ప్రతి విశ్వ విద్యాలయానికి రూ.40 కోట్ల చొవ్పున నిధులను కేటాయించడంతోపాటు తిరుపతి మహిళా విశ్వ విద్యాలయానికి విద్యార్థినుల హాస్టల్ సౌకర్యం కోసం రూ. 20 కోట్లను ప్రతిపాదించారు. పాలిటెక్నిక్ కళాశాలలో మౌళికసదుపాయాలను ప్రయోగ సదుపాయాల కోసం రూ. 155 కోట్లు కేటాయించారు. ఉన్నత విద్యాశాఖకు మొత్తం రూ. 2835 కోట్లను కేటాయించారు.



నైవుణ్యాభివృద్ధికి రూ. 300 కోట్లు : విద్యార్థులు నిరుద్యోగ యువత ప్రయోజనం కోసం నైవుణ్యాభివృద్ధి శాఖకు రూ. 300 కోట్లు కేటాయించారు. పారిశ్రామికాభివృద్ధి వేగవంతమైన పారిశ్రామికీకరణకు దోహదం చేస్తున్న పాలిటెక్నిక్ కళాశాలల ఆధునీకరణకు రూ. 176 కోట్లను ప్రతిపాదించారు. చంద్రన్న భీమా పథకానికి రూ. 140 కోట్లు ప్రకటించారు. అంతేకాక 9, 10 ఇంటర్‌మీడియట్ ఐటిఐలలో చదివే శ్రామికుల పిల్లలు ఒక్కొక్కరికీ రూ. 1200 చొవ్పున ఇద్దరు పిల్లలకు ఇస్తారు.

ఆరోగ్య సంరక్షణకు రూ. 8463 కోట్లు : ఈ యేడాది బడ్జెట్‌లో ఆరోగ్యరంగానికి రూ. 8463 కోట్లు ప్రతిపాదించారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం గ్రామంలో మూత్రపిండాల వ్యాధుల బాధితులకు సత్వరం ఉపశమనం కలిగేలా 14 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. తల్లి బిడ్డా ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ వైద్యపరీక్ష, చంద్రన్న సంచార చికిత్స, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు, మహాప్రస్థానం వంటి సేవలు ఆరోగ్య సంరక్షణ క్రింద ప్రజలకు అందనున్నాయి.

గృహనిర్మాణానికి రూ. 4752 కోట్లు : 2022 నాటికి ప్రతి ఒక్కరికీ పక్కా ఇళ్ళు కట్టించాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఊతమిచ్చేలా గత సంవత్సరం కేటాయించిన రూ. 1452 కోట్లకు 3 రెట్లకు పైగా ఈ యేడాది బడ్జెట్‌లో రూ. 4752 కోట్లను ప్రతిపాదించారు. ఫిబ్రవరి 2018 నాటికి రెండు లక్షల డెబ్బైవేల ఇళ్ళు పూర్తి అయ్యాయి. ప్రధాన మంత్రి ఆవాసయోజన అనుసంధానంతో ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ క్రింది 1,25,000 ఇళ్ళు నిర్మాణంలో వున్నాయి. మరో 4,50,000 ఇళ్ళు ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ క్రింద వివిధ దశలలో నిర్మాణంలో వున్నాయి.

ఆహార భద్రతకు రూ. 3495 కోట్లు : ఆహార భద్రతలో అత్యున్నత లక్ష్యాలను సాధించేందుకు ఈ యేడాది బడ్జెట్‌లో రూ.3,495 కోట్లు ప్రతిపాదించారు. మొదటి దశలో 6,500 చౌక దుకాణాలను విలేజ్‌మాల్స్ స్థాయికి పెంచుతారు. ఎల్పీజీ ప్యాకేజ్‌ను పేద మహిళలకు గిరిజన ప్రాంతాలలో అందించనున్నారు.

జలవనరులకు రూ. రూ. 16,978 కోట్లు : పోలవరం ప్రాజెక్ట్‌తోపాటు నిర్మాణ పనులను త్వరితగిన పూర్తి చేసేందుకు ఈ యేడాది బడ్జెట్‌లో రూ. 16,978 కోట్లు కేటాయించారు. మహేంద్ర తనయా, వంశధార; తోటపల్లి, ఉత్తరాంధ్ర సుజలస్రవంతి, వురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం, గోదావరి డెల్టా ఆధునీకరణ, చింతలవూడి ఎత్తిపోతల పథకం, కృష్ణాడెల్టా ఆధునీకరణ తదితర సాగునీటి పథకాలు సకాలంలో పూర్తి చేసేలా ప్రభుత్వం ఈ కేటాయింవులు చేసింది.

రోడ్లు రవాణాలకు రూ. 4703 కోట్లు : రాష్ట్రంలో రహదారుల నెట్‌వర్క్‌కను ఆధునీకరించేందుకు రోడ్లు, భవనాల శాఖకు ఈ యేడాది బడ్జెట్‌లో రూ. 4703 కోట్లు ప్రతిపాదించారు. పల్లెలకు ప్రత్యేకించి గిరిజన ప్రాంతాలలో వున్న గ్రామాలకు బస్సులు నడిపే ఉద్దేశ్యంతో రోడ్డు రవాణా సంస్థకు రూ. 200 కోట్లు గ్రాంటుగా మంజూరు చేసేందుకు ప్రతిపాదించారు. ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా విస్తరించబడిన రాయితీలను వూరించేందుకు రూ. 290 కోట్లు ఆర్టీసీకి చెల్లించేందుకు ప్రతిపాదించారు.

గ్రామీణాభివృద్ధికి రూ. 23439 కోట్లు : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు బలోపేతం చేసేలా 201819 సంవత్సరానికి 11 శాతం వృద్ధిరేటుతో రూ. 23,439 కోట్లు కేటాయించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం క్రింద ఈ యేడాది రూ. 750 కోట్లు కన్వర్‌జెన్స్ గ్రాంట్ ప్రతిపాదించారు. స్వచ్ఛాంధ్ర పథకం క్రింద రూ. 1450 కోట్లు, ఎన్టీఆర్ సుజలస్రవంతి పథకానికి రూ. 150 కోట్లు, ఎన్టీఆర్ జలశ్రీ పథకం క్రింది రూ. 200 కోట్లు ప్రతిపాదించారు.

పరిశ్రమల రంగానికి రూ. 3,075 కోట్లు : పరిశ్రమ, వాణిజ్యరంగానికి గతేదాది రూ.2,086 కోట్లు కేటాయించగా ఈ యేడాది 47 శాతం వృద్ధి రేటుతో రూ. .3075 కోట్లను ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం 18 విభాగాలలో 1946 పెద్ద, మెగా ప్రాజెక్ట్‌ల స్థాపనకై రూ. 13.54 లక్షల కోట్లు రూపాయల పెట్టుబడులు, 31 లక్షల ఉద్యోగావకాశాలను కల్పించే ప్రతిపాదనలను పరిశీలిస్తుంది. అలాగే ఐటి రంగం కోసం ఈ యేడాది రూ. 1,007 కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. ఇంధన మౌళిక సదుపాయాల కల్పన శాఖకు ఈ యేడాది రూ. 5,140 కోట్లను ప్రతిపాదించారు.

వురపాలకశాఖకు రూ. 7,741 కోట్లు : మునిసిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖకు ఈ యేడది బడ్జెట్‌లో 49 శాతం అధికంగా రూ. 7741 కోట్లను బడ్జెట్‌లో ప్రతిపాదించారు. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌లో ప్రాథమిక, మౌళిక సౌకర్యాల కల్పనకు రూ. 75 కోట్లు, పంచాయతీలు, గ్రేడ్ల 3 వురపాలక సంఘాలలో మౌళిక సదుపాయలకు రూ. 119 కోట్లు కేటాయించారు. మురికినీటి వ్యవస్థను మెరుగుపరిచేందుకు రూ. 300 కోట్లు ప్రతిపాదించారు. అలాగే పర్యాటక సాంస్కృతిక శాఖకు రూ. 290 కోట్లు కేటాయించారు.

గత బడ్జెట్‌కన్నా 70 శాతం అదనం : మంత్రి పరిటాల సునీత

వెలగపూడి, సూర్య బ్యూరో : మహిళా శిశు సంక్షేమ శాఖ బడ్జెట్ కేటాయింవుపై మంత్రి పరిటాల సునీత హర్షం వ్యక్తం చేశారు. గత సంవత్సర బడ్జెట్ కన్నా 70 శాతం బడ్జెట్ అధికంగా పెంచుతూ మహిళలకు, శిశు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం చాలా సంతోషమన్నారు. మహిళా శిశు, దివ్యాంగులు, హిజ్రాలు, వయోవద్ధుల సంక్షేమ శాఖకు గత బడ్జెట్ లో రూ. 1773 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్ లో 70 శాతం పెంచుతూ రూ. 3008 కోట్లు కేటాయించినట్లు వివరించారు. పిల్లలకు, తల్లులకు ప్రత్యేక పోషకాహార పథకానికి రూ.383 కోట్లు, ఐసీడీఎస్ ప్రాజెక్టులకు రూ.1016 కోట్లు, కౌమార దశ బాలికల జీవన విధాన పెంవుదలకు రూ.60 కోట్లు, ప్రస్తుతం 4 జిల్లాలలో అమలు అవుతున్న సబల పథకం శ్రీకాకుళం,



విజయనగరం, తూర్పు గోదావరి, ప్రకాశం, కర్నూలు, కడప జిల్లాలకు విస్తరించనున్నట్లు వివరించారు. అలాగే బాలికలకు శానిటరీ నాప్‌కిన్లు అందించే కార్యక్రమానికి రూ.27 కోట్లు, అదేవిధంగా ఎస్‌హెచ్‌జీ, ఇతర బాలికల శానిటరీ నాప్‌కిన్లు అందించేందుకు రూ.100 కోట్లు, దివ్యాంగులకు క త్రిమ అవయవాలను ఏర్పాటు చేసే కార్యక్రమానికి రూ.35 కోట్లు, దివ్యాంగుల ఆర్థిక వునరావాసానికి రూ.30 కోట్లు, మొత్తం దివ్యాంగుల సంక్షేమానికి 36 శాతం వ ద్ధితో రూ.121 కోట్లు, కుటుంబంలో ఉన్న అందరు దివ్యాంగులకు ఇకపై పెన్షన్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. హిజ్రాలు గౌరవప్రదమైన జీవితం సాగించడానికి రూ.20 కోట్లు, మహిళలపై తెలుగుదేశం ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధికి నేటి బడ్జెట్ కేటాయింపే నిదర్శనమన్నారు.

బడ్జెట్‌కు ఆమోదం : బీజేపీ మంత్రులు గైర్హాజరు



(అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం అయింది. 2018-19 బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. ఈ సమావేశానికి బీజేపీ మంత్రులు దూరంగా ఉన్నారు. అత్యంత కీలకమైన ఈ బడ్జెట్‌కు బీజేపీ మంత్రులు కామినేని, మాణిక్యాలరావు గైర్హాజరయ్యారు. గురువారం ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకష్ణుడు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. మరోపక్క, కేబినెట్ సమావేశానికి దూరంగా ఉన్న బీజేపీ మంత్రులు అసెంబ్లీలో సమావేశంలో పాల్గొనేకంటే ముందే రాజీనామాలు ప్రకటించారు. సీఎం చంద్రబాబుకు వారు రాజీనామా లేఖలు ఇచ్చారు. మంత్రి కామినేని, మాణిక్యాలరావు రాజీనామా చేయాలని అధిష్టానం ఆదేశించిన నేపథ్యంలో వారు ఈ నిర్ణయానికి వచ్చారు. ఇప్పటికే అధికారిక వాహనాలను, ఐడీ కార్డులను వారు వదులుకున్నారు.

ఏపీ బడ్జెట్‌లో ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు రూ 30 కోట్లు కేటాయించడం హర్షణీయం

ఆర్యవైశ్య హక్కుల సాధన సమితి అధ్యక్షుడు టీజీ భరత్



కర్నూలు,సూర్యబ్యూరో: ఏపీ బడ్జెట్‌లో ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు రూ.30 కోట్లు కేటాయించడం పట్ల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన టీజీ వెంకటేష్ కుమారుడు, ఆర్యవైశ్య హక్కుల సాధన సమితి అధ్యక్షులు టీజీ భరత్ సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. టీడీపీ అన్ని వర్గాల వారిని సమానంగా చూస్తుందని అందరికీ న్యాయం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఏవీహెచ్‌ఎస్ఎస్ మీడియా కమిటీ చైర్మన్ మహేష్ మాట్లాడుతూ సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కాగా గురువారం ఉదయం ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు 2018-19కిగాను రూ.1,91,063 కోట్లతో అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

చర్మ కారుల జీవనోపాధి, నైపుణ్యాభివద్ధికి రూ.60 కోట్లు : మంత్రి జవహర్



(అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018-19 ఆర్థిక సంవత్సరానికి రూ.1,9,063.61 కోట్లు బడ్జెట్ గురువారం ప్రవేశపెట్టినట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్. జవహర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఛాంబర్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్మ కారుల జీవనోపాధి, నైవుణ్య అభివద్ధికి బడ్జెట్లో రూ.60 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఎండ, వానలో ఎదురు నిలిచి రోడ్ల పై చెవ్పులు కుట్టే చర్మకారులకు ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టిందన్నారు. దీనితో పాటు ఎన్నడూ లేని విధంగా చిన్న తరహా తోలు పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు లీడ్గ క్యాప్ సంస్థకు రూ.40 కోట్లు, డప్పు కళాకారులకు రూ.12 కోట్లు ఈ బడ్జెట్లో కేటాయించి మాదిగలపై టీడీపి ప్రభుత్వంకు ఉన్న నమ్మకాన్ని చంద్రబాబు నిరూపించారని చెప్పారు. ప్రజల ఆమోదించ తగ్గ బడ్జెట్ ను ఆర్థిక మంత్రి యనమల ప్రకటించారని జవహర్ వివరించారు. విభజనలో ఆదాయాన్ని, రాజధానిని కోల్పోయినా సంక్షేమ పథకాలు అమలు చేయడం ఒక్క టీడీపి ప్రభుత్వంకి మాత్రమే సాధ్య పడిందని జవహర్ అన్నారు.


చంద్రబాబు ఇప్పుడు మేల్కోవటం ఆశ్చర్యం

ట్విటర్‌లో వై.ఎస్.జగన్ ప్రశ్న

ప్రకాశం, మేజర్‌న్యూస్ : రెండేళ్లుగా ప్రత్యేక హోదాన్ని ఇవ్వలేమని కేంద్రం చెబుతున్నా పట్టించుకోని చంద్రబాబు, ఇప్పుడు రాష్ట్ర ప్రయోజనాలంటూ మాట్లాడటం ఆశ్చర్యకరంగా ఉందని ఏపీ ప్రతిపక్ష నేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఉదయం చంద్రబాబు వ్యవహారంపై పాత్రికేయుల సమావేశంలో నిప్పులు చెరిగిన వైఎస్ జగన్ ఈ విషయంపై ట్విట్టర్‌లోనూ స్పందించారు. "2016 నుంచి కేంద్రం ప్రత్యేక హోదాపై ఒకే మాటను చెబుతోంది. కానీ, ఏపీ ప్రజలను మోసం చేస్తూ ప్రత్యేక ప్యాకేజీకి చంద్రబాబు అంగీకరించారు. ఇప్పుడేమో హఠాత్తుగా రాష్ట్ర ప్రయోజనాలంటూ మేలుకోవటం ఆశ్చర్యంగా ఉంది. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే ఇలాంటి చేష్టలకు దిగుతున్నారు. జగన్ ట్వీట్ చేశారు. ఇదిలా ఉంటే ప్రత్యేక హోదాపై చంద్రబాబు ఆడుతున్న నాటకాలను ఏపీ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.

బడ్జెట్‌లో గొప్పలు, అవాస్తవాలు

వైసీపీ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



హైదరాబాద్,క మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో లెక్కలన్నీ అవాస్తవాలేనని, నాలుగేళ్లలో చంద్రబాబు ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి విమర్శించారు. గతంలో మాదిరిగానే బడ్జెట్‌లో గొప్పలు చెప్పారు తప్ప, లెక్కలు వాస్తవ దూరం అన్నారు. బడ్జెట్‌పై బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎప్పటి మాదిరిగానే ఏపీ 2022వ సంవత్సరం కల్లా దేశంలో టాప్ 3వ స్థానంలో ఉంటుందని, 2029లో దేశంలోనే ఉన్నత స్థానంలో ఉంటుందని, 2050కి ప్రపంచంలోనే ఏపీ ఉన్నతంగా ఉంటుందని ప్రభుత్వం చెబుతుందన్నారు. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉందని చంద్రబాబు చెబుతూనే బ్రహ్మాండంగా స్థూల ఉత్పత్తి ఉందని పేర్కొనడం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్రానికి సీఐఐ సదస్సుల ద్వారా రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, లక్షల్లో ఉద్యోగాలు వచ్చాయని చెబుతున్నారని విమర్శించారు.


లోటు ఎందుకు తీరడం లేదు : రాష్ట్రంలో బ్రహ్మాండంగా ఆదాయం ఉంటే రెవెన్యూ లోటు ఎందుకు తీరడం లేదని బుగ్గన ప్రశ్నించారు. 2015-2016లో రూ.7,300 కోట్లు, 2016లో రూ.2,220 కోట్లు, 2017-2018లో రూ.4,018 కోట్లు లోటు ఉందని చెప్పారన్నారు. ఈ లెక్కలన్నీ ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. రాష్ట్రానికి సంబంధించిన సొంత పన్ను రూ.65,353 కోట్లు అన్నారు. గతేడాది రూ.50,300 కోట్లు ఉండేదన్నారు. రెవెన్యూ రాబడి ఎక్కువగా చూపుతున్నారని తప్పుపట్టారు. రెవెన్యూ లోటుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదన్నారు.

డిజైన్ కూడా ఫైనలైజ్ కాలేదు : రాజధాని నిర్మాణం వేరు నగరం కట్టడం వేరని రాజేంద్రనాథ్‌రెడ్డి వివరించారు. స్విస్ చాలెంజ్ అన్నది ముడుపులతో కూడినదని విదేశీయులకు కూడా అర్థమైందన్నారు. చిన్న మిషన్ కావాలన్నా కూడా బ్యాంకులు ప్రాజెక్టు రిపోర్టు అడుగుతారన్నారు. నాలుగేళ్లుగా డీపీఆర్ లేదని, ఇంతవరకు రాజధాని డిజైన్ కూడా ఫైనలైజ్ కాలేదన్నారు. అప్పుడు కేంద్రం మనకు ఎంత ఇవ్వాలి, మన వద్ద ఎంత ఉందన్నది లెక్కలు వేసుకోవాలన్నారు.

మంత్రి పదవులకు కామినేని, మాణిక్యాలరావు రాజీనామా



(వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నుంచి కామినేని శ్రీనివాసరావు, మాణిక్యాలరావు వైదొలిగారు. ఈరోజు ఉదయం అసెంబ్లీలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన ఇరువురు రాజీనామా లేఖలను ఆయనకు అందజేశారు. 'నాలుగేళ్ల కాలంలో మీరిద్దరూ సమర్థంగా పనిచేశారు' అని చంద్రబాబు వారిని అభినందించారు. అంతకుముందు కామినేని శ్రీనివాస్, మాణిక్యాలరావు బీజేపీ శాసనసభాపక్ష కార్యాలయంలో కూర్చుని ఉండగా టీడీపీ మంత్రులు వారిని కలిశారు. పదవుల నుంచి తప్పుకుంటున్నందుకు బాధగా ఉందా? అని మంత్రి ప్రశ్నించగా రాజకీయాల్లో ప్రవేశంతో పాటు నిష్క్రమణం కూడా గౌరవంగా ఉండాలని కోరుకుంటున్నట్లు కామినేని చెప్పారు. పదవి నుంచి సంతోషంగా వైదొలుగుతున్నట్లు చెప్పారు. ఆ తరువాత మంత్రి మాణిక్యాలరావును కలిసిన గంటా మిమ్మల్ని అభినందించాలా? లేక సానుభూతి వ్యక్తంచేయాలా? అని అడిగారు. ఎప్పటిలాగే అభినందించాలంటూ మాణిక్యాలరావు సమాధానమిచ్చారు. మరోవైపు కామినేని రాజీనామా లేఖలో ప్రస్తావించిన అంశాలు ఆలోచింపచేసేవిగా ఉన్నాయి. కేంద్రంలో రాష్ట్రంలో మంచి ప్రభుత్వాలు ఉన్నప్పటికీ ఇలా జరగటం బాధాకరంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. ఏపీకి జరిగిన అన్యాయంపై ప్రతి తెలుగువారూ ఆవేదనతో ఉన్నట్లు చెప్పారు. అయినప్పటికీ పార్టీ ఆదేశాల మేరకు మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు లేఖలో వివరించారు. శాసనసభలో స్పీకర్ అనుమతి తీసుకుని రాజీనామాలపై మాట్లాడతానని కామినేని తెలిపారు.




ఏపీ 2018-19 బడ్జెట్ వివరాలు
సంక్షేమ రంగానికి పెద్ద పీట

లిడ్‌క్యాప్‌కు రూ. 40 కోట్లు
కల్లుగీత కార్మికుల సంక్షేమానికి – రూ. 70 కోట్లు
కళా సాంస్కృతిక రంగానికి – రూ. 94 కోట్లు
వ్యవసాయం యాంత్రీకరణకు – రూ. 250 కోట్లు
మెగాసీడ్ పార్క్ – రూ. 100 కోట్లు
అగ్రికల్చర్ యూనివర్శిటీకి – రూ. 357 కోట్లు
ఎస్సీ వధువులకు చంద్రన్న
పెళ్లికానుక – రూ. 100 కోట్లు



సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో వారానికి
ఐదు కోడి గుడ్లు – రూ. 100 కోట్లు
తిరుపతి మహిళా విశ్వవిద్యాలయానికి – రూ. 20 కోట్లు



ఎన్టీఆర్ జలసిరి – రూ. 100 కోట్లు
ఎన్టీఆర్ సుజల స్రవంతికి – రూ. 150 కోట్లు
స్వచ్ఛ భారత్ మిషన్‌కు – రూ. 1,450 కోట్లు
నేషనల్ డ్రింకింగ్ వాటర్ ప్రోగ్రాం – రూ. 400 కోట్లు
డ్వాక్రా మహిళలకు శానిటరీ నాప్కిన్స్ – రూ. 100 కోట్లు



పౌష్టికాహార లోపం – రూ. 360 కోట్లు
స్మార్ట్ సిటీలు – రూ. 800 కోట్లు
శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు – రూ. 100 కోట్లు
మహిళా సంక్షేమం – రూ. 2,839 కోట్లు
పర్యావరణానికి – రూ. 4,899 కోట్లు
నీటి సరఫరాకు – రూ. 2,623 కోట్లు



సమాచార, పౌర సంబంధాల శాఖకు – రూ. 224 కోట్లు
సామాజిక భద్రతకు – రూ. 3,029 కోట్లు
జనరల్ ఎకో సర్వే సర్వీసెస్ – రూ. 4,899 కోట్లు
మహిళా, శిశు సంక్షేమం – రూ. 2,839 కోట్లు
సాధారణ విద్య – రూ. 20,174 కోట్లు
మహిళలకు వడ్డీ లేని రుణాలకు – రూ. 1,000 కోట్లు
డప్పు కళాకారులకు పెన్షన్ – రూ. 12 కోట్లు
దూదేకుల సామాజికవర్గ సంక్షేమానికి – రూ. 40 కోట్లు
నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి – రూ. 30 కోట్లు



ఎస్సీ కులాల సాధికారతకు – రూ. 901 కోట్లు
దళితులకు భూమి కొనుగోలు కోసం – రూ. 100 కోట్లు
ఉచిత విద్యుత్‌కు – రూ. 3,000 కోట్లు
నీరు– చెట్టుకు – రూ. 500 కోట్లు
గిరిజన ప్రాంతాల్లో నెట్ వర్క్ కోసం – రూ. 90 కోట్లు
ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు గ్రాంట్ – రూ. 200 కోట్లు



రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు – రూ. 250 కోట్లు
మోడల్ స్కూళ్లకు – రూ. 375 కోట్లు
విద్యార్థులకు సైకిళ్ల కోసం – రూ. 165 కోట్లు
1000 నైపుణ్య శిక్షణా కేంద్రాలకు – రూ. 350 కోట్లు
నిరుద్యోగ భృతికి – రూ. 1,000 కోట్లు
అమృత్ పథకానికి – రూ. 490 కోట్లు
గిరిజన సంక్షేమం – రూ. 250 కోట్లు

రైతుల ఆదాయం రెట్టింపే లక్ష్యం

● వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ శాఖల బడ్జెట్ రూ.19,070.36 కోట్లు ● రెవెన్యూ వ్యయం రూ.18,602.98 కోట్లు ● పెట్టుబడి వ్యయం రూ.467.38 కోట్లు ● ఉపాధి హామీ పథకం కింద వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.4,730 కోట్లు ● రూ.19070 కోట్లతో ఏపీ వ్యవసాయ బడ్జెట్ ● శాసనసభలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి సోమిరెడ్డి

(అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి) : రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ బడ్జెట్‌ను ఈరోజు ఆయన శాసనసభలో ప్రవేశపెట్టారు. రెండో అర్థ సంవత్సరంలో 24.5 శాతం వద్ధి సాధించామని.. జాతీయ స్థాయి వద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్ర వ ద్ధిరేటు 14శాతం అధికంగా నమోదైందని తెలిపారు. రబీలో 42శాతం వర్షపాతం తక్కువగా నమోదైనందువల్ల వరి దిగుబడి స్వల్పంగా తగ్గినా హెక్టారుకు 5,176 కిలోల ఉత్పత్తి నమోదు చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ మొక్కజొన్న ఉత్పత్తిలో దేశంలోనే రెండోస్థానం, వరి ఉత్పాదనలో మూడో స్థానంలో ఉందని వెల్లడించారు. పట్టిసీమ ద్వారా ముందస్తు నీటి విడుదల వల్ల అధికోత్పత్తి సాధ్యమైందని, రబీ పంట చివరి దశ సాగునీటికి మార్గం సుగమమైందని మంత్రి పేర్కొన్నారు. విభజన తర్వాత నాగార్జున సాగర్ నుంచి రాష్ట్ర నీటి వాటా 132 టీఎంసీలు మ్రాత్రమే వచ్చాయన్నారు. రైతులకు వందశాతం రాయితీతో సూక్ష్మ పోషకాల పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. నాణ్యమైన విత్తనాల సరఫరాల కోసం ఆధార్ అనుసంధానం అమలు చేస్తున్నమన్నారు. విత్తన సరఫరాలో పారదర్శకతకు రాష్ట్రానికి జాతీయస్థాయిలో అవార్డు లభించిందన్నారు. వేరు శనగ విత్తనాలను 90శాతం రాయితీతో సరఫరా చేశామన్నారు. కర్నూలు జిల్లా తంగడంలో అంతర్జాతీయ విత్తన పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పామని.. ఇది దేశంలో మొట్టమొదటి మెగా సీడ్ల పార్క్ అని తెలిపారు. రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు అగ్రిటెక్ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018-19 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.19,070 కోట్లతో వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. శాసనసభలో మంత్రి



సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యవసాయ బడ్జెట్ ప్రసంగం చేస్తున్నారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయరంగంలో 25 శాతం వద్ధి రేటు సాధించామన్నారు. వరి, మొక్కజొన్న, పప్పుధాన్యాల ఉత్పత్తి పెరిగిందని తెలిపారు. వందశాతం రాయితీతో సూక్ష్మ పోషకాలు అందజేస్తున్నామని, విత్తన పంపిణీలో జాతీయ స్థాయి అవార్డు సాధించామని మంత్రి సోమిరెడ్డి పేర్కొన్నారు. ఏపీ వ్యవసాయ బడ్జెట్ రూ. 19,070 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం రూ. 18,602 కోట్లు, పెట్టుబడి వ్యయం రూ. 468 కోట్లుగా ఉంది.

బడ్జెట్ ముఖ్యాంశాలు : కరవు నివారణకు రూ. 1,042కోట్లు
కౌలు రైతులకు రూ. 2,346 కోట్ల రుణాల పంపిణీ
రైతు రథం పథకం కింద రూ. 2.50లక్షల రాయితీతో ట్రాక్టర్ల మంజూరు
వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు
అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అమలు చేశాం
ఉత్తమ సాంకేతిక యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం
అధిక ఉత్పాదక సాధించేందుకు వ్యవసాయ యాంత్రీకరణకు దష్టి

ఆడపిల్లలకు అన్ని విధాలుగా చేయూతనిస్తున్నాం



● పుట్టినప్పటి నుంచి ఆసరా పెన్షన్ ఇచ్చే వరకు
● గర్భిణీలకు ప్రసవం అయ్యేవరకు ఆర్థికసహాయం
● ఆడపిల్ల పుడితే అదనంగా వెయ్యి రూ.ల సహాయం
● ఆడపిల్లల విద్యాభివృద్ధికి గురుకుల పాఠశాలల ఏర్పాటు
● విదేశీ విద్యకు 20 లక్షల స్కాలర్‌షిప్
● కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు సహాయం
● రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖమంత్రి కడియం శ్రీహరి

హైద్రాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి వారికి ఆసరా పెన్షన్ ఇచ్చే వరకు ప్రతి స్థాయిలో చేయూతనిస్తూ, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖమంత్రి కడియం శ్రీహరి అన్నారు. గర్భిణీ మహిళలకు ప్రసవానికి ముందు మూడు నెలలు, ప్రసవం తర్వాత మరో మూడు నెలలు పని చేయకుండా ఉండేందుకు నెలకు రెండు వేల రూపాయల చొప్పున మొత్తంగా 6 నెలలపాటు 12వేల రూపాయలు, ఆడపిల్ల పుడితే వెయ్యి రూపాయలు అదనంగా వెయ్యి రూ.లు కలిపి 13 వేలు ఇస్తోందన్నారు. ఈవిధంగా దేశంలో మహిళలకు ఆర్థిక చేయూతనిస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క తెలంగాణ ప్రభుత్వమేనని కడియం అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవ పురస్కరించుకుని ఆయన రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కడియం మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వ దవాఖాన లో సురక్షిత ప్రసవం కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రసవం అనంతరం తల్లికి, బిడ్డకు కావాల్సిన వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్ ఇస్తున్నట్లు తెలిపారు. బాలికల విద్యను ప్రోత్సహించడంలో భాగంగా భారీ ఎత్తున గురుకులాలు ఏర్పాటు చేశామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ మహిళల డ్రాప్ అవుట్స్ ఉండొద్దన్న ఉద్దేశ్యంతో 53 డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు. బాలికల కోసం ప్రత్యేకంగా నడిపే కేజీబీవిలను దేశంలో అన్ని రాష్ట్రాల కంటే గొప్పగా నిర్వహిస్తున్నామన్నారు. మహిళల విదేశీ విద్యకు 20 లక్షల రూపాయల స్కాలర్ షిప్ ఇస్తున్నామని పేర్కొన్నారు. పేదింటి ఆడపిల్ల పెళ్లికి కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పేరుతో 75,116 రూపాయలు ఇస్తున్నామని, మహిళా బీడీ కార్మికులకు పెన్షన్, వితంతువులు,వికలాంగ మహిళకు పింఛన్ ఇస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఇళ్ల పట్టాలు, సంక్షేమ కార్యక్రమాలు మహిళల పేరు మీదే అమలు చేస్తూ మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. మహిళలు రోడ్డు ఎక్కి నీళ్లకోసం నిలబడే పరిస్థితి ఉండొద్దని మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా నీళ్లు ఇచ్చే గొప్ప కార్యక్రమం చేస్తున్న ఈ ప్రభుత్వానికి మహిళలు అండగా ఉండాలని కోరారు. మహిళలు ఇష్టంగా, పవిత్రంగా భావించే బతుకమ్మ పండుగను రాష్ట్ర పండగ గా ప్రకటించి వారికిస్తున్న ప్రాధాన్యతను తెలియజేశామన్నారు. తెలంగాణ పేరును ప్రపంచంలో నిలబెడుతున్న క్రీడాకారిణి లకు పెద్ద ఎత్తున ప్రోత్సాహమిస్తూ, వారిని బ్రాండ్ అంబాసిడర్స్ చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. మహిళా భద్రతకు పెద్ద పీట వేస్తూ షీ టీమ్స్ ఏర్పాటు చేసి, డ్రోన్స్ ద్వారా వారికి భద్రత హామీనిస్తూ మహిళల పట్ల అత్యంత శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు.

హవ్వా మహిళ మంత్రి లేని మంత్రివర్గమా?


● సోనియా సంకల్పం వల్లే తెలంగాణ ఏర్పాటు ● మహిళా సాధికారితకు కాంగ్రెస్ పెద్దపీట ● కొడుకును సీఎం చేయడానికి మూడవఫ్రంట్ డ్రామా ● ఏఐసీసీ కార్యదర్శి వీహెచ్ ● మహిళాసంఘాలను నిర్వీర్యం చేసిన టీఆర్ఎస్ సర్కార్ ● టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గంలో మహిళలకు ప్రాతినిథ్యం లేకపోవడం సిగ్గుచేటని టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉక్కు మహిళ సోనియా ధ్రుఢ సంకల్పంతోనే తెలంగాణ వచ్చిందన్నారు. తెలంగాణ ఇవ్వడం తప్పన్నట్లుగా ప్రధాని మోడీ మాట్లాడితే, టీఆరెఎస్ ఎంపీలు, కేసీఆర్ నోరు మెదపలేదని మండిపడ్డారు. స్వాతంత్ర్య భారత్‌లో మహిళా మంత్రిలేని ఏకైక క్యాబినెట్ ఏదైనా ఉన్నదంటే అది ఒక్క కేసీఆర్ మంత్రివర్గమేనని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రెండు కోట్ల మంది మహిళలుంటే వారిలో ఒక్కరూ కూడా మంత్రికి అర్హులు కాదా? అని త్తమ్ ప్రశ్నించారు. గత కాంగ్రెస్ సర్కారులన్నింటిలోనూ మహిళా సాధికారితకు పెద్దపీట వేశామని గుర్తు చేశారు. డిసెంబర్లోనే ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని, తమ సర్వే ప్రకారం తామే అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. మహిళా సంఘాలను టీఆర్ఎస్ సర్కార్ నీరుగార్చిందని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే మహిళా సంఘాలకు పూర్వ వైభవం తెస్తామని హామీ ఇచ్చారు. ప్రతి మహిళాసంఘానికి రూ. లక్ష చొప్పున రాష్ట్రంలోని ఆరు లక్షల సంఘాలకు గ్రాంట్‌గా ఇస్తామన్నారు. రూ. 10 లక్షల చొప్పున రుణాలు ఇప్పించి, తామే వడ్డి చెల్లిస్తామని ఉత్తమ్ తెలిపారు. అభయ హస్తం పెన్షన్‌ను రూ.వెయ్యికి పెంచుతామన్న ఉత్తమ్ , పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తామని ప్రకటించారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి, కేసీఆర్‌కు రోజులు దగ్గర పడ్డాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. నేటితో మొదటి విడత చైతన్య యాత్ర ముగుస్తుందన్న ఆయన, అసెంబ్లీ సమావేశాల తర్వాత మలి విడత బస్సు యాత్ర ఉంటుందని తెలిపారు.

కొడుకును సీఎం చేయడానికి మూడవఫ్రంట్ డ్రామా : వీహెచ్ రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖమంత్రి కేటీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడానికే ముఖ్యమంత్రి కేసీఆర్ మూడో ఫ్రంట్ డ్రామా ఆడుతున్నారని ఏఐసీసీ కార్యదర్శి వీ.హన్మంతరావు ఆరోపించారు. మూడో కూటమి పెట్టగానే కేసీఆర్ దుకాణం బంద్ అవుతుందని అన్నారు. . విభజన సమస్యలపై కేంద్రాన్ని ప్రశ్నించలేని కేసీఆర్, తెలంగాణలో మాత్రం కులాల మధ్య గొడవలు పెడుతున్నారని విమర్శించారు. కేబినెట్‌లో ఒక్క మహిళ కూడా లేని సిగ్గులేని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక్క టీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు 106 సీట్లు కాదని, 16 సీట్లు కూడా రావని వీహెచ్ జోస్యం చెప్పారు. కాంగ్రెస్ బస్సుయాత్రకు ప్రజల్లో అనూహ్య స్పందన లభిస్తుందని చెప్పుకొచ్చారు. ఎన్నికలెప్పుడొచ్చినా కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత నాలుగేళ్ల టీఆర్ఎస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉన్నదని వీహెచ్ చెప్పారు.

'మహిళా ప్రగతికి వైసీపీ కట్టుబడి ఉంది '



ప్రకాశం, మేజర్‌న్యూస్ : ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రగతి కోసం పట్టుబడుదాం అన్న పిలుపుతో ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకొంటున్నారని, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సాధికారిత ద్వారానే మహిళలు నిజమైన ప్రగతిని సాధించగలరని, ఇందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ప్రకటించిన నవరత్నాలతోపాటు ఇతర పథకాల్లో మహిళల ప్రగతి కోసం చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజాసంకల్పయాత్రను కొనసాగిస్తున్న వైఎస్ జగన్ గురువారం మహిళలతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌తో మహిళా కార్యకర్తలు కేక్ కట్ చేయించారు.

కేంద్రం నుంచి టీడీపీ వైదొలగడం మంచిదే



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : కేంద్రం నుంచి టీడీపీ వైదొలగడం మంచిదే కానీ ఇప్పటికే ఆలస్యమైందని ఏపీ పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీని ఏపీలో ఒంటరి చేశామన్నారు. బీజేపీతో కలిసి ఎన్నికలకు వెళ్తే ఓటమి తప్పదనే టీడీపీ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. అలాగే కేంద్రంతో టీడీపీ ఇంకా బేరసారాలు చేస్తోందన్నారు. వైసీపీ అధినేత జగన్ రాజకీయ ప్రయోజనాల కోసం మాట్లాడుతున్నారని, టీడీపీ, వైసీపీ నేతలు ఢిల్లీ వచ్చి పోరాడాలని రఘువీరా అన్నారు. టీడీపీ, వైసీపీలు రాజ్యసభ ఎన్నికలను బహిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

టీఆర్ఎస్ పాలనలో మహిళలకు ప్రాధాన్యత లేదు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ పాలనలో మహిళలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వానికి మహిళల పట్ల ఎందుకు చిన్నచూపు అని ప్రశ్నించారు. గురువారం బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకాశంలో సగం ఆమె..అంటూ ప్రపంచమంతా కీర్తిస్తున్నా.. టీఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రం మహిళలు కన్పించడం లేదన్నారు. మహిళలు ఎందులోనూ తక్కువ కాదన్న విషయాన్ని కేసీఆర్ గుర్తుంచుకోవాలని ఆమె సూచించారు. మోదీ ప్రభుత్వం దేశ రక్షణ శాఖను ఓ మహిళా మాతృమూర్తికి అప్పగించడం..దేశానికే గర్వకారణమని ఆమె చెప్పారు. ఎలాంటి బాధ్యతలను అప్పగించినా మహిళలు ఎంతో ఓపిగ్గా, సహనంతో అందరికంటే నైపుణ్యంగా నెరవేరుస్తారన్న విషయం గులాబీ పార్టీ గుర్తుంచుకోవాలని ఆకుల విజయ తెలిపారు.


వైద్య విద్యార్థులకు కేసీఆర్ గుడ్‌న్యూస్!
ఇక ఏడాది పనిచేయాలన్న నిబంధనలకు చెల్లు



హైద రాబాద్, సూర్యప్రధానప్రతినిధిః పీజీ పూర్తి చేసిన మెడికల్ విద్యార్థులు కచ్చితంగా ఏడాది పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేయాలనే నిబంధన తొలగిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దీనికి సంబంధించిన బిల్లు ప్రవేశ పెట్టనున్నట్లు సీఎం తెలిపారు. ఈ నిర్ణయం ఈ ఏడాది నుంచే అమలు చేస్తామని స్పష్టంచేశారు. ఈ ఏడాది పీజీ పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేయకపోయినా.. వారి విద్యార్హతలను రిజిస్టర్ చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. మెడికల్ పీజీ పూర్తి చేసిన వారు విధిగా ఒక ఏడాది పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేయాలనే నిబంధన ఉంది. ఇలా చేస్తేనే వారి విద్యార్హతలను రిజిస్టర్ చేయాలనే నిబంధన ప్రస్తుతం అమలవుతోంది. ఈ నిబంధన తొలగించాలని విద్యార్థులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్‌ను ముఖ్యమంత్రి సానుభూతితో పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో చాలినంత సిబ్బందిని రెగ్యులర్ ప్రాతిపదికనే నియమిస్తున్నందున, మెడికల్ విద్యార్థులతో పని చేయించాల్సిన అవసరం లేదని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

టీఆర్ఎస్ ఎన్నికల రథసారథి ఎవరు?

● కేసీఆర్..కేటీఆర్ ● ఇద్దరిలో ఎవరు? ● జాతీయ రాజకీయాలపై కేసీఆర్ దృష్టి ● ఇక కేటీఆరే రానున్న ఎన్నికల్లో ప్రచార రథసారథి ● ప్లీనరీ వేదికగా కేటీఆర్ కార్యనిర్వాహక అధ్యక్ష పదవి ● జాతీయ స్థాయిలో ప్రచారం నిర్వహించనున్న కేసీఆర్ ● రాష్ట్రంలో పార్టీ ప్రచార బాధ్యతలు భుజానికెత్తుకోనున్న కేటీఆర్ ● రాష్ట్రంలో కేసీఆర్ సుడిగాలి ప్రచారం చేపట్టే ఛాన్స్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రానున్నా ఎన్నికల్లో పార్టీ ప్రచార రథసారథి ఎవరన్న దానిపై టీఆర్ఎస్ వర్గాల్లో విస్తృతంగా చర్చ కొనసాగుతోంది. గులాబీదళపతి, ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ రాజకీయాలపై దృష్టిసారించాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో, రాష్ట్రంలో పార్టీ ఎన్నికల రథసారథి ఎవరన్న ప్రశ్న శ్రేణుల్లో సహజంగానే తలెత్తడం ఖాయం. రాష్ట్ర ఎన్నికల ప్రచార బాధ్యతలను కూడా కేసీఆరే తన భుజస్కంధాలపై వేసుకుంటారా? లేకపోతే తనయుడు, రాష్ట్ర ఐటీ, పురపా లకశాఖమంత్రి కేటీఆర్‌కు అప్పగిస్తారా?? అన్న ప్రశ్న , శ్రేణుల మనస్సులను తొలుస్తోంది. జాతీయస్థాయిలో బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయ కూటమి ఏర్పాటు చేయాలని నిర్ణయించిన కేసీఆర్, రానున్నా ఎన్నికల్లో జాతీయస్థాయిలో ఈ రెండు పార్టీల కూటములకు వ్యతిరేకంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించే అవకాశాలున్నాయి. దాంతో ఆయనకు రాష్ట్రంలో పార్టీ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించేంత తీరక దొరకపోవచ్చునని పార్టీ వర్గాలంటున్నాయి. కేసీఆర్ రాజకీయ వారసునిగా ఏప్రిల్‌లో జరగనున్న ప్లీనరీలో కేటీఆర్‌ను ప్రకటించే అవకాశాలున్నాయంటున్నారు. ప్లీనరీ వేదికగా ఆయనకు కార్యనిర్వాహక అధ్యక్ష పదవి కట్టబెట్టడం ఖాయమని చెబుతున్నారు. మంత్రిగా ఇప్పటికే తానేమిటో నిరూపించుకున్న కేటీఆర్, పార్టీ నేతలు, శ్రేణుల విశ్వాసాన్ని కూడా చూరగొన్నారు. రానున్నా ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే ఆయన రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తు న్నారు. వివిధ



జిల్లాల్లో అభివృద్ధి కార్యక్ర మాల్లో పాల్గొంటున్న కేసీఆర్, స్థానికంగా పార్టీ శ్రేణులు ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభలో పాల్గొంటూ, విపక్షాలపై పదునైన విమర్శనాస్త్రలు సంధిస్తూ క్యాడర్‌లో జోష్ నింపే ప్రయత్నాన్ని చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై ఆయన చేస్తున్న విమర్శలు సర్వత్రా హాట్‌టాపిక్‌గా మారుతు న్నాయి. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తావిస్తూనే, మరొకవైపు కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి, నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ ప్రజలకు తమ నాలుగేళ్లలో జరిగిన అభివృద్ధి ఏమిటో, దశాబ్దల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయం ఏమిటో వివరించే ప్రయత్నం చేస్తున్నారు. తాము అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం కాబట్టే రానున్నా ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమన్న ధీమా టీఆర్ఎస్ నేతలు, శ్రేణుల్లో కనిపిస్తోంది.

సంపాదకీయం

editpage@suryaa.com

"ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2018-19 సంవత్సరం బడ్జెట్‌లో బడుగుల సంక్షేమానికి పెద్ద పీట వేసింది. వెనుకబడిన తరగతుల (బిసి) సబ్ ప్లాన్‌కు మొత్తం రూ 12200 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు గురువారం రాష్ట్ర శాసనసభలో ప్రతిపాదించిన వార్షిక బడ్జెట్‌లో భాగంగా బడుగుల సంక్షేమానికి అగ్రతర ప్రాధాన్యం ఇవ్వడమైంది. మంత్రి 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 1,91,063.61 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా చేసిన ప్రసంగంలో యనమల ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం ఎపి ఆర్థికపరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఏకరవు పెట్టారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి సాయం అందడం లేదని, విభజనలో ఆదాయాన్ని, రాజధానిని కోల్పోవడం రాష్ట్రానికి తీరని నష్టం కలిగించిందని ఆయన చెప్పారు. అసమంజసంగా జరిగిన విభజన వల్లే రాష్ట్రానికి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, కేంద్రం నుంచి సకాలంలో అందని సాయం సమస్యను మరింత జటిలం చేసిందని మంత్రి వాపోయారు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకుని ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. కేంద్రం ఉదాసీనత కనబరచకపోతే మరింత వృద్ధి, ప్రగతి సాధ్యమయ్యేదని యనమల అభిప్రాయం వ్యక్తం చేశారు.
ఇటువంటి పరిస్థితిలో బడుగుల శ్రేయస్సును ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌లో కేటాయింపులు ఒకింత పెంచడం ముదావహం. బిసిల సంక్షేమార్థం రూ. 4477 కోట్లు కేటాయించారు. బిసి విద్యార్థుల ట్యూషన్ ఫీజులు, ఎన్‌టిఆర్ విద్యోన్నతి పథకాలకు రూ. 2165 కోట్లను ప్రభుత్వం ప్రతిపాదించింది. చేతి వృత్తుల వారికి ఆదరణ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు రూ. 750 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించారు. దీని ద్వారా 2.55 లక్షల మంది లబ్ది పొందుతారు."

బడుగులకు ఎపి బడ్జెట్ పెద్ద పీట

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2018-19 సంవత్సరం బడ్జెట్‌లో బడుగుల సంక్షేమానికి పెద్ద పీట వేసింది. వెనుకబడిన తరగతుల (బిసి) సబ్ ప్లాన్‌కు మొత్తం రూ 12200 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు గురువారం రాష్ట్ర శాసనసభలో ప్రతిపాదించిన వార్షిక బడ్జెట్‌లో భాగంగా బడుగుల సంక్షేమానికి అగ్రతర ప్రాధాన్యం ఇవ్వడమైంది. మంత్రి 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 1,91,063.61 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా చేసిన ప్రసంగంలో యనమల ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం ఎపి ఆర్థికపరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఏకరవు పెట్టారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి సాయం అందడం లేదని, విభజనలో ఆదాయాన్ని, రాజధానిని కోల్పోవడం రాష్ట్రానికి తీరని నష్టం కలిగించిందని ఆయన చెప్పారు. అసమంజసంగా జరిగిన విభజన వల్లే రాష్ట్రానికి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, కేంద్రం నుంచి సకాలంలో అందని సాయం సమస్యను మరింత జటిలం చేసిందని మంత్రి వాపోయారు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకుని ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. కేంద్రం ఉదాసీనత కనబరచకపోతే మరింత వృద్ధి, ప్రగతి సాధ్యమయ్యేదని యనమల అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఇటువంటి పరిస్థితిలో బడుగుల శ్రేయస్సును ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌లో కేటాయింపులు ఒకింత పెంచడం ముదావహం. బిసిల సంక్షేమార్థం రూ. 4477 కోట్లు కేటాయించారు. బిసి విద్యార్థుల ట్యూషన్ ఫీజులు, ఎన్‌టిఆర్ విద్యోన్నతి పథకాలకు రూ. 2165 కోట్లను ప్రభుత్వం ప్రతిపాదించింది. చేతి వృత్తుల వారికి ఆదరణ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు రూ. 750 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించారు. దీని ద్వారా 2.55 లక్షల మంది లబ్ది పొందుతారు. చేనేత పనివారికి 50 శాతం సబ్సిడీపై జనతా వస్త్రాలుగా సరఫరా చేయాలని నిర్ణయించడమైంది. వెనుకబడిన విద్యార్థుల విషయంలో విద్యా వ్యవస్థను మెరుగుదలకు తాము తీవ్రంగా కృషి చేస్తున్నామని ఆర్థిక శాఖ మంత్రి తెలియజేశారు. ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు, ట్యూషన్ ఫీజుల వాపసులకు, ఎన్టీఆర్ విద్యోన్నతికి, ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ, హాస్టల్, రెసిడెన్షియల్ పాఠశాలకు దాదాపు 16 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చే విధంగా బిసి స్టడీ సర్కిల్ వంటి పథకాలకు గతంలో కేటాయించిన రూ. 1732 కోట్లపై 25 శాతం పెంపుదలతో ప్రభుత్వం రూ. 2065 కోట్లు ప్రతిపాదించింది.

ప్రభుత్వం విద్యా రంగానికి కూడా ఇతోధిక ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ప్రభుత్వం చేయూత ఇచ్చేలా బడ్జెట్‌లో నిధులను కేటాయించింది. సెకండరీ విద్య కోసం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ. 21,612 కోట్లు కేటాయించడమైంది. మోడల్ పాఠశాలల కోసం రూ. 375 కోట్లు, పాఠశాలలో పారిశుద్ధ్యం మెరుగుదల లక్ష్యంతో మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ. 100 కోట్లు, డిజిటల్ తరగతి గదులలో కొత్త తరహా బోధన విధానం కోసం రూ. 117 కోట్లు ప్రతిపాదించారు. రాష్ట్రాన్ని ఎడ్యుకేషన్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఏర్పాటు చేసిన నాలెడ్జ్ మిషన్ కోసం రూ. 160 కోట్లు కేటాయించారు. ఉన్నత విద్యా శాఖకు మొత్తం రూ. 2835 కోట్ల మేరకు కేటాయింపు జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా సిఎం చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించి చేపట్టిన పోలవరం ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఈ ఏడాది బడ్జెట్‌లో రూ. 16,978 కోట్లు కేటాయించారు. మహేంద్ర తనయ, వంశధార; తోటపల్లి, ఉత్తరాంధ్ర సుజలస్రవంతి, తదితర సాగునీటి పథకాలు సకాలంలో పూర్తి చేయడం కూడా ప్రభుత్వం జరిపిన కేటాయింపుల లక్ష్యం. గత సంప్రదాయానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కూడా వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ప్రభుత్వం 2018-19 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 19,070 కోట్లతో వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. వ్యవసాయ బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ చేసిన ప్రసంగంలో రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెండింతలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలియజేశారు. 2017-19 ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో 24.5 శాతం వద్ధి సాధించామని, జాతీయ స్థాయి వృద్ధి రేటుతో పోలిస్తే రాష్ట్ర వృద్ధి రేటు 14 శాతం అధికంగా నమోదైందని ఆయన తెలిపారు. రబీలో 42 శాతం వర్షపాతం తక్కువగా నమోదైనందున వరి దిగుబడి స్వల్పంగా తగ్గినా హెక్టార్‌కు 5,176 కిలోల ఉత్పత్తి జరగడం గమనార్హం.

బడ్జెట్ ప్రసంగం సందర్భంగా యనమల చేసిన ఒక ప్రకటన ఆనందం కలిగించేదిగా ఉన్నది. మూడు సంవత్సరాలలో జాతీయ సగటు వృద్ధి 7.30 శాతం కాగా రాష్ట్రం రెండంకెల వృద్ధి రేటు సాధించిందని ఆర్థిక మంత్రి చెప్పారు. నిస్పృహ నుంచి ఆశ, భ్రమల నుంచి విశ్వాసం, నిరాదరణ నుంచి అభివృద్ధి దిశగా రాష్ట్రం పయనం సాగిస్తోందని ఆయన చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పటి నుంచి నవ్యాంధ్రలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని చెప్పిన యనమల, ఇప్పుడు కేంద్రం నుంచి బయటకు వచ్చిన తరువాత మరింత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుందేమోనని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావలసిన నిధులను కేంద్రం ఇవ్వకుంటే పోరాడి తెచ్చుకుంటామని ఆయన చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేయనందువల్లే ఈ పరిస్థితి వచ్చిందని అభిప్రాయపడిన యనమల పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నిధులను నిలిపివేస్తుందని తాను భావించడం లేదని అన్నారు. ఏపీకి ఇచ్చే సాధారణ నిధులను ఆపితే, అది ఫెడరల్ స్ఫూర్తికే విరుద్ధమవుతుందని, అప్పుడు ప్రజా పోరాటాలు తప్పవని కేంద్రాన్ని యనమల హెచ్చరించారు. సమీప భవిష్యత్తులో పన్ను వసూళ్లను పటిష్ఠం చేసి, మరిన్ని నిధులను సమీకరించడంపై దృష్టి సారిస్తామని చెప్పిన మంత్రి ఇప్పటికీ రెవెన్యూ లోటును కేంద్రం పూర్తి స్థాయిలో భర్తీ చేయలేదని ఆరోపించారు. తాజాగా కేంద్ర మంత్రివర్గం నుంచి తప్పుకోవాలన్న నిర్ణయం దృష్ట్యా దాని ప్రభావం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఆ నిర్ణయం చూపే ప్రభావం ఏవిధంగా ఉంటుందనేది కాలమే నిర్ణయించాలి.

విగ్రహాల విధ్వంసాల వెనుక ఉన్నదెవరు?

ఎంవిఎస్. సత్య - హైదరాబాద్
8333011972

- వరుస విధ్వంసాలతో కమలనాధుల బెంబేలు
- విగ్రహ ధ్వంసాన్ని సమర్థించిన త్రిపుర గవర్నర్
- కూల్చివేత దృశ్యాలతో సామాజిక మీడియాలో వ్యాఖ్యలు
- మండి పడుతున్న కమ్యూనిస్టు పార్టీల నేతలు
- సమర్థించుకుంటున్న కేంద్ర మంత్రి, బిజెపి నేతలు



మహనీయుల విగ్రహాల కూల్చివేతను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా ఖండించినప్పటికీ దేశంలోని పలుచోట్ల అల్లరి మూకలు శాంతించలేదు. త్రిపురలో లెనిన్ విగ్రహం కూల్చివేసింది మొదలు గత మూడు రోజులుగా దేశవ్యాప్తంగా ఆందోళన చెలరేగిన సంగతి తెలసిందే. త్రిపురలో రెండుచోట్ల లెనిన్ విగ్రహాలను కూల్చివేయగా, తమిళనాడులో పెరియార్ విగ్రహం ధ్వంసం కావడం, పశ్చిమ బంగలో బీజేపీ దిగ్గజం శ్యాంప్రసాద్ ముఖర్జీ విగ్రహాన్ని కూల్చివేయడం దేశ వ్యాప్తంగాసంచలనం రేకెత్తిస్తోంది. అంబేద్కర్ విగ్రహాలను సైతం ఆందోళనకారులు ధ్వంసం చేయగా, తాజాగా కేరళలో కాన్నూర్ జిల్లా తలిపరాంబ తాలూకా కార్యాలయంలోని మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్టు స్థానిక మీడియా వెల్లడించింది. మహాత్ముడి విగ్రహంపై రాళ్లతో దాడిచేయడంతో పాటు కళ్లజోడు, పూల దండలను దుండగులు ధ్వంసం చేశారు. మరోవైపు చెన్నైలోని తిరువట్టి యూర్‌లో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహంపై ఎర్రరంగు పోశారు. విగ్రహాలు ధ్వంసంచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మంటూ ప్రధాని హెచ్చరించిన మరుసటి రోజే ఈ సంఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం. అయితే ఈ విగ్రహాల కూల్చి వేతల వెనుక కాషాయదళాలతో పాటు కరడు కట్టిన కమ్యూనిస్టులు ఉన్నారన్న వాదనలూ ప్రారంభమయ్యాయి. ఎర్ర త్రిపుర మీద నల్ల మరక! పాతికేళ్ల కామ్రేడ్ల పాలనకు చరమ గీతం పాడి.. కాషాయ జెండా ఎగరేసిన బీజేపీ.. తన మార్కు పాలనకు నడుం బిగించింది. వేళ్లూనుకుపోయిన సామ్రాజ్య వాద సంస్కృతికి మొట్టమొదటగా చెక్ పెట్టాలన్నది కషాయ శిబిరం ప్లాన్ గా తెలుస్తోంది. అందుకే అక్కడి భావజాలం మీద దాడి మొదలైంది. కమ్యూనిస్టుల ఆనవాళ్లే లేకుండా చేయాలన్న కసరత్తు ఇప్పుడిప్పుడే షురూ అవుతోందక్కడ. దక్షిణ త్రిపురలోని బెలోనియా ప్రాంతంలో లెనిన్ విగ్రహాన్ని అడ్డంగా కూల్చివేశారు. ఈ క్రతువు మొత్తాన్ని బీజేపీ శ్రేణులే దగ్గరుండి నడిపించారు. విగ్రహం కూలుతున్న సమయంలో భారత్ మాతా కీ జై అనే నినాదాలు మిన్నంటాయి. బీజేపీ గెలువు ఢంకా మోగించిన 48 గంటల్లోనే మొదలైన ఈ ప్రక్షాళన మీద దేశవ్యాప్తంగానిరసన వ్యక్తమవుతోంది.

మరోవైపు తమిళనాడులో ద్రవిడ ఉద్యమ నేత, తమిళుల ఆరాధ్యుడు అయిన పెరియార్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు. వెళ్లూర్ జిల్లా తిరుపత్తూర్ కార్పొరేషన్ ఆఫీస్ లోపల ఉన్న పెరియార్ విగ్రహాన్ని పగలగొట్టి మరీ కూల్చేశారు. దీంతో రాష్ట్రంలో హైటెన్షన్ నెలకొంది. పెరియార్ విగ్రహాలను కూడా కూల్చేస్తామంటూ ఆ రాష్ట్ర బీజేపీ నేత .రాజా వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోనే ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. తమిళ పార్టీలకే కాదు అక్కడి ప్రజలకు కూడా తీవ్ర ఆగ్రహాన్ని కలిగించాయి. దీంతో కొందరు రెచ్చిపోయి బిజెపి కార్యాలయంపై పెట్రోబాంబులతో దాడులు చేసారుకాగా అటు ఉత్తర ప్రదేశ్‌లో అంబేద్కర్ విగ్రహంపై విధ్వంసానికి కొందరు పాల్పడితే, ఈ ఘటనపై నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసింది అక్కడి యోగి సర్కారు. ఈ విషయమై దేశ వ్యప్తంగా నిరసనలు వ్యక్తమ వుతున్నా అక్కడి పాలకులు పట్టించుకునే పరిస్థితి కనిపించడంలేదు.

బీజేపీ కూటమి విజయం నేపథ్యంలో ఉత్సవాలు జరువుకుంటున్న ఆ పార్టీ కార్యకర్తలు దాదావు 200 మంది లెనిన్ విగ్రహం వద్ద గుమిగూడారు. జేసీబీ సహాయంతో 11.5 అడుగుల ఫైబర్ గ్లాస్‌తో తయారుచేసిన కార్మిక వర్గ నేత లెనిన్ విగ్రహాన్ని కూల్చివేశారు.'విగ్రహం కిందపడిన తర్వాత దాని నుంచి తల భాగాన్ని వేరు చేశారు. కార్మిక నేత లెనిన్ తల భాగాన్ని తీసుకొని బీజేపీ కార్యకర్తలు ఫుట్ బాల్ ఆడుకున్నారు' అని ఆ ఘటన ప్రత్యక్ష సాక్షి తపస్‌దత్తా చెప్పారు. జేసీబీ డ్రైవర్ అశీశ్ పాల్‌ను అరెస్టు చేశామని, ఆ తర్వాత బెయిల్‌పై విడుదల చేశామని దక్షిణ త్రిపుర పోలీసు ఇన్స్‌పెక్టర్ ఇప్పర్ మోన్‌చెక్ తెలిపినా అధికార పార్టీ నేతలు ఈ దర్యప్తులను ఎంతవరకు సవ్యంగా సాగనిస్తారన్నది ప్రశ్నార్థకమే. త్రిపురలో కారల్ మార్క్స్, లెనిన్ విగ్రహాలను కూల్చివేతతోనే సమస్య ప్రారంభమైందని అంతా అనుకున్న తరుణంలో సీపీఎం కార్యాల యాలపై, ఆ పార్టీ కార్యకర్తల ఇండ్లపై దాడులు, దహనాలకు పాల్పడ్డారు. ఈ హింసలో ఇద్దరు మృతి చెందినట్టు తెలియవచ్చింది. ఇది మానవత్వంలేని మనుషులు చేసిన పనిలా కనిపిస్తోంది.

ప్రస్తుతం త్రిపు రాష్ట్రంలోని సున్నిత ప్రదేశాల్లో నిషేధాజ్ఞలు విధించిన నేపథ్యంలో త్రిపుర గవర్నర్ తథాగథ రాయ్‌తో కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్‌లో మాట్లాడారు. నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం మహనీయుల విగ్రహాల ధ్వంస రచనకు వ్యతిరేకంగా నిర్దిష్టం గా స్పందిస్తున్నట్లు కనిపిస్తున్నా, బిజెపి సీనియర్ నేతలు మాత్రం ఈ అగ్నికి మరింత అజ్యం పోస్తున్నట్లు కనిపిస్తోంది. లెనిన్ విగ్రహ ధ్వంసంపై బీజేపీ రాజ్యసభ సభ్యులు సుబ్రమణ్యస్వామి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఇలానే కనిపిస్తున్నాయి.

'లెనిన్ ఒకరకమైన తీవ్రవాది, ఆయన విగ్రహం భారతదేశంలో అవసరమేంటి? సీపీఐ(ఎం) కావాలనుకుంటే ఆయన విగ్రహాన్ని తన పార్టీ ప్రధాన కార్యాలయంలో పెట్టుకొని పూజలు చేసుకోవాలి.. తప్ప బయటకాదు' అని స్వామి వ్యాఖ్యానించారు. 'లెనిన్ విదేశీయుడు. రష్యాలో నియంతృత్వ పాలన కోసం అనేక మందిని ఆయన హతమార్చాడు. అటువంటి ఉగ్రవాదుల విగ్రహాలను మనదేశంలో నిలబెట్టాలని మీరు ఎందుకు అనుకుంటున్నారు?' అని స్వామి ప్రశ్నించారు. లెఫ్ట్ పార్టీల వల్ల అణచివేతకు గురైన వారే ప్రతీకారంగా ఈ చర్యకు పాల్పడి ఉంటారని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ అనుమానం వ్యక్తం చేస్తూ,. లెనిన్ విగ్రహం కూల్చివేతపై మాట్లాడెత్రె వాకె అయోధ్య, మథుర, వారణాసి (కాశీ) పలు ప్రాంతాల్లో వేల దేవాలయాలను కూల్చివేస్తేందుకు స్పందించలేదని ప్రశ్నించడం మరీ విడ్డూరం.అంతకు మించి విగ్రహాల కూల్చివేతను త్రిపుర గవర్నర్ తథాగథ్ రాయ్ సమర్థించారు. ఒక ప్రజాస్వామ్య యుత ప్రభుత్వం చేసిన పనిని.. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన మరో ప్రభుత్వం రద్దు చేయవచ్చు' అని వివాదాస్పద ట్వీట్‌చేయటంతో పాటు బీజేపీ కార్యకర్తలు విగ్రహాన్ని కూల్చేస్తున్న బీజేపీ కార్య కర్తల ఫోటోను ట్విట్టర్ లో షేర్ చేయడం మరింత సంచలనమైంది.మరోవైపు ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ, ఆరెస్సెస్ విస్తరణకు తీవ్రంగా కృషి చేసిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్ ప్రజలే కమ్యూనిస్టుల పాలన వద్దనుకున్నారని, వారే లెనిన్ విగ్రహాన్ని తొలిగిస్తున్నారు.. ఇది రష్యాలో కాదు, త్రిపురలో. చలో పల్టాయి (మార్చేద్దాం పదండి') అని తన ట్విట్టర్ ఖాతాలో ట్వీట్ చేశారు. తరువాత దానిని తొలగించారు.

త్రిపురలో లెనిన్ విగ్రహాన్ని కూల్చేయటం సమేతుకమైతే రాజస్థాన్ హైకోర్టు ఆవరణలోని మను' విగ్రహం కూల్చివేత కూడా సబబే' అని గుజరాత దళిత నాయకుడు, ఎమ్మెల్యే జిగ్నేశ్ మేవానీ చేసిన వ్యాఖ్యలు సహేతుకంగానే చూడాలి. మరి దేశంలో జరుగుతున్న ఈ విగ్రహాల ధ్వంస రచనపై కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకుంటాయో చూడాలి.

చరిత్రలో ఈరోజు

మార్చి 9

1901: కల్యాణం రఘురామయ్య, నటుడు, జననం.
1972: ఆర్. పి. పట్నాయక్, తెలుగు సినీ సంగీత దర్శకుడు, నటుడు, రచయిత మరియు చిత్ర దర్శకుడు, జననం.
1934: యూరీ గగారిన్, అంతరిక్షంలోకి వెళ్ళిన మొట్టమొదటి మానవుడు, జననం.
1959: జాకీర్ హుస్సేన్, ప్రఖ్యాత తబలా విద్వాంసుడు, జననం.
1935: గణేష్ ప్రసాద్, భారతీయ గణిత శాస్త్రవేత్త, మరణం.
1964: కిరికెర రెడ్డి భీమరావు కవి, మరణం.
1994: దేవికారాణి, సుప్రసిద్ధ భారతీయ నటి, మరణం
1997: బెజవాడ గోపాలరెడ్డి, ఆంధ్ర రాష్ట్ర రెండవ సీఎం, మరణం.

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి


డా. బెజవాడ గోపాలరెడ్డి స్వాతంత్ర్య సమర యోధుడు, బహుభాషావేత్త, ఆంధ్ర రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రి. ఆయన ఆగష్టు 7, 1907న జన్మించి, మార్చి 9, 1997న మరణించారు. పదకొండు భాషల్లో పండితుడైన గోపాలరెడ్డి అనేక రచనలు కూడా చేసాడు. పరిపాలనా దక్షుడుగా, కేంద్ర, రాష్ట్రాల్లో మంత్రిపదవులు, ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రిత్వమే కాక, ఉత్తర ప్రదేశ్‌కు గవర్నరుగాను మరియు రాజ్యసభ సభ్యుడుగా కూడా పనిచేసాడు. సాహితీ రంగంలో ఆయన సవ్యసాచి. 1946 నుండి తెలుగుభాషా సమితి అధ్యక్షులుగా వ్యవహరించారు. 1957 నుండి 82 వరకు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీకి అధ్యక్షు లుగా 25 సంలు పనిచేశారు. 1978 నుండి కేంద్ర సాహిత్య అకాడమీ కార్యనిర్వాహక సభ్యులు. 1963 నుండి ఎనిమిదేళ్ళు జ్ఞానపీఠ అధ్యక్షులు.

దేవికారాణి



దేవికా రాణి మార్చి 30, 1908న జన్మించి, మార్చి 9, 1994న మరణించారు. ఆమె సుప్రసిద్ధ భారతీయ నటి, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత. ఈమె విశాఖపట్టణంలో జన్మించారు. ఈమె తండ్రి భారత దేశపు తొలి సర్జన్ జనరల్ కల్నల్ ఎం.ఎన్.చౌదరి. జర్మనీలో ప్రసిద్ధ సినీ నిర్మాతగా పేరుపొందిన హిమాంశు రాయ్‌తో పరిచయం ఏర్పడి తర్వాత అది ప్రేమగా మారి 1929లో పెళ్ళి చేసుకున్నారు. 1934లో బాంబే టాకీస్ అనే సంస్థను స్థాపించి ఎందరో ఔత్సాహిక కళాకారుల్ని చేర్చుకొని వివిధ రంగాల్లో శిక్షణనిచ్చారు. బాంబే టాకీస్ తీసిన చిత్రాలలో దేవికారాణి మరియు అశోక్ కుమార్‌ల జంట హిట్ పెయిర్‌గా పేరుపొందారు. తర్వాత బాంబే టాకీస్ స్టుడియోను దర్శించడానికి వచ్చిన సుప్రసిద్ధ రష్యన్ చిత్రకారుడు స్వెతస్లోవ్ రోరిక్‌తో పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారి 1945లో వివాహానికి దారితీసింది.

యూరీ గగారిన్



యూరీ అలెక్సెయెవిచ్ గగారిన్ లేదా యూరీ గగారిన్ మార్చి 9, 1934న జన్మించి, మార్చి 27, 1968న మరణించాడు. 1961 ఏప్రిల్ 12న, అంతరిక్షంలోకి వెళ్ళిన మొట్టమొదటి మానవుడిగా చరిత్ర పుటలకెక్కాడు, భూమి చుట్టూ కక్ష్యలో పరిభ్రమించినవాడుగానూ రికార్డులకెక్కాడు. అంతరిక్షంలోకి ప్రయాణించినందుకు, ప్రపంచంలోని అనేక దేశాలు, పతకాలు, బహు మానాలు ఇచ్చి, ఇతడిని గౌరవించాయి. ఇతడు ప్రయాణించిన అంతరిక్ష నౌక వోస్టోక్. అంతరిక్షంలో ఇతడి మొదటి మాట సంకేతం 'కెడ్ర్'. తన ప్రయాణంలో ప్రసిద్ధ గీతం ద మదర్ ల్యాండ్ హీయర్స్, ద మదర్ ల్యాండ్ నోస్ అంతరిక్షంలో పాడాడు. గగారిన్ వ్యోమగాముల శిక్షణా స్థలిస్టార్ సిటీలో ఉప-శిక్షణాధికారిగా నియమితుడయ్యాడు. అదే సమయంలో ఇతను ఫైటర్ పైలట్ గా తిరిగీ అర్హతపొందేందుకు ప్రయత్నించసాగాడు. మార్చి 27 1968, చకలోవ్స్కీ ఎయిర్ బేస్ నుండి శిక్షణా విమానంలో ఎగురుతూ వుండగా, ఇతను మరియు ఇతని శిక్షకుడు వ్లాదిమీర్ సెరిఓజిన్ మిగ్-15 విమానం కిర్జాచ్ పట్టణం వద్ద కూలిపోయి మరణించారు. వీరిరువురినీ రెడ్ స్క్వేర్ లోని క్రెమ్లిన్‌లో ఖననం చేసారు.

ముహూర్తాల మాటున మోసం

ఈనెల వేలాదిముహుర్తాలున్నాయని,అవి చాలామంచిముహూర్తాలని వురోహితులు ప్రచారంచేచుకొని ,వురోహితులుచాలక తత్కాల్ వురోహితులను ఏర్పాటుచేచుకొని,చదువుకొనేపిల్లలను పెళ్ళిమంత్రాలు చదవటానికి పంపిస్తున్నారు. ఇంతమంచి లగ్నంపోతే ఇప్పుడల్లారాదు అనినమ్మపలికించి వురోహితవర్గం తమపొట్టనింపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.ఈ లజ్ఞాలు ముహుర్తాలు మోసమని 450 సంవత్సరాల క్రితమే ప్రజాకవివేమన **విప్రులెల్లంచేరి వెర్రికూతలుకుచి, సతిపతులగుర్చి సమ్మతమున, మును ముహూర్తమున ముండేట్లుమోచెరా, విశ్వదాభిరామ వినురవేమా** అని ఎలుగెత్తి చాటాడు. ఈరోజువరకు సమాధానంలేదు.సమాధానం చెప్పలే.2500 సంవ త్సరాలక్రితమే చార్వాకులు యజ్ఞాలు యాగాలు ముహుర్తాలు ,తద్దినాలు పిండాకూళ్లు ,పుర్వజన్మ,పునర్జన్మ అబద్ధమని చెప్పారు.ప్రజల అమాయకత్వాన్ని,అజ్ఞానాన్ని ఆసరా చేసుకొని వురోహితవర్గం బ్రతుకునుకొనసాగిస్తుంది.

వురోహితులు పెళ్ళిమంత్రాలను తెలుగులోచెప్పగలరా ?అవిఅన్నీ బూతులతో వున్నాయి.ఒకమంత్రానికి అర్థం అమ్మా ముందునీవు ఇంద్రుడికిభార్యవు, తరువాత అగ్నిదేవుడికి,చంద్రుని,వరుణుడిభార్యవు.చివరిగా నాకు అని మంత్రం చదివితే,మన పంతులుగారు బలే చదువుతున్నదనుకుంటారుగాని ,అర్థంతెలిస్తే ఊరుకుంటారా ?ఒక్కసారి అలోచించండి !ఇరకంగా మంత్రాలలోఉన్నభూతులను తెలుగులో తెలిచిన కవిరాజు త్రివురనేని రామస్వామిగారు బూతులు అరికట్టేందుకు ,తెలుగులో ప్రమాణం చేయించేపద్ధతి ప్రవేశపెట్టాడు. వివాహ విధి అని చిన్నిపుస్తకం ప్రచురించాడు.

అసలుఈ వురోహితులు చెప్పె రాసులు కల్పితం.సూర్యుడు ఒకనక్షత్రం అన్న విషయం వీరికితెలియదు.భూమి గ్రహమన్నవిషయం,చంద్రుడు భూమికి ఉపగ్రహమన్నసంగతి తెలియదు.రాహుకేతువులు లేవన్నసంగతి తెలియదు.వీరు చెప్పే నవగ్రహాలలో మిగిలినవి 5 మాత్రమె !గ్రహాలకి రాసులకి లింకుపెట్టి అవి మానవజీవితాలను శాసిస్తాయని నమ్మపలికించి మోసంచేస్తున్నారు.గ్రహాలకు కులాలుఅంటగట్టారు.అంతేకాదు 1975 లోనే 192 మంది వివిధరంగాలలోని శాస్త్రవేత్తలు జ్యోతిష్యం అబద్ధం,బూటకమని ప్రకటించినవిషయాన్ని గుర్తుంచుకోవాలి.వీరిలో 19 మంది నొబెల్ బహుమతి గ్రహీతలుకూడాఉన్నారు.

వివాహాలలో చాలామార్పులొచ్చాయి.మంత్రతంత్రాలులేకుండా దండలమార్పుతో పెండ్లిచేచుకోవచ్చు.స్పెషల్ మ్యారేజ్ ఆక్ట్ క్రింద ,వివాహవయసు తీరినవారు కులం మతం తో పనిలేకుండానే ,రెండుఫోటోలు ,నేటివిటీ ధ్రువీకరణ పత్రంతో రిజిష్ట్రార్ కార్యాలయానికివెళ్ళినట్లైతే ,ఇద్దరు సాక్షులతో రిజిస్టరు చేసుకొని 30 రోజులతర్వాత పెండ్లి జరిగినట్లు సర్టిఫికెట్ ఇస్తారు.మొత్తం ఖర్చు 25 రూపాయలతో అయిపోతుంది.సమాజం ఎంతోమార్పు చెందుతుంది.పెండ్లి విషయంలోకూడా మార్పురావాలి.అన్నివిషయాలలోకూడా ఆధునికులమనిపించుకోవాలి . అదేమార్పుకుచిహ్నం.

నార్నె వెంకట సుబ్బయ్య.
అద్యక్షుడు. హేతువాద సంఘం .

కమలం మంత్రుల వీడ్కోలు సభా?

- చంద్రబాబుపై ప్రశంసలు కురిపించిన బిజెపి మంత్రులు
- సిఎం పూర్తి స్వేచ్ఛను ఇచ్చి పనిచేయించారని వ్యాఖ్యలు
- టెక్నోక్రాట్ సిఎం అంటూ కామినేని కుతూహలం
- ఎపికి ప్యాకేజియే కరెక్ట్ అని అర్థం చేసుకోవాలి
- తప్పని పరిస్థితిలోనే రాజీనామా చేస్తున్నామని ప్రకటన



ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వక పోవటమే కాకుండా విభజన అంశాల అమలులో కేంద్రం వ్యవహరిస్తున్న తీరుగకు నిరసనగా కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగాలన్న తెలుగుదేశం పార్టీ నిర్ణయంతో ప్రతిస్పందనగా రాష్ట్రంలో మంత్రి పదవులు వెలగబెడుతున్న బిజెపి సభ్యులు కామినేని, మాణిక్యాల రావులు కూడా రాజీనామా చేసారు. తమ రాజీనామాల విషయమై అసెంబ్లీలో ఈ బిజెపి మంత్రులు ప్రసంగించిన తీరుపై సర్వత్రా విస్మయం కలిగించేలా సాగటం విశేషం. మంత్రి కామినేని పూర్తిగా చంద్రబాబు నాయుడును పొగడ్తలతో ముంచెత్తగా, మరో మంత్రి మాణిక్యాలరావు కూడా తప్పనిసరై మంత్రి పదవులకు రాజీనామా చేస్తున్నామే తప్ప పరిస్థితి అంతా బాగానే ఉందన్నట్లుగా చెప్పుకొచ్చారు. దీంతో బిజెపి మంత్రుల ప్రసంగాలపై టిడిపి నేతల్లో హర్షం వ్యక్తం అవుతోండగా, మిగిలిన వర్గాల్లో విస్మయం వ్యక్తం అవుతోంది.

ఎపికి కేంద్రం అన్యాయం చేస్తోందనే మంత్రి వర్గం నుంచి బైటకు వచ్చేస్తున్నామని సిఎం ప్రకటించిన నేపథ్యంలో ఎపికి అన్యాయం చేయలేదన్న వాదనకు కట్టుబడి ఎపిలోని తమ భాజపా మంత్రులను కూడా పదవులకు రాజీనామా చేయాలని బిజెపి అధిష్టానం ఆదేశించిన నేపథ్యంలో వాస్తవ పరిస్థితికి అద్దం పట్టేలా వీరు తమ వాదనలని వినిపిస్తారని అంతా భావించినా , ఇందుకు పూర్తి భిన్నంగా వారి రాజీనామాలపై వివరణలు సాగటం విశేషం.

అసలు సమస్య...అందుకు సంబంధించిన వివరణ...రాజీనామాలకు దారితీసిన పరిస్థితుల గురించి వివరణ లేవు సరికదా, అదేదో తమ పదవీ విరమణ కోసం ఏర్పడిన వీడ్కోలు సభలో లాగా మాట్లాడటంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

ముందుగా వైద్య ఆరోగ్య శాఖా మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబుపై ఎడతెరిపి లేని పొగడ్తల వర్షం కురిపించారు. అన్ని కోణాల్లో పొగిడేందుకు ఆయన ప్రయత్నించడం గమనార్హం. చంద్రబాబు లాంటి నేతను తానింతవరకు చూడలేదనిదేశంలో మరే నేత కష్టపడనంత ఎక్కువగా అహర్నిశలూ కష్టపడుతున్నారని, చెప్పుకురావటంతో పాటు ఎలాంటి ఆదాయం లేకుండా అప్పుల బారిన పడి విభజించబడిన రాష్ట్రాన్ని తన అనుభవంతో సిఎం చంద్రబాబు అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని, చంద్రబాబు సహకారంతో తన వైద్య శాఖలో ఎన్నో సంస్కరణలు చేయగలిగానని, తద్వారా దేశంలోనే స్ఫూర్తి దాయకమైన రాష్ట్రంగా ఎపిని తీర్చిదిద్దగలిగామని అన్నారు. మంత్రిగా ఉండి తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని దేవుడి ముందు ప్రమాణం చేస్తానంటునే తమ రాజీనామాకు దారితీసిన పరిస్థితుల గురించి మాత్రం చెప్పకుండా దాటవేయటం టివిల ముందుకు కూర్చుని వీక్షిస్తున్న వారిని ఆశ్చర్యానికి గురి చేసింది.

ఈ మధ్య తెలుగుదేశం పార్టీ నేతలు, ప్రభుత్వ పెద్దలు తనని గౌరవించడం లేదంటూ మీడియాలో విమర్శలకు దిగిన దేవాదాయ శాఖా మంత్రి పైడికొండల మాణిక్యాలరావు కూడా చంద్రబాబును ప్రశంసించేందుకే ఎక్కువ సమయం కేటాయించడం విశేషం. చంద్రబాబు టెక్నోక్రాట్ అని, ఆయనను చూసే తాను కూడా టెక్నాలజీ వాడకం నేర్చుకున్నానని ప్రశంసలతో ముంచెత్తారు. చంద్రబాబు సహకారంతో అవినీతి శాఖగా పేరు బడిన దేవాదాయ శాఖలో మార్పు తేగలిగానన్నారు. అయితే పోలవరం ప్రాజెక్ట్ విషయంలో ముంపు గ్రామాలను ఎపిలో విలీనం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబర్చిన మోడీని చివరకు ఆంధ్రా ద్రోహిగా నిలబెట్టి న పరిస్థితి బాధ కలిగించిందన్నారు. అందరూ సమైక్యాంధ్ర అన్న తరుణంలో తమ బిజెపి పార్టీ...ప్రత్యేకాంధ్రకు మద్దతు పలికి అవమానాలు ఎదుర్కోందన్నారు. విభజన ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో మంచి చేసిందని ప్రత్యేక ఆంధ్రతోనే నేడు ఎంతో అభివృద్ధి జరుగుతోందని, అదేవిధంగా ఎపికి ప్రత్యేక ప్యాకేజీ ద్వారా చేసే అభివృద్ధి విషయంలోనూ తరువాత తామే కరెక్ట్ అనే విషయం అందరూ అర్థం చేసుకుంటారని ఆకాంక్షించారు. ఈ బిజెపి మంత్రి కూడా తమ రాజీనామాలకు దారితీసిన పరిస్థితుల గురించి చెప్పకపోగా అధిష్టానం ఆదే శాలమేరకు తప్పనిసరి పరిస్థితుల్లో మంత్రి పదవులకు రాజీనామా చేయాల్సి వస్తోందని చెప్పడం గమనార్హం.

అయితే మరో వాదన కూడా వినిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో బిజెపి మంత్రుల రాజీనామాలను వెంటనే ఆమోదించకపోవచ్చని అంటున్నారు. తద్వారా మంత్రి వర్గంలో వారు మరి కొంతకాలం కొనసాగే అవకాశం ఉంటుందని...ఆ కారణంగానే ఇరువురు మంత్రులు సంయమనంతో ప్రసంగించారన్న వాదనలూ వినిపిస్తున్నాయి.

మరోవైపు రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తరుణంలో బిజెపి సభ్యులెవరికి మద్దతు ఇస్తారన్న విషయంపైనా చర్చ ప్రారంభమైంది. రెండు సీట్లలో టిడిపి, మరో సీటులో వైసీపీలు గెలిచే అవకాశం ఉన్నా, మూడో సీటులో అభ్యర్థిని నిలిపి జగన్‌కి ఝలక్ ఇవ్వాలన్నది తెలుగుదేశం వ్యూహంగా కనిపిస్తున్న నేపథ్యంలో పరిణామాలు ఎలా ఉండబోతున్నాయో ఆసక్తి కరంగా మారింది. మరి ఏం జరగనుందో చూడాలి.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా
Editor, Surya, Surya Soudha, Plot.No.185,
MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t p a g e @ s u a



ముంబైలో లోకల్ రైళ్లను నడపడం వల్ల రూ.4,000 కోట్ల నష్టం

న్యూఢిల్లీ: ముంబై సబర్బన్ రైళ్లతో రైల్వే శాఖ భారీ నష్టాలను చవిచూస్తోంది. మూడేళ్లలో ఏకంగా రూ.4,000 కోట్లు నష్టపోయింది. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర సర్కారు పార్లమెంటుకు తెలియజేసింది. ఇంత నష్టం వస్తున్నప్పటికీ కేంద్ర సర్కారు బడ్జెట్ లో ముంబై సబర్బన్ రైలు నెట్ వర్క్ కు భారీగా నిధులు కేటాయించడం గమనార్హం. కానీ, మన తెలుగు రాష్ట్రాల్లో చెప్పుకోతగ్గ ఏ ఒక్క ప్రాజెక్టుకూ కూడా పెద్దగా నిధులు కేటాయించింది లేదు. పైగా విశాఖకు రైల్వే జోన్ కేటాయిస్తామని హామీ ఇచ్చి ఆర్థికంగా లాభదాయకం కాదంటూ ఇవ్వకుండా మొహం చాటేస్తున్న విషయం తెలిసిందే. ఉత్తరాదికి, దక్షిణాది ప్రాంతాలకు మధ్య కేంద్రం వివక్షను ఇది ఎండగడుతోంది. లోక్ సభలో ఎదురైన ఓ ప్రశ్నకు రైల్వే శాఖ సహాయ మంత్రి రాన్ గోహన్ లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ... 2014-17 మధ్య రైల్వే శాఖ ముంబై సబర్బన్ రైళ్ల నిర్వహణపై రూ.4,280 కోట్లను నష్టపోయినట్లు చెప్పారు. 2018 కేంద్ర బడ్జెట్ లో ముంబై సబర్బన్ ట్రెయిన్ నెట్ వర్క్ ను రూ.11,000 కోట్లతో విస్తరించనున్నట్టు అరుణ్ జైట్లీ ప్రకటించారు. అంతేకాదు, ముంబై నగర రవాణా వ్యవస్థకు అదనంగా రూ.40,000 కోట్లను కేటాయించే ప్రణాళికతోనూ ఉన్నట్టు చెప్పారు. ముంబై సబర్బన్ రైలు నెట్ వర్క్ ప్రతి రోజూ 2,343 రైళ్ల సర్వీసులను నడుపుతూ 75 లక్షల మందిని చేరవేస్తోంది.

బిజినెస్


8-3-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	32,682.74
గరిష్ఠం	32,822.22
కనిష్ఠం	32,246.37
ముగింపు	**33,351.57**
మార్పు (పా)	318.48
మార్పు (శా)	0.96

&

నిఫ్టీ	
ఆరంభం	10,216.25
గరిష్ఠం	10,268.95
కనిష్ఠం	10,151.85
ముగింపు	**10,242.65**
మార్పు (పా)	88.45
మార్పు (శా)	0.90

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,697.36	+84.26	+0.79
S&P BSE SENSEX Next 50	32,727.05	+158.81	+0.49
S&P BSE 100	10,587.38	+78.44	+0.75
S&P BSE Bharat 22 Index	3,500.07	+24.91	+0.72

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
TRENT	332.75	+22.45	+7.23
AEGISLOG	244.90	+16.20	+7.08
CENTRALBK	69.70	+3.55	+5.37
LAKSHVILAS	101.40	+5.10	+5.30
AIAENG	1437.45	+70.30	+5.14

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RECLTD	125.75	-9.85	-7.26
BALRAMCHIN	89.90	-6.35	-6.60
IDBI	74.85	-4.40	-5.55
ADANIPOWER	26.15	-1.45	-5.25
BEML	1138.95	-59.15	-4.94

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
HDFCBANK	1851.45	118.69	644880
WIPRO	285.00	100.61	3524735
DABUR	325.00	98.75	3038616
IDBI	74.85	57.32	7486837
SUNPHARMA	515.40	51.50	995166

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.9222	యూరో	79.6790
యన్	60.0500	పౌండ్	89.5486

ఇండియాకు వచ్చే ప్రసక్తే లేదు

● సీబీఐకి పీఎన్‌బీ మోసగాడు చోక్సీ ఘాటు లేఖ ● భారత్‌కు తన వల్ల ఎలాంటి ముప్పని సూటిప్రశ్న ● ఆరోగ్యం సరిగా లేనందు వల్ల భారత్‌కు రాలేను ● పాస్ పోర్టు రద్దుకు మీడియా ప్రచారమూ కారణమే ● రూ. 1,000 కోట్లు రావడం అసంభవం ● అభిప్రాయపడుతున్న ఆర్థిక నిపుణులు



న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ)ని మోసగించిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన నిందితుల్లో ఒకరైన గీతాంజలి గ్రూప్ ప్రమోటర్ మేహుల్ చోక్సీ కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి ఘాటు పదజాలంతో ఓ లేఖ రాశారు. తన పాస్ పోర్టును రద్దు చేయడం తన హక్కులను ఉల్లంఘించడమేనని ఆయన స్పష్టం చేశారు.

పాస్‌పోర్టును ఎందుకు రద్దు చేశారో ముంబై ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం (ఆర్‌పీఓ) ఇంతవరకు వివరణ ఇవ్వలేదని, భారత్‌కు తాను ఏ విధంగా భద్రతా పరమైన ముప్పో చెప్పాలని ఆయన తన లేఖలో సూటిగా ప్రశ్నించారు. తనకు వ్యతిరేకంగా మీడియా ప్రచారం చేస్తుండటం కూడా తన పాస్ పోర్టు రద్దుకు కారణమని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం తనకు ఆరోగ్యం బాగాలేదని, ఒకవేళ తాను అరెస్టయితే తగు చికిత్సను పొందలేమోనని తాను ఆందోళన చెందుతున్నట్లు చోక్సీ తన లేఖలో పేర్కొన్నారు. అంతేకాక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకోవడానికి కూడా తనకు అనుమతి లభించకపోవచ్చనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. అందువల్ల తాను ఇప్పుడు భారత్‌కు రాలేని పరిస్థితి నెలకొందని ఆయన అంటున్నారు. కాగా, ఈ స్కాం వెలుగు చూడటానికి ముందే అంటే, జనవరి మొదట్లోనే నీరవ్ మోదీ, ఆయన కుటుంబం, మామ చోక్సీ దేశం విడిచిపారిపోయారు. ఈ కేసులో సీబీఐ ఇప్పటివరకు దాఖలు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌లలో నీరవ్ మోదీ పేరును చేర్చారు. కాగా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ కేసులో రూ.1,000 కోట్లను రాబట్టుకోవడం దాదాపు అసాధ్యమని బ్యాంకింగ్ రంగ నిపుణులు తేల్చినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఎఫ్ఐవో అధికారులకు సాయం చేసేందుకు రెండు ప్రైవేటు బ్యాంకులకు చెందిన అధికారుల బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం సభ్యులు కుంభకోణానికి సంబంధించి నీరవ్ మోదీ, గీతాంజలి జ్యూవెలర్స్‌కు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. స్కాం మొత్తంలో రూ.1,000 కోట్లను రాబట్టుకునే అవకాశమే లేదని తేల్చారు.

నీరవ్‌కు చెందిన ఫైర్‌స్టార్ డైమండ్స్ వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు నేడు విచారించింది. ఈ మేరకు మార్చి 19లోవు సమాధానం ఇవ్వాలని ఈడీకి నోటీసులు జారీ చేసింది. ఫైర్‌స్టార్ డైమండ్స్‌కు సంబంధించిన పత్రాలు, సెర్చ్‌వారెంట్ కాపీని తమకు ఇవ్వాలని ఈ సంస్థ హైకోర్టును ఆశ్రయించింది. నీరవ్ మోదీకి చెందిన చరాస్తులను ఈడీ స్వాధీనం చేసుకుని వాటిని పీఎన్‌బీకి అప్పగించిందని.. సదరు ఆస్తులను మళ్లీ అప్పగించాలని కోరింది. ఈడీ తరవున అడిషనల్ సొలిసిటర్ జనరల్ సందీప్ సేత్, న్యాయవాది అమిత్ మహాజన్ హాజరయ్యారు.

కేసు విచారణ సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు దర్యాప్తు ఇంకా కొలిక్కి రాలేదని.. ఈడీ ఏం చెబుతుందో చూద్దామని పేర్కొంది. విజయ్ అగర్వాల్(నీరవ్ న్యాయవాది)కు కూడా ఈ కేసుకు సంబంధించిన అంశాలపై స్పష్టత లేదని వెల్లడించింది. కేసు మొత్తం విలువ కూడా ఇంకా తేలలేదని పేర్కొంది. కేసుకు సంబంధించి ఈడీ ఏ అధికారంతో నీరవ్ ఆస్తులను స్వాధీనం చేసుకుందో కూడా తేలాల్సి ఉందన్నారు. అందుకే కేసు విచారణను మార్చి19 మధ్యాహ్నం 2.15గంటలకు వాయిదా వేసింది.

ఆరు సెషన్‌ల తరువాత లాభాలు

● 318 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ ● ఆర్బిట్రేషన్ విషయంలో ఆర్‌కామ్‌కు చుక్కెదురు ● రూ.220 తగ్గిన బంగారం ధర ● నగల వ్యాపారుల నుంచి తగ్గిన డిమాండ్ ● 10 గ్రాముల పసిడి ధర రూ.31,450గా నమోదు ● కిలో వెండి ధర రూ.39,500గా నమోదు



ముంబై: ఎట్టకేలకు ఆరు సెషన్ల తర్వాత నేడు మార్కెట్ కోలుకుంది. గురువారం కొనుగోలుదారులు సూచీలను పరుగులు పెట్టించారు. ఫలితంగా మార్కెట్ 318 పాయింట్లు లాభపడి 33,351 వద్ద, నిఫ్టీ 88 పాయింట్లు లాభపడి 10,242 వద్ద ముగిసింది. ట్రంప్ కొన్ని దేశాల ఉత్పత్తులకు దిగుమతి సుంకం నుంచి మినహాయింపులు ఇవ్వవచ్చనే బ్లూమ్‌బెర్గ్ నివేదికతో మార్కెట్ లాభాల్లోకి వచ్చింది. ఫలితంగా ఆసియా మార్కెట్లు లాభపడ్డాయి. నిక్కీ 0.5శాతం లాభపడింది. మరోపక్క యురోప్ మార్కెట్లు కూడా లాభాలు గడించాయి. భారత్‌కు చెందిన వాలెటైలిటీ ఇండెక్స్ 14.59శాతం నుంచి 7శాతానికి తగ్గింది. ఇది మార్కెట్‌పై సానుకూల ప్రభావం చూపింది. బ్యాంక్ నిఫ్టీ లాభాల్లోకి రావడం కూడా సూచీలను లాభాల్లోకి మళ్లించింది. దీనికి తోడు ప్రస్తుతం షేర్ ధరలు తక్కువగా ఉన్నట్లు భావించిన మదుపుదార్లు కొనుగోళ్లకు ఎగబడ్డారు. బ్యాంకింగ్, ఐటీ, ఆటో రంగాలకు చెందిన షేర్లలో కొనుగోళ్లు జరిగాయి. దీంతోపాటు దేశీయ ఇన్వెస్టర్లు కొనుగోళ్లవైపు మొగ్గుచూపారు. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ పోర్ట్స్ లాభపడగా.. సన్‌ఫార్మా, టాటాస్టీల్, యస్ బ్యాంక్‌ల షేర్లు నష్టపోయాయి.

కాగా, అసలే కష్టాల్లో ఉన్న టెలికాం దిగ్గజం ఆర్‌కామ్‌కు బాంబే హైకోర్టులో కూడా చుక్కెదురైంది. ఆర్‌కామ్ ఆస్తుల విక్రయంపై ఇటీవల ఆర్బిట్రేషన్ కోర్టు విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించింది. ఈ అభ్యర్థనను హైకోర్టు తోసివచ్చింది. ఆర్‌కామ్‌కు చెందిన రెండు కంపెనీలు మూడు పిటిషన్లను దాఖలు చేశాయి. ఎరిక్సన్‌కు అనుకూలంగా ఆర్బిట్రేషన్ కోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను తొలగించాలని కోరాయి. ఎరిక్సన్‌తో కంటే ముందు సెక్యూర్డ్ రుణదాతలు ఉన్నారు. వారికి అధిక ప్రాధాన్యం ఉంటుంది. ఎరిక్సన్ అన్‌సెక్యూర్డ్ విక్రేత మాత్రమే. ఆస్తుల విక్రయం అనేది సెక్యూర్డ్ రుణదాతలను దృష్టిలో పెట్టుకొని తీసుకొన్న నిర్ణయం అని ఆర్‌కామ్ ప్రతినిధి తెలిపారు.

ఇదిలావుండగా, బంగారం ధర తగ్గింది. 10 గ్రాముల పసిడి ధర రూ.220 తగ్గి, రూ.31,450గా నమోదైంది. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం, నగల వ్యాపారుల నుంచి డిమాండ్ తగ్గడంతో పసిడి ధర దిగొచ్చింది. మరోవైపు వెండి ధర కూడా పడిపోయింది. కిలో వెండి ధర ఈ రోజు రూ. 400 తగ్గి, రూ. 39,500గా నమోదైంది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు పడిపోవడమే ఇందుకు కారణమని విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు గ్లోబల్ మార్కెట్‌లోనూ ఇదే పరిస్థితి ఉంది. న్యూయార్క్‌లో పసిడి ధర 0.70శాతం తగ్గి, ఔన్సు ధర 1,324.90డాలర్లుగా నమోదైంది.

మైక్రోసాఫ్ట్, అపోలో ఒప్పందం


హైదరాబాద్: ఆరోగ్య సంరక్షణకు కృత్రిమ మేథస్సు సేవలను విస్తరించే దిశగా మైక్రసాఫ్ట్, అపోలోల మధ్య ఓ ఒప్పందం కుదిరింది. లాస్‌వేగాస్ ఎన్‌వీలో జరుగుతున్న హెల్త్‌కేర్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ సొసైటీ వార్షిక సదస్సులో పాల్గొన్న మైక్రసాఫ్ట్ ఈ విషయాన్ని తెలిపింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్‌లను ఉపయోగించుకుని ఆరోగ్య సంరక్షణ సేవలను వేగంగా విస్తరించేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా మైక్రసాఫ్ట్ ఏఐ అండ్ రీసెర్చ్ విభాగాల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పీటర్ లీ వెల్లడించారు.

ఎంబీఏ ప్రవేశాలకు ఆహ్వానం: శివ్ నాడార్



హైదరాబాద్: 2018 విద్యాసంవత్సరానికిగాను ఎంబీఏలో ప్రవేశాలు కోరే విద్యార్థుల దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని శివ్‌నాడార్ వర్సిటీ వెల్లడించింది. ఐగ్లోబల్ ఎంబీఏ ప్రోగ్రామ్‌తో పాటుగా, అండర్ గ్రాడ్యుయేట్ బీఎంఎస్ ప్రోగ్రామ్, మేనేజ్‌మెంట్‌లో పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌ను అందించనున్నట్టు తెలిపింది. నూతన విద్యాసంవత్సరంలో మరింత అధునాతన తరగతిగది, సాంకేతికత, మౌలిక వసతులు, స్టార్టప్ ఇన్‌క్యుబేషన్ సెంటర్‌లు కూడా ఉంటాయని సంస్థ డైరెక్టర్ డాక్టర్ శుభ్రోసేన్ వెల్లడించారు. ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలతో కూడిన అత్యుత్తమ విద్యాబోధనను తామందిస్తున్నట్టు తెలిపారు.

'సహేలీ'ని విస్తరిస్తున్న అమెజాన్



బెంగళూరు: మన్ దేశీ ఫౌండేషన్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రన్యూర్స్‌తో చేసుకున్న ఒప్పందంలో భాగంగా మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఊతమిచ్చేలా 'సహేలీ' ని మరింత విస్తరించనున్నట్టు అమెజాన్ వెల్లడించింది. గత సంవత్సరం నవంబర్‌తో పోలిస్తే మూడు రెట్లు అధికంగా ప్రస్తుతం 62 వేల మంది మహిళలు ఈ కార్యకమంలో భాగస్వాములయ్యారని వెల్లడించింది. ఈ సంస్థలతో భాగస్వామ్యం కావడం అమెజాన్ ను మరింత మంది మహిళామణుల వద్దకు చేరుస్తుందని భావిస్తున్నట్టు సంస్థ డైరెక్టర్ గోపాల్ పిళ్లై వెల్లడించారు.


ఇండియాలో మాక్సిస్ టైర్ల తయారీ కేంద్రం



సనంద్: మాక్సిస్ గ్రూప్ భారత సబ్‌సైటరీ మాక్సిస్ రబ్బర్ ఇండియా తొలి టైర్ల తయారీ కేంద్రాన్ని గుజరాత్‌లోని సనంద్‌లో ప్రారంభించింది. గుజరాత్ సీఎం విజయ్ రూపానీ ఈ కేంద్రాన్ని ప్రారంభించగా, ఈ కార్యక్రమంలో మాక్సిస్ గ్రూప్ చైర్మన్ టీసాయ జెన్ లూ, ప్రెసిడెంట్ చెంగ్ వాలిగో తదితరులు పాల్గొన్నారు. దాదాపు 2,640 కోట్లతో ఈ ప్లాంట్‌ను 106 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించినట్టు ఈ సందర్భంగా టీసాయ్ వెల్లడించారు. ఇండియాలోని టాప్ 5 టైర్ల తయారీ సంస్థల్లో ఒకటిగా నిలవాలన్నదే తమ లక్ష్యమని ఆయన తెలిపారు.

నోట్ల కట్టలను దాచుకుంటున్న తెలుగు ప్రజలు

● చర్చనీయాంశమైన అరుణ్ జైట్లీ వ్యాఖ్యలు ● ప్రజలు డబ్బు దాచుకోవడం వల్లే ఏటీఎంలలో నగదు కొరత ● ఇవ్వాల్సిన దానికన్నా ఎక్కువగానే ఇచ్చామన్న జైట్లీ



న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల ప్రజలను అవమానించేలా ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఏటీఎంలలో నగదు కొరత ఏర్పడటం వెనుక ప్రజలు భారీ ఎత్తున కరెన్సీని ఇళ్లలో దాచుకున్నారని, అందువల్లే కొరత ఏర్పడిందన్న అర్థం వచ్చేట్లుగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. నిన్న ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వేళ, అక్కడికి వచ్చిన బీజేపీ నాయకురాలు, మాజీ మంత్రి పుష్పలీల కల్పించుకుంటూ, రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏటీఎంలలో డబ్బులు లేవని, దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, వెంటనే అదనంగా డబ్బు పంపించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. వెంటనే స్పందించిన మంత్రి తాము ఇప్పటికే పంపించాల్సిన డబ్బు కన్నా చాలా అధికంగానే కరెన్సీ నోట్లను ఏపీ, టీఎస్ లకు పంపించానని చెప్పారు. ప్రజలు నోట్ల కట్టలను బ్యాంకు లాకర్లలోను, ఇళ్లల్లోను దాచుకోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చి ఉంటుందని తాను భావిస్తున్నట్టు చెప్పారు.

97 వేల మంది చిన్నారులకు మధుమేహం

హైదరాబాద్: భారత చిన్నారుల్లో మధుమేహ వ్యాధి శరవేగంగా విస్తరిస్తోందని ఎండోక్రిన్ అండ్ డయాబెటిస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ జీఆర్ శ్రీధర్ వెల్లడించారు. ప్రస్తుతం 97 వేల మంది చిన్నారులు టైప్ 1 డయాబెటిక్ బాధితులుగా ఉన్నారని తెలిపారు. చిన్నారుల జీవన విధానాన్ని ఓ క్రమపద్ధతిలో ఉంచడం ద్వారా వారికి మెరుగైన జీవితాన్ని అందించవచ్చని తెలిపారు. మొత్తం మధుమేహ రోగుల్లో 2.5 శాతం మంది 15 ఏళ్లలోపు చిన్నారులేనని, వీరికి ఇన్సులిన్ ఇంజక్షన్లు ఇవ్వాల్సివుంటుందని అన్నారు. టైప్ 1 డయాబెటిస్‌తో ఉన్నవారు సంపూర్ణ జీవితాన్ని అనుభవించడం కోసం రోగ నియంత్రణ అత్యంత కీలకమని అన్నారు.

గ్లెన్‌గిల్స్ 'రన్ ఫర్ కిడ్నీ'



హైదరాబాద్: అంతర్జాతీయ మహిళాదినోత్సవం, వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా గ్లనేగ్లిస్ గ్లోబల్ హాస్పిటల్స్ కిడ్నీ వ్యాధులపై అవగాహన కల్పించేలా 5 కిలోమీటర్ల వాకథాన్‌ను నిర్వహించింది. హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా నుంచి ఈ వాక్ ప్రారంభంకాగా, దాదాపు 300 మంది పాల్గొన్నారు. ప్రజల్లో కిడ్నీ వ్యాధులపై మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా గ్లనేగ్లిస్ ట్రాన్స్‌ప్లాంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జీ శ్రీధర్ అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో సీకేడీ (క్రనిక్ కిడ్నీ డిసీజ్) పెరుగుతూ ఉందని, దీని కారణంగా అకాల మరణాలు సంభవిస్తున్నాయని ఆయన తెలిపారు.

మహిళల కోసం హ్యుందాయ్ ప్రచారం

న్యూఢిల్లీ: ఇండియాలో అత్యధికంగా వాహనాలను విక్రయిస్తున్న రెండో అతిపెద్ద సంస్థ హ్యుందాయ్, ఈ మహిళా దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియాలో వినూత్న ప్రచారాన్ని నిర్వహించింది. మహిళా కస్టమర్లకు పెద్దపీట వేస్తూ హ్యుందాయ్ అన్ని డీలర్‌షిప్ కేంద్రాల్లో, రీజనల్ ట్రైనింగ్ సెంటర్లలో వారి వాహనాలకు సంబంధించిన కనీస నిర్వహణ, చెక్ పాయింట్స్‌పై అవగాహన కల్పించినట్టు సంస్థ సేల్స్ అండ్ మార్కెటింగ్ విభాగం డైరెక్టర్ రాకేష్ శ్రీవాత్సవ వెల్లడించారు. లింగ సమానత్వానికి తమ సంస్థ పెద్ద పీట వేస్తుందని ఈ కార్యక్రమం నెలాఖరు వరకూ సాగుతుందని ఆయన తెలిపారు.

ఈ-వేబిల్‌ను సులభం చేసిన టాలీ

విశాఖపట్నం: ఏప్రిల్ 1 నుంచి ఈ వే బిల్లుల అమలు ప్రారంభమవుతుందని కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో, బిల్లుల జారీని సరళీకృతం, సులభతరం చేస్తూ టాలీ ఓ కొత్త సొల్యూషన్‌ను విడుదల చేసింది. ఈఆర్‌పీ 9 రిలీజ్ 6.4 ద్వారా ఈ-వేబిల్స్ జారీ సులభమవుతుందని ఇందుకోసం లేటెస్ట్ టాలీ సాఫ్ట్‌వేర్‌కు అప్‌డేట్ అయితే సరిపోతుందని పేర్కొంది. ఒకటి లేదా అంతకుమించి ఇన్‌వాయిస్‌ల జారీ, వ్యాపార నిర్వహణ తదితరాలను ఈ సొల్యూషన్ సులభం చేస్తుందని సంస్థ ఈడీ తేజాస్ గోయంకా వెల్లడించారు.

14న మరో స్మార్ట్ ఫోన్ విడుదల: షియోమీ

న్యూఢిల్లీ: చైనాకు చెందిన షియోమీ భారత మార్కెట్లో ఎక్స్ ప్రెస్ లా దూసుకుపోతోంది. దేశీయ స్మార్ట్ ఫోన్ మార్కెట్లో ఇన్నాళ్లూ శామ్ సంగ్ అగ్రస్థానంలో ఉండగా, షియోమీ ఇటీవలే దాన్ని కొల్లగొట్టింది. ఇటీవలి కాలంలో కంపెనీ రెడ్ మీ నోట్ 5, 5 ప్రోలను ఆవిష్కరించగా కొన్ని నెలల క్రితమే రెడ్ మీ 5ఏ మోడల్ ను కూడా ఆవిష్కరించింది. నెల వ్యవధిలోనే ఇప్పటి వరకు రెండు టీవీలను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ఇదే దూకుడుతో ఈ నెల 14న మరో స్మార్ట్ ఫోన్ ను విడుదల చేయబోతోంది. అది ఏంటన్నది కంపెనీ నుంచి అధికారికంగా ఇంకా ప్రకటన అయితే రాలేదు. కాకపోతే అది రెడ్ మీ 5 కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. రెడ్ మీ 4కు తదుపరి జనరేషన్ మోడల్ 5గా రానుంది. 4ఏ మోడల్ స్థానంలో 5ఏను తీసుకురాగా, రెడ్ మీ 4, 2017 మోడల్ కు సమాంతరంగా మరో స్మార్ట్ ఫోన్ ను ఇంకా విడుదల చేయలేదు. కనుక ఈ నెల 14న ఆవిష్కరించే మోడల్ అదేనని భావిస్తున్నారు. రెడ్ మీ 5 మోడల్ లో 5.7 అంగుళాల హెచ్ డీ డిస్ ప్లే, 1.8 గిగాహెర్జ్ ఆక్టాకోర్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 450 ప్రాసెసర్, ఆండ్రాయిడ్ నౌగత్ 7.1 వెర్షన్ ఓఎస్, ఎంఐయూఐ 9, 2జీబీ, 3జీబీ ర్యామ్, 16జీబీ, 32జీబీ వెర్షన్లతో ఈ మోడల్ ను కంపెనీ తీసుకొస్తున్నట్టు సమాచారం. ఇంకా 12 మెగా పిక్సల్స్ రియర్ కెమెరా, ఎల్ఈ డీ ఫ్లాష్, ముందు భాగంలో 5మెగా పిక్సల్స్ కెమెరా, 3300 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంటాయి.

భారత మార్కెట్లో బీఎండబ్ల్యూ కొత్త కారు



హైదరాబాద్: ఇండియన్ ఆటో ఇండస్ట్రీలో తమ సరికొత్త ఎక్స్6ఎక్స్ డ్రైవ్ 35ఐఎం కారును విడుదల చేసినట్టు బీఎండబ్ల్యూ వెల్లడించింది. 6 సిలిండర్ పెట్రోల్ ఇంజన్‌తో ఈ కారు లభిస్తుందని, దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లో ఇది అందుబాటులో ఉందని తెలిపింది. ప్రయాణికులకు అత్యుత్తమ డ్రైవింగ్ అనుభూతితో పాటు రక్షణలో ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తుందని ఆయన వెల్లడించారు. ఆరు ఎయిర్ బ్యాగ్‌లు, డైనమిక్ స్టెబిలిటీ కంట్రోల్, డైనమిక్ ట్రాక్షన్ కంట్రల్, బ్రేక్ కంట్రోల్, ఎలక్ట్రిక్ పార్కింగ్ బ్రక్ తదితర సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు.

టీవీఎస్ చైర్మన్ వేణు శ్రీనివాసన్ కుమార్తె వివాహం



చెన్నై: టీవీఎస్ మోటార్ కంపెనీ చైర్మన్ వేణు శ్రీనివాసన్, మల్లికా శ్రీనివాసన్ దంపతుల కుమార్తె డాక్టర్ లక్ష్మి వేణు వివాహం జోధ్‌పూర్‌లో ఘనంగా జరిగింది. పద్మ విభూషణ్, స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ ఎన్‌జీ రంగా మునిమనవడు, కమలేంద్ర గోగినేని కుమారుడు మహేష్‌తో లక్ష్మి వివాహం జరుగగా, దగ్గరి బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

20 శాతం పెరిగిన ప్రత్యక్ష పన్ను వసూళ్లు



న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2017-18 ఏప్రిల్ - ఫిబ్రవరి మధ్య ప్రత్యక్ష పన్నుల వసూళ్లు గణనీయంగా పెరిగాయి. ఈ 11 నెలల కాలంలో 19.5శాతం పెరిగి రూ. 7.44లక్షల కోట్లు ప్రత్యక్ష పన్నుల రూపంలో వసూలయ్యాయి. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. 2018 ఫిబ్రవరి వరకు ఉన్న ప్రత్యక్ష పన్నుల వసూళ్ల వివరాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ - ఫిబ్రవరి మధ్య రూ. 7.44లక్షల కోట్లు ప్రత్యక్ష పన్నుల రూపంలో వసూలయ్యాయి. 2016-17 ఏప్రిల్ - ఫిబ్రవరితో పోలిస్తే ఇది 19.5శాతం అధికం అని ఆర్థికశాఖ తెలిపింది. స్థూల వసూళ్లు(పన్ను రీఫండ్ చేయకముందు) 14.5శాతం పెరిగి రూ. 8.83లక్షల కోట్లుగా ఉన్నాయి. వీటిలో రూ. 1.39లక్షల కోట్లు పన్ను చెల్లింపుదారులకు రీఫండ్ చేశారు. కార్పొరేట్ పన్ను వసూళ్లు 19.7శాతం, వ్యక్తిగత ఆదాయవు పన్ను వసూళ్లు 18.6శాతం పెరిగాయి.

ట్రాఫిక్‌ను 10 నిమిషాలకు మించి ఆపవద్దు

చెన్నై : ఇక నుంచి వీఐపీలు వెళ్తున్నారంటూ ట్రాఫిక్‌ను గంటల తరబడి నిలిపివేయకూడదని మద్రాస్ హైకోర్టు ఆదేశించింది. ఆ సమయం ఐదు నుంచి పది నిమిషాలకు మించకూడదని ప్రధాన న్యాయమూర్తి ఇందిరా బెనర్జీతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. మద్రాసు హైకోర్టు న్యాయవాది ఎస్. దొరైస్వామి వేసిన పిల్ ఆధారంగా ఈ మార్గదర్శకాలను జారీ చేసింది. 'వీఐపీలు వెళుతున్నారంటూ ట్రాఫిక్‌ను ఐదు నుంచి పది నిమిషాల కంటే ఎక్కువ సేపు నిలిపివేయవద్దు. గవర్నర్, ముఖ్యమంత్రి, ప్రధాన న్యాయమూర్తి లేక ఇతరులు ఎవరి కోసమైనా ట్రాఫిక్‌ను అంత సేపు ఆపివేయకూడదు' అని పేర్కొంది. రాష్ట్రపతి, ప్రధాని పర్యటనలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. ఆ సమయంలో కూడా ప్రజలకు ఆ పర్యటనల గురించి సమాచారం ఇవ్వాలని వెల్లడించింది.

గత సంవత్సరం మార్చి 22న అనవసరంగా హైకోర్టు సమీపంలో ట్రాఫిక్‌ను నిలిపివేయడంతో డాక్టర్‌ను అనుకున్న సమయంలో కలవలేకపోయానని ఆరోపిస్తూ, దీనిపై నగర ట్రాఫిక్ పోలీసు అధికారిపై చర్యలు తీసుకోవాలని దొరైస్వామి అనే న్యాయవాది దాఖలు చేసిన పిల్‌లో కోరారు. ఆ సమయంలో ముఖ్యమంత్రి పర్యటన ఉండడం, అది ఆలస్యం కావడంతో ట్రాఫిక్ అంత సేపు ఆగిపోయిందని పిటిషనర్ వెల్లడించారు. దీనిపై ఎవరి మీదా చర్యలు తీసుకోవడం లేదు. సాధ్యమైనంత తొందరగా ప్రజలను ట్రాఫిక్ గండం నుంచి బయటపడేయాలని పిటిషనర్ అభిప్రాయం అని కోర్టు వెల్లడించింది. అయితే, రాష్ట్రపతి, ప్రధాని వంటి వ్యక్తులు పర్యటన సమయంలో మాత్రం దీనికి మినహాయింపు ఉందని కోర్టు తెలిపింది.



పరస్పర ప్రశంసలలో మర్మమేమిటి ?



● మంత్రి పదవులకు రాజీనామా చేస్తూ బాబు సర్కార్‌పై బీజేపీ మంత్రుల ప్రశంస ● అదే తీరులో బీజేపీ మంత్రులపై చంద్రబాబు ప్రశంస ● ఈ ప్రశంసల వెనక మతలబేమిటి ? ● కేంద్రం ఆదేశాలతో రాష్ట్ర బీజేపీ మంత్రులు రాజీనామా ● టీడీపీ అధిష్ఠానం ఆదేశాలతో టీడీపీ కేంద్ర మంత్రులు రాజీనామా

● మంత్రివర్గం నుంచి వైదొలిగిన బీజేపీ మంత్రులు బాబును పొగడటం ఎందుకు ?

● గతంలో బీజేపీ మంత్రి కామినేని టీడీపీలోకి వెళతారని ప్రచారం? తాజా పరిస్థితులు దేనికి సంకేతం ?



హైదరాబాద్,సూర్యబ్యూరో :కేంద్రం బడ్జెట్ పెట్టిన అనంతరం గత కొంత కాలంగా ఏపీలో రాజకీయాలు ఎడెక్కి బద్దలయ్యాయి. మార్చి5 నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభం అయ్యాకా ప్రత్యేక హోదా కోసం టీడీపీ ఎంపీలు ధర్నాలు, నిరసనలు వరుసగా మూడురోజులు కొనసాగాయి. ప్రత్యేక హోదా ఇస్తారా లేదా కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలని టీడీపీ నేతలు, పాటు ప్రతిపక్ష పార్టీలు సైతం ప్రశ్నించారు. ఈనేపథ్యంలో కేంద్ర ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చేదిలేదు అని ప్రకటన చేసింది. దీంతో టీడీపీప్రభుత్వం ఎమ్మెల్యేలు,మంత్రులతో సమావేశం ఏర్పాటు చేసిన చంద్రబాబుకు బీజేపీ నుంచి విడిపోయే విషయంలో 90శాతం మద్దతు రావడంతో కేంద్ర ప్రభుత్వం నుండి బయటకు రావడానికి నిర్ణయం తీసుకున్నారు. అదే రీతిలో రాష్ట్ర కేబీనేట్ నుంచి బయటకు రావాలని బీజేపీ జాతీయ నాయకత్వం తన మంత్రులు కామినేని శ్రీనివాస్, మాణిక్యాల రావులకు ఆదేశాలు రావడంతో వారు గురువారం ఆ మంత్రులు హుటా హుటినా సీఎం కార్యాలయంకు వెళ్లి రెండు నిమిషాలో రాజీనామా లేఖలు ఇచ్చి బయటకు వచ్చారు. అనంతరం అసెంబ్లీ హాలో మంత్రి కామినేని మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు గొప్ప సీఎం ఆయన లాగా కష్టపడి పనిచేసే సీఎంను ఇంకా చూడలేను అంటూ ప్రసంసలు కురిపించారు. అంతే కాకుండా ఈరోజు మంత్రి పదవిలో ఉండడానికి కారణం వెంకయ్యానాయుడు ,సీఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడి మంత్రి పదవి ఇచ్చాడు అన్నారు. పార్టీలను ప్రకన పెట్టి వ్యక్తిగతంగా తను గురించి చెప్పమంటే శ్రీనివాస్ అజాత శత్రువు అన్నారని తెలిపారు. ఈవిధంగా సీఎం చంద్రబాబు నాయుడుని పొగడంలో అంతర్యేమిటి అన్న సందేహాలు రాజకీయ వర్గాల నుంచి వ్యక్తమవుతోంది. గతంలో కూడా కామినేని శ్రీనివాస్ టీడీపీలోకి వెళ్లతాడని ప్రచారం జరిగింది. ఏపీకి కేంద్రం ప్రత్యేక హోదా ఇవ్వం అని చెప్పడంతో ఇక తమ భవిష్యత్ ఏమిటి? అనే ఆలోచనాలలో ఏపీ కమలం నేతలు పడినట్లు తెసుస్తుంది. ఏపీలో ఎప్పుడూ బీజేపీ ఒంటరిగా నిలబడి గెలిచిన సందర్భాలు లేవు. గతంలో కూడా టీడీపీతో పొత్తుతోనే బీజేపీ ఏపీ అసెంబ్లీలో అడుగుపెట్టగలిగింది. అదేవిధంగా ఆలోచిస్తే 2019 ఎన్నికల్లో బీజేపీ పరిస్థితి గడు కాలంగా మారుతందని ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో బీజేపీని వీడి నిన్నటి వరకు మంత్రిగా ఉన్న కామినేని శ్రీనివాస్ టీడీపీలో చేరుతారని ప్రచారం జరిగింది. తాజాగా మంత్రి పదవికి రాజీనామా చేసిన కామినేని శ్రీనివాస్, మంత్రి మాణిక్యాలరావు కూడా టీడీపీ సర్కార్‌కు అనుకులంగా మాట్లాడారు. ఇక్కడ మంత్రులు రాజీనామాలులను కూడా స్పీకర్ ఆమోదించారు. కేంద్రంలో కూడా రాజీనామాలు ఆమోదం అయ్యాయి. రాష్ట్ర బీజేపీ నాయకులు విష్ణుకుమార్ రాజు,సీఎం అనుకూలంగా మాట్లాడుతున్నారు. మేం కూడా ఆంధ్రవాళ్లం ప్రత్యేక హోదా కావాలి అంటు తన భార్యప్రశ్నించిందని, హోదాకు బదులు ప్రత్యేక ప్యాకేజీ కేంద్రం ఇస్తుందని తెలిపారు. ఎందుకంటే రాబోయే ఎన్నికల్లో ప్రత్యేక హోదా కేంద్రం ఇవ్వను చెప్పడంతో ప్రజలకు ఏం చెప్పాలి, టీడీపీతో కూడా పొత్తు పోవడంతో రాజకీయ భవిష్యత్‌గురించి ఆలోచనాలో పడ్డినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో తమ రాజకీయ భవిష్యత్తు కోసమే మంత్రి పదవులకు రాజీనామా చేశాక కామినేని శ్రీనివాస్, మాణిక్యాలరావు ప్రసంశలు కురిపించారా...? సమీపభవిష్యత్తులో బీజేపీకి చెందిన నేతలు టీడీపీ వైపు చూస్తారా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

'అశోక్ సేవలు అమోఘం'



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించ లేమని, అన్నింటికీ సిద్ధంగా ఉండాల్సి వస్తుం దని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, ముఇన్సపల్ శాఖ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఉదయం లేవగానే పత్రికల్లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతి రాజు రాజీనామా వార్త చూసి తాను ఖంగుతి న్నానని కేటీఆర్ తెలిపారు. పౌర విమానయాన శాఖ మంత్రిగా ఆయన అందిం చిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. హైదరాబాద్ బేగంపేటలో వింగ్స్ ఇండియా సదస్సుకు ముఖ్య అతిథిగా రావా ల్సిన అశోక్ గజపతి రాజు... ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిణామాల నేపథ్యంలో రాలేకపోవడంతో తాను ముఖ్య అతిథిగా వ్యవహరించాల్సి వచ్చిందని తెలిపారు. దేశంలో 70 ఏళ్లలో 70 విమానాశ్రయాలు ఉంటే అశోక్ గజపతి రాజు సారథ్యంలో గడిచిన మూడేళ్లలో 50 నుంచి 60కిపైగా విమానాశ్రయాలు కొత్తగా ఏర్పాటయ్యాయని పేర్కొన్నారు. భారత వైమానిక రంగం ఇలాగే వృద్ధి చెందాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

ఇక కేంద్రంతో ఏమివేగుతాం అందుకే బయటకు వచ్చాం



న్యూఢిల్లీ,సూర్యబ్యూరో: కేంద్రంపై తమ పోరాటం కొనసాగుతుందని టీడీపీ ఎంపీలు స్పష్టం చేశారు. గురువారం పార్లమెంట్ గాంధీ విగ్రహం దగ్గర ఎంపీలు నిరసన తెలిపారు. సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. టీడీపీ ఎంపీ శివ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఏపీకి రాజధాని లేదని, సరైన విద్యా సంస్థలు లేవని, ఆస్పత్రులు లేవని, పరిశ్రమలు లేవని, పోలవరం, రైల్వే డివిజన్ ఏమీ లేవని అన్నారు. కట్టుబట్టలతో పంపారని, ఏపీకి అన్నివిధాల సాయం చేస్తామని చెప్పిన కేంద్రం చివరికి ఏమీ ఇవ్వకుండా మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక వాళ్లతే ఏమేగుతాం అందుకే బయటకు వచ్చేశామని శివ ప్రసాద్ అన్నారు. ఏపీలో నెలకొన్న పరిస్థితులకు బీజేపీయే కారణమని కొణకళ్ల నారాయణ అన్నారు. కేంద్రం సకాలంలో రాష్ట్ర సమస్యలు పరిష్కరించి ఉంటే తాము మిత్రపక్షంగానే ఉండేవాళ్లమని, పార్లమెంట్‌లో నిరసన తెలియజేసే అవసరమే ఉండేదికాదని ఆయన అన్నారు. తమ సమస్యల కోసం నిరసనలు తెలుపుతూ మిత్రపక్షంగా కొనసాగేలేం కాబట్టి మంత్రి వర్గం నుంచి తప్పుకోవడం జరిగిందని కొణకళ్ల అన్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే టీడీపీ ఎంపీలు కేశినేని నాని, గల్లా జయదేవ్ తదితరులు మాట్లాడారు

కేంద్రంలో మహిళలకు పెద్దపీట



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాజకీ య పార్టీల్లో మహిళలకు మూడో వంతు అవకాశాలు కల్పిస్తూ.. .వారిని రాజకీయంగా అభివృద్ధి చెందేలా చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ స్పష్టం చేశారు. గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడారు. కేంద్రంలో రక్షణ శాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్, విదేశాంగ శాఖ మంత్రిగా సుష్మా స్వరాజ్, లోక్‌సభ స్పీకర్‌గా సుమిత్రా మహాజన్, హర్ సిమ్రాన్ కౌర్ బాదల్ వంటి పలువురు మహిళలకు కేబినెట్‌లో అవకాశం కల్పించిన ఘనత కేవలం మోదీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఓవైపు కేంద్రంలో మోదీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ పాలనలో వారిని భాగాస్వామ్యం చేస్తుంటే.. అందుకు భిన్నంగా తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా విరుద్ధమైన పాలన కొనసాగుతోందని లక్ష్మణ్ విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా వ్యతిరేక ప్రభుత్వమా..? అని ప్రశ్నించారు. ఒక్క మహిళ కూడా రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి మహిళల పట్ల గౌరవం, చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వానికి మహిళల పట్ల ఎందుకింత చిన్నచూపు ఉందో ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కనీసం తెలంగాణలో మహిళా కమిషన్‌లో కూడా తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళలకు ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమని డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు.

మొదటి పేజీ తరువాయి

చరిత్రహీనుడు చంద్రబాబు



అవిశ్వాసం పెట్టాలని నిర్ణయించుకుంది చంద్రబాబుకు గడువు ఇచ్చేందుకని స్పష్టం చేశారు. ప్రత్యేక హోదాపై బుధవారం సాయంత్రం అరుణ్ జైట్లీ ప్రకటనపై చంద్రబాబు స్పందన నేపథ్యంలో గురువారంనాడు ప్రజాసంకల్ప యాత్రలో ఉన్న వై.ఎస్.జగన్ ప్రకాశం జిల్లా సంతరావురులో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. "జరిగిన పరిణామాలన్నింటిని గమనిస్తే అరుణ్‌జైట్లీ ప్రకటన కొత్తదేం కాదు. సెప్టెంబర్ 8, 2016లో కూడా ఆయన ఇవే మాటలు మాట్లాడారు, అప్పుడు అర్ధరాత్రి జైట్లీ ఇవే మాటలు చెబితే చంద్రబాబు స్వాగతించారు. జైట్లీకి, వెంకయ్యకు శాలువాలు కప్పారు. అసెంబ్లీలో పొగడ్తల వర్షం కురిపిస్తూ తీర్మానాలు చేశారు. ప్రత్యేక హోదా ముగిసిన ఘట్టం, దానితో ఏ మేలు జరుగుతుందని, ఎన్నికల ముందు మాత్రం ప్రత్యేక హోదా సంజీవిని అనడం చంద్రబాబుకే చెల్లింది. ఇదంతా గతం. ఇప్పుడు కొత్తగా ఆయన మళ్లీ స్టాండ్ మార్చారు, గతంలో అన్న మాటలే ఇప్పుడు జైట్లీ అంటే అవేదో నేడు చంద్రబాబు కొత్తగా మాట్లాడిన మాటల మాదిరిగా, తానేదో కొత్త నిర్ణయం తీసుకున్నట్లు చంద్రబాబు యూటర్న్ తీసుకొని తన మంత్రులను కేంద్ర కేబినెట్ మంత్రి వర్గం నుంచి ఉపసంహరించుకున్నట్లు చెబుతున్నారు. ఇది ముమ్మాటికి ప్రజల విజయం. ప్రజల దగ్గర నుంచి ఒత్తిడి, మరో ఏడాదిలో ఎన్నికలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజీనామాలు చేస్తామని, అవిశ్వాస తీర్మానంవంటి అంశాల నేపథ్యంలో చంద్రబాబు దిగొచ్చారు. ప్రజల విజయంతోనే చంద్రబాబు యూటర్న్ తీసుకున్నారు. స్వాతంత్ర్య పోరాటం చివరి దశ వచ్చే నాటికి మేమే భారత్‌కు స్వాతంత్ర్యం ఇచ్చేందుకు పోరాటం చేశాం అని బ్రిటీషు వాళ్లు అన్నట్లుగా ఇప్పుడు చంద్రబాబు వ్యవహారం ఉంది. మొత్తానికి చంద్రబాబు తలఒగ్గాడు, ఒగ్గినందుకు సంతోషం. అయితే, రాజీనామాలు చేయాలనుకున్న చంద్రబాబు అంతకుముందే ఢిల్లీ వాళ్లతో ఎందుకు ఫోన్‌లో మాట్లాడినట్లు చెబుతున్నారు. ఇంకా ఆయన ఎన్డీయే కన్వీనర్‌గా కొనసాగుతున్నారు. రాజకీయాల్లో చిత్తశుద్ధి, విశ్వసనీయత, విలువలు, నిజాయితీ చాలా ముఖ్యం. బాబుకు ఇవేవి లేవు, అందుకే పూటకో మాట రోజుకో పాట పాడుతున్నారు. ఏం చేసినా పడి ఉంటారులే అన్న చంద్రబాబు ఆలోచనకు చరమగీతం పాడే రోజు త్వరలోనే వస్తుంది. చంద్రబాబుకు ఒకటే చెబుతున్నా మేం మార్చి 21న అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం, ఆ డేట్ ఎందుకు నిర్ణయించామంటే మీకు సమయం ఇవ్వడం కోసం, రాష్ట్రంలోని 25మంది ఎంపీలు అవిశ్వాసం పెడితే కేంద్రానికి ఒక మెస్సేజ్ పోతుంది. 21వ తేదీకంటే ముందే అవిశ్వాసం పెట్టమంటే పెట్టేందుకు నేను సిద్ధం, ముందుకు జరపాలన్నా జరుపుతా లేదా మీరు అవిశ్వాసం పెడతామన్నా మద్దతు ఇస్తా. పార్లమెంటు చివరి రోజున అవసరం అయితే, అంతా రాజీనామాలు చేద్దాం, దేశం మొత్తం చూస్తుంది. పెద్ద చర్చ జరుగుతుంది. అప్పుడు కేంద్రంపై ఒత్తిడి పెరిగి ఏం చేయాలో అది జరుగుతుంది.

14వ ఆర్థిక సంఘంపై :14 ఆర్థిక సంఘం అని అరుణ్ జైట్లీ పదేపదే చెబుతున్నారు. ఇది నిజంగా ఆశ్చర్యం, ఇవే మాటలు ఆయన చెబితే, ఆనాడే నేను ప్రెస్ మీట్ పెట్టాను, బంద్‌కు కాల్ కూడా ఇచ్చాను, అసెంబ్లీలో కూడా ఈ ప్రస్తావన చేశాను. 14వ ఆర్థిక సంఘం సభ్యుడు అభిజిత్ సింఘ్ రాత పూర్వకంగా చాలా స్పష్టంగా రాశారు. ప్రత్యేక హోదా రద్దు చేసేందుకు కాదని అయినా .. 14వ ఆర్థిక సంఘం అపాయింట్ చేసింది కాంగ్రెస్ పార్టీ వైవీ రెడ్డి నేతృత్వంలో 2013లోనే చేస్తే 2015 అమల్లోకి వచ్చింది. అసలు 14వ ఆర్థిక సంఘానికి ప్రత్యేక హోదాకు సంబంధం ఏమిటి, ఈ ఆర్థిక సంఘం అమల్లోకి రాకముందే 2014 మార్చి 2నే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కేబినెట్ తీర్మానం చేసింది. ప్రత్యేక హోదా ఇవ్వాలని అందులో స్పష్టంగా చెప్పింది. ప్రణాళిక సంఘానికి అమలుకోసం కూడా పంపించింది. ప్రణాళిక సంఘం కూడా 2014 డిసెంబర్ 31 వరకు ఉంది. జనవరి 1, 2015 నీతి ఆయోగ్ వచ్చింది. మోదీ పీఎం అయిన తర్వాత ఏడు నెలలపాటు ప్లానింగ్ కమిషన్ బతి కే ఉంది. ఏడు నెలలపాటు ఫైల్ కదలకుండా అక్కడే పడి ఉంటే ఎందుకు చంద్రబాబు పట్టించుకోలేదు. 14వ ఆర్థిక సంఘం రాకముందే జరిగిపోయిన నిర్ణయాన్ని ఎందుకు అమలు చేయరు. ఇవన్నీ చంద్రబాబుకు తెలియనివి కావు.

ఇలా రెండేళ్లకు ముందే చేయాల్సింది


చంద్రబాబు మాటలు చూస్తుంటే నిజంగా ఆయన ముఖ్యమంత్రేనా అనిపిస్తుంది, ఇలాంటి మాటలు చెప్పొచ్చా రెండేళ్లకు ముందే చంద్రబాబు ఇప్పుడు చేసిన పని చేసి ఉంటే ఎప్పుడో ప్రత్యేక హోదా వచ్చేది. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని చంద్రబాబు ఇలా చేశారు. నాడు ఉన్న పార్టీలంతా సమన్యాయం చేసి విడగొట్టండి అంటే అసలు రాష్ట్రాన్ని విడగొట్టొద్దని చెప్పిన ఏకైక పార్టీ మాదే(వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ). చరిత్ర హీనుడిగా చంద్రబాబు మిగిలిపోకుండా ఉండాలంటే మేం 21న పెట్టే అవిశ్వాసానికి మద్దతివ్వాలి, లేదా మీరు అవిశ్వా సం పెట్టినా నేను మద్దతిస్తాను, ప్రజాస్వామ్యంలో నాకు వీలయినంత మేరకు పోరాటం చేస్తాను. నేను విలువలను రాజకీయాల్లో బలంగా నమ్ముతాను.

థర్డ్ ఫ్రంట్‌పై :ప్రత్యేక హోదా ఎవరు ఇస్తే వారికి కచ్చితంగా మద్దతు ఇస్తాం. బీజేపీ హోదా ఇవ్వకుంటే వారికి మద్దతు ఇవ్వం. కాంగ్రెస్ వాళ్లు ప్రధాని అయ్యే అవకాశం లేనట్లు కనిపిస్తోంది. మున్ముందు పరిస్థితులు ఎలా మారుతాయో చూద్దాం. అందుకే ఏపీ ప్రజలకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాం, 25కు 25మంది ఎంపీలను వైసీపీకి ఇవ్వండి, మీరో మరోసారి ఎవ్వరినీ నమ్మొద్దు, ఎవరు హోదాకు మద్దతిస్తే వారికి సపోర్ట్ చేస్తాం, హోదాపై సంతకం చేశాకే మద్దతు ప్రకటిస్తాం.

రాష్ట్రంలో ఒంటరి పోరేనా?: ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రంలో ఒంటిరగా పోరాటం చేస్తామా అనే విషయంపై ఎలాంటి వ్యాఖ్యలు చేసినా సరికాదు. వచ్చే ఏడాది ఈ అంశంపై చూద్దాం.

గోబెల్స్ సిద్ధాంతాలు నమ్మే చంద్రబాబు: గోబెల్స్ సిద్ధాంతాలు గట్టిగా నమ్మిన వ్యక్తి చంద్రబాబు నాయుడు. ఒకే అబద్ధాన్ని పలుమార్లు చెప్పించడమే గోబెల్ సిద్ధాంతం. చంద్రబాబు అదే చేస్తున్నారు. నాలుగేళ్ల నుంచి రాష్ట్రంలో జరగని అవినీతి ఉందా, దేశంలో ఎక్కడా లేని అవినితి రాష్ట్రంలో ఉంది. కాంట్రాక్టర్లు, ఇసుక, మట్టి, కరెంట్, భూములు ఇలా ఏది వదలకుండా అవినీతి జరుగుతోంది. అడ్డగోలుగా అవినీతి చేస్తూ మేనేజ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి అడ్డగోలుగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కొనుగోలుకోసం నల్లధనం కోట్లలో ఇస్తూ ఆడియో, వీడియో టేపుల్లో దొరికిపోయారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి దొరికితే వెంటనే జైలుకు పంపిస్తారు. కానీ, ముఖ్యమంత్రిగా ఉండి దొరికిపోయినా బాధ్యతా యుతంగా ఆయన ఏమీ చేయరు.

అటు ఇటు రాజీనామాల ఆమోదం



ఆమోదించింది. దీంతో అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోని రాజీనామాలకు ఆమోదం పడటంతో, కేంద్ర, రాష్ట్రాలలో భాగస్వాములుగా ఉన్న టీడీపీ, బీజేపీల విషయంలో ఏ జరుగుతుందా అన్న ఉత్కంఠంకు తెరపడినట్లు అయింది.


కట్టువుగానే వెళ్లే యోచనలో కేంద్రం...?

ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో 2014 ఎన్నికల సమయంలో మామీ ఇచ్చిన కేంద్రం ఆపై 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ఇవ్వలేమని, ఏపీకి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీయేనని ప్రకటించింది. కానీ ఏపీకి ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు రాజ్యసభలో ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రవేశపెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ అంశాన్ని ఆయన సెంటిమెంటుగా మార్చారు. టీడీపీ సర్కార్‌ను ఎందుర్కొనేందుకు ఏపీలో ప్రస్తుతం ఏపీకి ప్రత్యక హోదా అంశమే కీలక అస్త్రంగా మారడంతో దీనిచుట్టే రాజకీయాలు సాగుతున్నాయి. ఈ కారణంతోనే పార్లమెంటు ఉభయసభలలోనూ ఆందోళనలు కొనసాగుతున్నాయి. కానీ కేంద్రంలోని నరేంద్రమోడీ నేతృత్వంలోని సర్కార్ ఈ అంశాన్ని ఏ మాత్రం పట్టించుకోవడంలేదని, వాటిని తేలికగానే తీసుకొంటోందని చెప్పడానికి తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ హోదా లేదు అని మరోమరు స్పష్టంచేయడమేనని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. కేంద్రం నుంచి టీడీపీ బయటకు వచ్చేందుకు నిర్ణయం తీసుకొన్నా మోడీ సర్కార్‌లో ఎలాంటి మార్పు రాకపోగా టీడీపీ మంత్రుల రాజీనామాలను ఆమోదించి ఏపీకి ప్రత్యేక హోదా అంశాన్ని కమలం సర్కార్ తేలికగా తీసుకొంటోందన్న ప్రచారం ఊపందుకొంది. ఈ విషయాన్ని టీడీపీ వర్గాలు సైతం ధృవీకరిస్తున్నాయి. ఏదీ జరిగినా దూకుడుగానే ఉండాలని బీజేపీ సర్కార్ యోచిస్తున్నట్లు సమాచారం.

ఎన్డీయేనుంచి టీడీపీ బయటకు వచ్చేనా...కొనసాగేనా....?

తమ కేంద్ర మంత్రుల చేత వారి పదవులకు రాజీనామా చేయించిన టీడీపీ నాయకత్వం ఎన్డీయేలో భాగస్వామిగా ఉన్న తను బయటకు వస్తున్నట్లు లేదా అన్నది మాత్రం తేల్చిచెప్పలేదు. తమ మంత్రులు రాజీనామాలు చేసిన వెంటనే మోదీ సర్కార్ ఆమోదించడం వంటి పరిణామాలను చూస్తే టీడీపీని కమలం తేలికగా తీసుకొన్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్డీయే నుంచి టీడీపీ బయటకు వస్తుందా లేదా అన్నది ప్రస్తుతం రాజకీయంగా చర్చాంశనీయమైంది.

ఇక వెనక్కి తగ్గలేము




భారత పౌరులకు మాత్రమే దేశానికి సేవ చేసే అవకాశం వస్తుంది. మా పార్టీ ఆ అవకాశాన్ని మాకు కల్పించి ఈ ప్రభుత్వంలో పని చేసేలా చేసింది. మళ్లీ మా పార్టీ ఆదేశం మేరకు మంత్రి పదవులకు రాజీనామా చేశాం. అయితే, ఇప్పటికీ ఎన్డీయేలోనే కొనసాగుతున్నాం. సమస్య అందరికీ తెలుసు. విభజన సమయంలో పలు హామీలను ఇచ్చారు. వాటిని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ డిమాండ్ చేస్తోంది' అని అశోక్ గజపతిరాజు చెప్పారు. విభజన హామీలు ఆయా ప్రభుత్వ శాఖల పరిధిలో ఉన్నాయని సుజనా చౌదరి అన్నారు. విభజన హామీల అమలులో జాప్యం జరిగినందువల్లే రాజీనామా చేసినట్టు చెప్పారు. పార్టీ అధినేత నిర్ణయానికి కట్టుబడి తామీ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. ఈ రాజీనామాలతో తమకు మరింత స్వేచ్ఛ వచ్చినట్టయిందని తెలిపారు. ఏపీకి తన వంతు సాయం చేస్తానని ప్రధాని చెప్పారని వెల్లడించారు. మంత్రి పదవులకు రాజీనామా చేసినందున ఎంపీలుగా పార్లమెంట్‌లో స్వతంత్రంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. జాతీయ పార్టీలు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదన్నారు. రాష్ట్రం విషయంలో రెండు జాతీయ పార్టీలూ దొందూ దొందూలాగే వ్యవహరించాయన్నారు. ఒక జాతీయ పార్టీ నమ్మక ద్రోహం చేసిందని, మరో జాతీయ పార్టీ మోసం చేసిందని సుజనా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాకాంక్షలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో రాజీనామా తప్ప తమకు వేరే మార్గం కనబడలేదన్నారు. 2016 సెప్టెంబర్ 8న ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించారో దాన్ని సరిగ్గా అమలు చేయలేదు కాబట్టే నేడీ ఈ పరిస్థితి వచ్చిందని తెలిపారు. చట్టంలో ఉన్నది చేయడానికి ఎవరి దయా దాక్షిణ్యాలు అవసరం లేదని, మిత్ర పక్షంగా ఉన్నా, లేకపోయినా అమలు చేయాల్సిందేనని సుజనా అన్నారు. హామీలు నెరవేరే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టంచేశారు. తమ పార్టీ నాయకుడితో చర్చించి.. ఆయనేం చెబితే అదే చేస్తామని సుజనా స్పష్టంచేశారు.

రాజీనామా లేఖలో ఏం పేర్కొన్నారంటే..

పార్టీ అధిష్ఠానం ఆదేశానికి అనుగుణంగా కేంద్ర మంత్రి పదవులకు అశోక్‌గజపతి రాజు, సుజనా చౌదరి రాజీనామా చేశారు. గురువారం సాయంత్రం 6 గంటలకు ప్రధాని నరేంద్ర మోడీని ఆయన నివాసంలో కలిసి తమ రాజీనామా పత్రాలు సమర్పించారు. తమ రాజీనామాలు చేసేందుకు దారి తీసిన పరిస్థితులను వారు ప్రధానికి వివరించారు. 'మీ నాయకత్వంలో మంత్రిగా అవకాశం లభించినందుకు ధన్యవాదాలు. మూడేళ్ల నాలుగు నెలల పాటు మంత్రిగా పని చేయడం నాకెంతో సంతృప్తిని ఇచ్చింది. పార్టీ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజీనామాను సమర్పిస్తున్నా' అని సుజనా తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. అలాగే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్టు అశోక్‌గజపతి రాజు లేఖలో పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల సంక్షేమం



నుంచి విశ్వాసం, నిరాదరణ నుంచి అభివద్ధి దిశగా రాష్ట్రం పయనం సాగిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పటి నుంచి నవ్యాంధ్రలో ఆర్థిక పరిస్థితి అంతంతమ్రాంగానే ఉందని, ఇప్పుడిక కేంద్రం నుంచి బయటకు వచ్చిన తరువాత మరింత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందేమోనని ఆర్థికమంత్రి యనమల రామకష్ణుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన నిధులను కేంద్రం ఇవ్వకుంటే పోరాడి తెచ్చుకుంటామని చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేయనందువల్లే ఈ పరిస్థితి వచ్చిందని అభిప్రాయపడ్డ యనమల, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నిధులను నిలిపివేస్తుందని తాను భావించడం లేదని అన్నారు. ఏపీకి ఇచ్చే సాధారణ నిధులను ఆపితే, అది ఫెడరల్ స్ఫూర్తికే విరుద్ధమవుతుందని, అప్పుడు ప్రజా పోరాటాలు తప్పవని కేంద్రాన్ని యనమల హెచ్చరించారు. సమీప భవిష్యత్తులో పన్ను వసూళ్లను పటిష్ఠపరిచి, మరిన్ని నిధులను సమీకరించే విషయమై దష్టిని సారిస్తామని వెల్లడించిన ఆయన, ఇప్పటికీ రెవెన్యూ లోటును కేంద్రం పూర్తి స్థాయిలో భర్తీ చేయలేదని ఆరోపించారు. బడ్జెట్ ప్రతిపాదనలపై రెవెన్యూ లోటు ప్రభావం అధికంగానే ఉన్నా, సమస్యను అధిగమించే ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పారు. కేంద్ర మంత్రివర్గం నుంచి తప్పుకోవాలన్న నిర్ణయాన్ని గుర్తు చేసిన ఆయన, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఆ నిర్ణయం చూపే ప్రభావం ఏంటన్నది కాలమే నిర్ణయిస్తుందని తెలిపారు.



భారత మహిళా శిరోమణి అవార్డు స్వీకరించిన కోదాడ మునిసిపల్ చైర్ పర్సన్ అనిత నాగరాజు

కోదాడ, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా మదర్‌థెరిస్సా పౌండేషన్ ఆధ్వర్యంలో రాజకీయ ,సామాజిక సేవా రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన ప్రముఖ మహిల లకు భారత మహిళా శిరోమణి అవార్డు ల ఎంపిక లో విద్యా వంతురాలు, సామాజిక సేవ తత్పరత కలిగిన మహిళా నాయకురాలు కోదాడ మునిసిపల్ ఛైర్మన్ అనిత నాగరాజు కు ఎంపిక చేసారు.కాగా బుధవారం రాష్ట్ర రాజధాని లోని పబ్లిక్ క్లబ్ లో నిర్వహించిన ప్రధానోత్సవంలో శాసన సభ స్పీకర్ మధుసూధనా చారి చేతుల మీదు గా ఆమే ఈ అవార్డు ను అందుకున్నారు.ఈ సంధర్భంగా అనిత నాగరాజు మాట్లాడుతు మహిళా సాధికారత కోసం కృషి చేస్తానన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలన్నారు.మహిళా చైతన్యం కోసం కృషి చేస్తానన్నారు.మహిళల కు రాజ్యధికారం ఇవ్వాలన్నారు.కాగ ఈ అవార్డు కు ఛైర్మన్ అనిత నాగరాజు ఎంపిక పట్ల కోదాడ మునిసిపాలక వర్గం, టిఆర్ఎస్ నాయకులు , మహిళా సంఘాల ప్రతినిధులు అబినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ విప్ పాతూరి సుధాకర్ రెడ్డి,హకోర్టు న్యావాది వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ టీడీపీ వ్యవస్థాపకు రాలు లక్ష్మీ పార్వతి ,ఎంబిసి సూర్యాపేట జిల్లా అధ్యక్షడు వంటిపులి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం డిసిసిబిపై సెక్షన్ 51 విచారణ

• నిధుల దుర్వినియోగంపై అభియోగాలు • రైతుల సొమ్ము తరలింపు నేరమేనంటున్న న్యాయనిపుణులు • చట్ట ప్రకారం నడుచుకోవాల్సిందేనని స్పష్టికరణ • రైతుల పేరుతో ట్రస్టు ఏర్పాటు పై అభ్యంతరాలు • పెనుబల్లి సొసైటిలోనూ అవకతవకలు జరిగాయని ఆరోపణలు



(ఖమ్మం-సూర్యబ్యూరో): ఖమ్మంజిల్లా కేంద్ర సహకార బ్యాంకుపై సెక్షన్ 51 విచారణకు సహకార సంఘాల రాష్ట్రా రిజిస్టార్ నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది.ఆర్సి నెం4438\2017\c2 date d1feb\2018 ద్వారా ఆదేశాలు అందాయి. విచారణ అధికారిగా కోపరేటివ్ అడిషనల్ రిజిస్టార్ సుమిత్రాను నియమించారు. విచారణలో మూడు లేదా ఐదు సంవత్సరాల బ్యాంకు కార్యకలపాలపై విచారణ జరిపే ఆవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ప్రాధమిక విచారనలో తెలిన విషయాలు వాస్తవమా? కాదా? అనేది ఇందులో నిర్ధారిస్తారు. ఇప్పటికే ఖమ్మం జిల్లా కేంద్రసహకార బ్యాంకు నిధుల దుర్వియోగానికి పాల్పడిందని ఎపెక్స్ బ్యాంక్‌తో పాటు నాబార్డు, ఆర్‌బిఐ, కోపరేటివ్ రిజిస్టార్ ప్రాధమిక నిర్ధారణకు వచ్చి ఉన్నారు. చట్టంలో రైతుల వద్ద నుంచి డబ్బులు వసూల్ చేసి వాటిని ట్రస్టుకు బదాలాయించి రైతుల పేరుతో ఆస్పత్రి ఏర్పాటు చేశారు. పేరు రైతులదే అయినా దీనికి ఒక ట్రస్టు అని నామ కరణం చేశారు. ఏ వ్యాపారమైన లాభపేక్ష చేయకుండా ఏవరు చేయరనేది నగ్న సత్యం . కాని రైతుల పేరుతో ఏర్పాటు చేసిన ఈ ఆస్పత్రిలో ఏలాంటి లాబాపేక్ష ఉండదని ట్రస్టు సభ్యులు చెబుతున్నారు. అయినా ఇది నిదుల దుర్వినియోగం కిందకు వస్తుందని ఈ చట్టాల్లో తల పండిన పెద్దలు నెత్తి నోరు మొత్తుకున్నా చైర్మనాగా ఉన్న మువ్వా విజయబాబు వినిపించుకోలేదనే విమర్శలు వస్తున్నాయి.లక్షా 60 వేల మంది రైతుల ఖాతాల నుంచి నేరుగా ట్రుస్టుకు సుమారు 8కోట్ల 50 లక్షల రూపాయాలు జమ అయ్యాయి. ఇలా రైతుల నుంచి జమ చేసుకోవటాన్ని కోఅపరేటివ్ చట్టం ఒప్పకోదు. ఇదే విషయాన్ని కోఅపరేటివ్ రిజిస్ట్రార్ స్పష్టంచేశారు. ఒక వేళ రైతు సహకార సంఘాల నుంచి వసూల్ చేసిన నేరుగా ట్రస్టుకు జమచేయటం నేరమేనంటున్నారు. నిధులను ఆయా సోసైటీల పేరుతో డిడి రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. పైగా కేంద్ర సహకార బ్యాంకు సిఇఓ సర్క్యులర్ జారీచేయటం నిబంధలను విరుద్ధం . సర్క్యులర్ జారీచేసినట్లుగా చెబుతున్నారు. అంతే కాదు. ఆ ఆస్పత్రికి కావల్సిన వాహనాల కొనుగొలుకు వాటా ధనం లేకుండానే మొత్తం నిధులు మంజూరు చేయటం మరో నేరం. అయినా రైతుల పేరుతో ఏమి చేసినా చెల్లుతుందనే నమ్మకం, ధైరర్య కాబోలు పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం జరిగాయి. ఫలితంగా ఖమ్మం జిల్లా కేంద్రసహకార బ్యాంక్ పాలక మండలిని రద్దుచేయాలని రిజిస్టార్ సిఫారుస్సు చేశారు. అయినప్పటికి రాజకీయ వత్తుడులతో దాన్ని రద్దుచేయకుండా నిలుపు దల చేయించుకోవటమే కాకుండా తిరిగి పాలక మండలికి కొనసాగించేలా ఉత్తర్వులు రావటంపై పలు అనుమానాలు ఉన్నాయి. తప్పులు జరిగాయని , పాలక మండలిని రద్దుచేయాల్సిందేనని కోఅపరేటివ్ రిజిస్టార్ వీరబ్రహ్మయ్య స్పష్టంగా రాసినప్పటికి వాటిని ఖాతర్‌చేస్తు పొడిగింపు ఉత్తర్వులు రావటంపై అధికారులు సైతం విస్తుపోతున్నారు. రైతుల ఆస్పత్రి ప్రారంబోత్సానికి హైద్రాబాద్ నుంచి రావల్సిన అరడజను మంది మంత్రులు నిధుల దుర్వినియోగం అభియోగాల నేపద్యంలో రాకుండానే కార్యక్రమం జరిగింది. జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాత్ర దీనికి హాజరై జిల్లా కేంద్రసహకార బ్యాంకు పనితీరును ప్రశంసించారు. ఎక్కడ లేని విధంగా రైతులకు ఆస్పత్రి ఏర్పాటు చేయటం గొప్ప విషయమన్నారు. ఇందులో ఏవరికి బేదాబిప్రాయం లేదు. నిధులు దుర్వియోగంపై మాత్రమే అభ్యంతరాలు ఉన్నాయి. అంతే కాకుండా రైతులకే కాకుండా రాష్ట్రంలోని ప్రజలందరికి కేసీఆర్ ప్రభుత్వం ఉచిత వైద్యసేవలు అందిస్తుంది. ఇందులో రైతులు కూడా ఉన్నారనే విషయం అందరి తెలిసింది. అందువల్ల రైతుల కోసం ఆస్పత్రి పెట్టాలన్న ఆలోచన ఎందుకు వచ్చినట్లు అనేది వేయిడాలర్ల పశ్న. ఒక సందర్భంలో ఒక్కక్క డైరక్టర్‌కు రెండు వెండి పళ్లాలు, రెండు వెండి గ్లాసులు బహుమతిగి ఇచ్చినట్లు కూడా ప్రచారం జరిగింది. ఇక పెనుబల్లి సోసైటీలోనే అక్రమాలు జరిగాయనే అబియోగాలు ఉన్నాయి. అయితే ఆ అభియోగాలపై విచారణ జరిపిన స్ధానిక కోపరేటివ్ అధికారులు అలాంటి దుర్వినియోగం ఏమి జరగలేదని లిఖిత పూర్వక నివేధిక అందజేసినట్లు తెలుస్తుంది. మొత్తం జిల్లా కేంద్రసహకార బ్యాంకు నిధుల దుర్వినియోగంపై పెద్ద ఎత్తున వస్తున్న అభియోగాల నేపద్యంలో సెక్షన్ 51 విచారణ జరపాలని ఆదేశాలు రావటంతో కొత్త సమస్య వచ్చిపడినట్లు అయింది. దీని ప్రకారం విచారణ జరిగితే అనేక విషయాలు బయటకు వచ్చే ఆవకాశం ఉందని అంటున్నారు. నిజాలు బయటకు వస్తే అనేక మందిపై చర్యలు తీసుకునే ఆవకాశం ఉందని తెలుస్తుంది. గతంలో సిఇఓలుగా పనిచేసిన ఇద్దరు ముగ్గరు ఇందులో ఇరుక్కునే ఆవకాశం ఉన్నట్లు సమాచారం.

మహిళలకు కాంగ్రెస్‌పార్టీలో పెద్దపీట



భానుపురి, మేజర్‌న్యూస్: జిల్లా మహిళ కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక బాలాజీ కన్వెషన్‌హాల్ మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిదులుగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పటేల్ రమేష్‌రెడ్డి లు హాజరై మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్‌పార్టీ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తు ఇందిరాగాంధీని ప్రధానిగా చేసిందని కొనియాడారు. పురుషలకు ధీటుగా స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం వివిద రంగాల్లో రాణిస్తున్న మహిళలకు సన్మానం చేశారు. కాంగ్రేస్ పార్టీ మహిళ విభాగం జిల్లా అధ్యక్షులు గట్టు జ్యోతి ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గట్టు జ్యోతి, కౌన్సిలర్లు యండి షాహిన్‌బేగం, వెలుగు సంతోషి, బత్తుల ఝాన్సీ, సర్పంచ్ ఎడ్ల గంగభావాని, ఇరిగి కోటేశ్వరి, నాయకులు కొప్పుల వేణారెడ్డి, గోపగాని వెంకటనారాయణ, చకిలం రాజేశ్వరరావు, బైరు వెంకన్న, డా. వడ్డెపల్లి రవి, వల్దాస్ దేవెందర్, అంజద్‌అలీ, గట్టు శ్రీను, సునీల్‌రెడ్డి, బత్తుల రమేష్, బొల్లె జానయ్య, స్వామినాయుడు, నరేందర్‌నాయుడు వాసు తదితరులు పాల్గోన్నారు.

టీడీపీ హయాంలోనే మహిళలకు గౌరవం




హైదరాబాద్, మేజర్‌న్యూస్ః టీడీపీ హయాంలోనే మహిళలకు పలు సంక్షేమ పథకాలతో పాటు గౌరవం దక్కిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ అన్నారు. రోషిణి పథకం, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు అందజేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. గురువారం టీడీపీ గ్రేటర్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడకలల్లో ఎల్.రమణ, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, గ్రేటర్ అధ్యక్షుడు ఎమ్మెన్.శ్రీనివాస్ రావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు షకీలా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ఆస్థిలో వాటా కల్పించి, 33శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనతో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని ఎమ్మెన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు ఝాన్సీ, ప్రమీల, అన్నపూర్ణ, శాంతి, కూన వెంకటేష్ గౌడ్, వనం రమేష్, బద్రినాథ్ యాదవ్, బిఎన్ రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీకి చెందిన పలువురు మహిళలను శాలువాతో సత్కరించారు.

కేంద్రంపై చంద్రుల యుద్ధం


• కేంద్రంపై విరుచుకు పడ్డతున్న కేసీఆర్ • కేంద్రం క్యాబినెట్ నుంచి తెలుగుదేశం మంత్రుల రాజీనామా • ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నుంచి వైదొలిగిన బిజెపి • పొత్తులపై ఆధైర్య పడవద్దని తెలంగాణ దేశం నేతలకు బాబు భరోసా • కేంద్రం పెత్తనంపై ప్రాంతీయ పార్టీల ఐక్యత కోసం కృషి



ఖమ్మం-సూర్యబ్యూరో : తెలుగు రాష్ట్రాలను ఏలుతున్న ఇద్దరు చంద్రులు కేంద్రంపై యుద్ధం ప్రకటిం చారు. ఇది హిట్టా ఫట్టా? చిన్న ప్రాంతీయ పార్టీలు కేంద్రలో అధికారంలో ఉన్న బలమైన బిజెపిని ఢీకొంటాయా? ఇది సాధ్యమేనా? వీరు ఏ ధైర్యంతో ఇంత సహసానికి దిగుతున్నారు. అనే విషయాలు ఆశక్తిగా మారాయి. ఆంధ్రప్రదేశ్ కు చెందిన తెలుగుదేశం నుంచి కేంద్ర క్యాబినెట్‌లో మంత్రులుగా ఉన్న ఆశోక గజపతిరాజు, సుజానచౌదరిలు కేంద్ర మంత్రి వర్గం నుంచి తప్పుకున్నారు. అధినేత అదేశాల మేరకు వారు తమరాజీనామాలను సమర్పించగా, ఆంధ్ర ప్రదేశ్ మంత్రి వర్గంలో ఉన్న బిజెపి ఇద్దరు మంత్రులు తమ రాజీనామాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందించారు. వారు బాగా పనిచేశారని ముఖ్యమంత్రి కితాబుకూడా ఇచ్చారు. నిన్న మొన్నటి



వరకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంలో తెలుగుదేశం భాగస్వామిగా ఉండగా టిఆర్‌యస్ స్నేహ హస్తం అందించింది. కాని ఇరువురు ఒకేసారి కారణాలు ఏమైనా కేంద్రంలోని బిజెపిపై తిరుగుబావుటా ఎగర వేయటంపై రకరకాల వాదనలు వినిపిస్తున్నా యి. రాష్ట్రాలలో ప్రజలనుంచి వస్తున్న వ్యతిరేకతతో ప్రజల దృష్టిని మరలించేం దుకే డ్రామాలు అడుతున్నారని విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌కు సహాయం, ప్రత్యేకహోదాపై విభేదించగా , కేసీఆర్ కేంద్ర పెత్తనంపైనే దాడి చేశారు. ఈ రెండు విషయాలు దేశరాజకీయాల్లో పెద్ద సంచలనం కల్గించాయి. నిన్న మొన్నటి వరకు చంద్రబాబునాయుడు కేంద్ర ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తానని ,ప్యాకజీ ఇచ్చినా దాన్ని అడ్డగా సమర్ధిం చి రాష్ట్ర వ్యాపితంగా నిరసనలు సెగ పెరగటంతో లాభం లేదనకుని రూటు మార్చినట్లు రాజకీయవిశ్లేషకులు భావిస్తున్నారు. ఇక తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నోట్లరద్దు, జీఎస్టీలాంటి వాటిని దేశంలో అందరికన్నా మందు సమర్ధించి అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయించి మోడీపాలనపై ప్రశంసల జల్లు కురిపించి తీరా ఎన్నికల వేళ మోడీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రాంతీ య పార్టీల కూటమి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అందుకు ముహర్తం, తేదీలు కూడా ప్రకటించారు. ఇరువురు చంద్రలు వ్యూహాలు, ఎత్తుగడలపై రక రకాల చర్చలు జరుగుతున్నాయి. అసలు మూడవ కూటమి సాధ్యమా? అనే సందేహలు కూడా తలెత్తుతున్నాయి. చంద్రబాబు ఇప్పటికే మమత బెనర్జీ, నవీన్ పట్నాయక్, శివసేన అధినేత ఉద్ధవ్ తాకరే తో టచ్‌లో ఉన్నట్లు వార్తలు కూడా వచ్చాయి. చంద్రబాబు నాయడు తెలంగాణ తెలుగు దేశం ముఖ్య నేతలతో జరిపిన సమావేశంలో పొత్తులపై ఏలాంటి స్పష్టత ఇవ్వలేదు. సరికదా వేచి ఉండండి ఎన్నికల నాటికి చూద్దం అన్నట్లు తెలుస్తుంది. దీనిపై దేశం వర్గాలు అయోమయానికి ఆందోళనకు గురౌతున్నాయి. అధినేత మాటలపై కొందరు మోదం, మరికొందరు కేధంలా ఉన్నారు. ఇప్పటికే తెలంగాణ తెలుగు దేశం నుంచి అనేక మంది నాయకులు పార్టీని వీడి వెళ్ళిపోతున్నారు. మరికొం దరు వెళ్ళేందుకు సిద్దంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. హైద్రాబాద్ లోని తెలుగుదేశం కార్యాలయం ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో జరిగిన తెలంగాణ నేతల సమావేశం ఏలాంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది. దీంతో అధినేత వైఖరిపై తెలుగు తమ్ముళ్ళు మల్లాగుల్లాలు పడుతున్నారు. జుట్లు పీక్కుంటు న్నారు. ఎదో ఒక నిర్ణయం తీసుకుంటే బాగుండేదనే భావన వారిలో ఉంది. సమావేశంలో రానున్న ఎన్నికలు దేశంలో ఉన్న రాజకీయపరిస్దితులపై సుదీర్ఘ వివరణ ఇచ్చిన చంద్రబాబు తెలంగాణలో పొత్తులపై ఏటు తేల్చలేదు. టిఆర్ యస్‌కు తాము వ్యతిరేక మని గాని అనుకూలమని గాని చెప్పక పోవటంతో రకరకాల ఉహగానాలు బయలుదేరాయి. కొందరు రానున్న ఎన్నికల్లో తెలం గాణలో అధికారంలో ఉన్న టిఆర్‌యస్‌తో పొత్తుపెట్టుకునేందుకు సంకేతాలు ఇచ్చాడని అంటుండగా మరికొందరు దేశంలో రెండు జాతీయ పార్టీలు ఉన్నాయి. ఒకటి మనల్ని వద్దనుకుంటుంది. మరొకటి ఉంది. అయినా పొత్తుల గురించి తొందర వద్దు నేనున్నాను. మీరు ఆధైర్య పడవద్దు అని చెప్పినట్లు సమాచారం. ఇక్కడ టిఆర్‌యస్‌తో పొత్తు పెట్టకోవాలని కొందరు నాయకులు అంటుండగా మరికొందరు తెలుగుదేశాన్ని లేకుండా చేయాలని చూస్తున్న టిఆర్‌యస్‌తో పొత్తు ఏలా సాధ్యం అని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తుంది. అధినేత బాబుపై అలిగిన సీనియర్ నేత మోత్కుపల్లి తిరిగి పార్టీపైన చంద్రబాబుపైన బహిరంగంగానే కామెంట్లు చేయటం చర్చనీయాంశం అయింది. చంద్రబాబు కోసం తాను తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా నిలబడ్డానని అయినా నాయకుడు తనను అవమానించాడని వాపోయారు. తాను బాబు కోసం అన్ని చంపుకుని స్థాయిలేని వాళ్ళ పక్కన కూర్చున్నానని అయినా తనపట్ల కనీస మర్యాద లేకుండా వ్యవహరించటం బాధకల్గిస్తుందన్నారు. ఇప్పటికైనా తెలుగు దేశం తెలంగాణలో టిఆర్‌యస్‌తో పొత్తు



పెట్టుకోవటం మంచిదని ఉచిత సలహ ఇచ్చారు. దీనిపై తెలుగుదేశం వర్గాలు ఏలాంటి వాఖ్యానాలు చేయక పోవటం గమనార్హం. దేశంలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారే ఆవకాశం ఉందనే ఆలోచనతో తెలుగుదేశం ఉన్నట్లు తెలుస్తుంది. వయస్సు మీద పడుతున్న చంద్రబాబు జాతీయ రాజకీయల పట్ల ఆశక్తిచూపుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పట్ల ప్రజల భ్రమలు తొలుగుతున్నాయనే తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నట్లు వారి మాటలను బట్టి అర్ధం అవుతుంది. ఈ శాసన్య రాష్ట్రాలలో బిజెపి ఘనమైన విజయాలు సాధించినప్పటికి రాజస్తాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో జరిగిన ఉప ఎన్నికల్లో ఓడిపోవటాన్ని వారు ఉదహరిస్తున్నారు. రాజస్తాన్‌లో నిన్న, మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్ చేయటం కూడా ఒక కారాణం అనే అభిప్రాయాలు వ్యక్తం అవతున్నాయి. కేంద్రం బిజెపియేతర రాష్ట్రాల పట్ల చిన్న చూపు చూస్తుందనే అభిప్రాయానికి వారు వచ్చారు. దీనిపై ఇప్పటికే తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రతిపక్ష నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారనేది ఈ విషయం కేసీఆర్ మాటలను బట్టి కూడా తెలుస్తుంది. కేంద్రం రాష్ట్రాల పట్ల సవతితల్లి ప్రేమపై చాలా మంది భగ్గుమంటున్నారు.రాష్ట్రాలకు రావల్సిన వాటా వారి ద యాదాక్షణ్యాలపై ఆధారపడి ఉండటంపై వారు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. మనది ఫెడరల్ వ్యవస్ధఅని అందువల్ల కేంద్రం ఆ స్ఫూర్తితో పనిచేయాల్సి ఉండగా అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందనే అభిప్రాయాలను పలు రాష్ట్రాల నేతలు ముఖ్యమంత్రులు వ్యక్తం చేస్తున్నారు. అందుకే ప్రాంతీ య పార్టీల కూటమిని ఏర్పాటుచేయాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తుంది. అందులో భాగంగానే తెలంగాణలో టిఆర్‌యస్‌తో కయ్యం కన్నా నేయ్యమే మంచిదనే ఆలోచనతో బాబు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. బిజెపి , కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నయంగా ప్రాంతీయ పార్టీలను ఐక్యంచేస్తే భవిష్యత్‌లో దేశ రాజకీయాల్లో చక్రం తిప్ప వచ్చుననే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. గతంలో ఎన్టీఆర్ కేంద్ర పెత్తనంపై పోరాడేందుకు ప్రాంతీయ పార్టీలను ఏకం చేసిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. ఫలితంగానే నేషనల్ ఫ్రంట్ ఏర్పడిందనే విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. బిజెపి బలపడితే ప్రాంతీయ పార్టీలకు ఇబ్బందులు ఉంటాయనే భయాందోళనలో ప్రాంతీయ పార్టీల నేతలు ఉన్నారు. దీనిపై సీరియస్‌గానే వర్కఅవుట్ చేస్తున్నట్లు తెలుస్తుం ది. కేసీఆర్ కూడా హైద్రాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఇందుకు బలం చేకూర్చుతూ కేంద్రపై చాలా ఘటుగా ముక్కుసూటిగా స్పందించారు. కేంద్రంలో ఎంత సేపటికి కాంగ్రెస్ లేదా బిజెపినే అధికారంలో ఉండాలా? వేరే ఏవరు లేరా? వారు రాష్ట్రాలకు చేస్తుంది ఏమిటి? తాము రాష్ట్రాల నుంచి ఇచ్చేదానిలో మూడవ వంతు కూడా తిరిగి ఇవ్వటంలేదు. అధికూడా వారి దయా దక్షాణ్యల మీద ఇస్తున్నట్లు చెబుతున్నారు. అధి రాష్ట్రాల హక్కు అంటు కేంద్రపై నేరుగానే ఎదరు దాడికి దిగారు. అవసరమైతే తానే కాంగ్రెస్‌బిజెపియేతర కూటమికి నాయకత్వం వహిస్తానని కూడా కుండబద్దలు కొట్టారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తానని ఎందుకు ఇవ్వరు. ఇవ్వాల్సిందే లేకపోతే ఎందుకు ఇవ్వటంలేదో చెప్పాలికదా? ఆ రోజు ఎందుకు ఇస్తానన్నారు. ఈ రోజు ఎందుకు ఇవ్వటంలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రత్యేక హోదా గురించి ప్రస్తావించటంపై ఆంధ్రప్రదేశ్‌లో కూడా కేసీఆర్ పట్ల మరింత గౌరవం పెరిగింది. పవన్ కళ్యాణ్ కేసీఆర్ మాటలను స్వాగతించారు. పవన్ కళ్యాణ్ గతంలోనే దక్షణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాన్ని గురించి పలుమార్లు ప్రస్తావించారు. దీంతో రానున్న ఎన్నికల కోసం సమీకరణలు మారుతున్నాయనే సంకేతాలు ఇస్తున్నారు. ముందు ముందు ఏలాంటి సమీకరణలు జరుగుతాయో చూడాల్సిందే మరి?

వైసీపీ ఎంపీల ముందు జేసీ మీసం తిప్పి సవాల్



న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : ఏపీకి ప్రత్యేక హోదాను డిమాండ్ చేస్తూ టీడీపీ, వైసీపీ ఎంపీలు ఆందోళనలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పార్లమెంటు వద్ద ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పార్లమెంటు ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద టీడీపీ ఎంపీలు ఆందోళన చేస్తుండగా పార్లమెంటు ముఖద్వారం వద్ద వైసీపీ ఎంపీలో ప్లకార్డులు పట్టుకుని నిల్చున్నారు. వైసీపీ ఎంపీలను గమనించి టీడీపీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి వైవీ సుబ్బారెడ్డి దగ్గరకు వెళ్లి “నిన్న నువ్వు మాట్లాడింది ఏంటయ్యా.. నీకు దమ్ముంటే రాజీనామా చెయ్.. మేము కూడా రాజీనామా చేస్తాం. మళ్లీ పోటీ చేద్దాం. ఎవరు గెలుస్తారో చూద్దాం. నీకు దమ్ముందా” అంటూ మీసం మెలేసి తొడకొట్టి సవాల్ విసిరారు. తాము కూడా రాజీనామాకు సిద్ధమేనని వైసీపీ ఎంపీలు కూడా ప్రతి సవాల్ చేశారు. ఆ సమయంలో ఎంపీలు కొట్టుకొంటున్నారేమో అన్నట్లు వాతావరణం ఉండడంతో పార్లమెంటు సిబ్బంది అప్రమత్తమయ్యారు. అయితే కొద్ది సేపటికే పరిస్థితి సద్దుమణిగి ఇరు పార్టీల ఎంపీలు పార్లమెంటులోకి వెళ్లి వెల్‌లో తమ నిరసన తెలియజేశారు. బుధవారం రాత్రి సీఎం చంద్రబాబు కేంద్రమంత్రుల రాజీనామా ప్రకటన చేయడంతో వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి రాత్రి 11.30 గంటల సమయంలో ప్రెస్‌మీట్ పెట్టి టీడీపీ రాజీనామా డ్రామాలు ఆడుతోందని ఆరోపణలు చేసిన నేపథ్యంలో జేసీ దివాకర్‌రెడ్డి ఆ విధంగా స్పందించినట్లు తెలుస్తోంది.

టీడీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొడతాం



(అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి) : రాజ్యసభలో మొదట హోదా గళం వినిపించింది వెంకయ్యనాయుడేనని, చంద్రబాబు అప్పుడు నోరుమెదపలేదని మంత్రి పదవికి రాజీనామా చేసిన మాణిక్యాలరావు అన్నారు. ఏపీకి అండగా నిలవాలన్న తమ పార్టీని దోషిగా చూపేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. విభజన ద్వారానే రాష్ట్రానికి మేలు జరిగిందన్నారు. బీజేపీని నిందిస్తూ టీడీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడతామని చెప్పారు. తాను మంత్రి అయ్యేందుకు వెంకయ్యనాయుడే కారణమని అన్నారు. కేంద్ర కేబినెట్ నుంచి టీడీపీ మంత్రులు వైదొలుగుతున్నందుకే తాము రాజీనామా చేశామని చెప్పారు. మంత్రిగా తాను అవినీతికి తావివ్వలేదని తనకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. హోదాకు దీటుగా ప్యాకేజితో ఏపీని ఆదుకునేందుకు బీజేపీ ముందుకొచ్చిందన్నారు. ఏపీ అభివృద్ధికి మోదీ సహకరిస్తారని చెప్పుకొచ్చారు. మంత్రి పదవికి రాజీనామా చేసినా తన నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. తాడేపల్లిగూడెంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలని కోరారు.

గ్రూప్-1 అభ్యర్థుల ఎంపికపై స్టే విధించిన ఏపీ ట్రిబ్యునల్



అమరావతి, సూర్య బ్యూరో : గ్రూప్-1 అభ్యర్థుల ఎంపికపై ఏపీ ట్రిబ్యునల్ స్టే విధించింది. గ్రూప్ 1 అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. స్కేలింగ్ విధా నం లేకుండా ఇంటర్వ్యూలు కొనసాగిం చాలని గతంలో ఏపీ ట్రిబ్యునల్‌లో గ్రూప్-1 అభ్యర్థులు పిటిషన్ వేసిన సంగతి తెలి సిందే. ఫిబ్రవరిలో స్కేలింగ్ విధానం లేకుండా ఇంటర్వ్యూలు జరిగాయి. అయితే బుధవారం రాత్రి 145 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గ్రూప్-1లో తక్కువ మార్కులొచ్చిన ఐదుగురు అభ్యర్థులకు పోస్టింగులు ఇవ్వడం జరిగింది. దీనిపై గ్రూప్-1 అభ్యర్థులు మరోసారి ట్రిబ్యు నల్‌ను ఆశ్రయించారు. మార్చి 15లోగా గ్రూప్-1 రికార్డులను సమర్పిం చాలని ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఏపీ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేసింది. దీంతో తదుపరి విచారణను ఏపీ ట్రిబ్యునల్ మార్చి 15కు వాయిదా వేసింది.

ఉపాధి హామీ వేతనదారులకు రాష్ట్ర ప్రభుత్వ వేతనాలు

అమరావతి, సూర్య బ్యూరో : ఉపాధిహామీ వేతనదారులకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రస్తుతానికి వేతనాలు చెల్లించాలని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం నుండి ఉపాధిహామీ వేతనదారులకు వేతనాల రూపంలో రావాల్సిన నిధులు విడుదల కాకపోవడంతో వేతనదారులు ఇబ్బందిపడుతున్నారు. సమస్య తీవ్రత దష్ట్యా ముఖ్యమంత్రితో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. తక్షణమే ఉపాధిహామీ వేతనదారులకు రాష్ట్రం ప్రభుత్వం వేతనాలు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు. రూ. 242.89 కోట్ల వేతన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని నిర్ణయించారు. తక్షణమే వేతనాలు చెల్లించాలని పంచాయతీ రాజ్ శాఖను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వెంటనే వేతనాల చెల్లింపు జరిగేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు మంత్రి నారా లోకేష్ ఆదేశాలిచ్చారు.

మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యంతోనే గౌరవం

విజయవాడ, సూర్య బ్యూరో : మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చినప్పుడే వారికి సమాజంలో తగిన గౌరవం లభిస్తుందని దానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం గ్రీవెన్స్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ముఖ్యంమంత్రి చంద్రబాబు పట్టణ మహిళా సంఘ సభ్యులకు రూ. 309,25,29,000 ను మూడవ విడత పసువు కుంకుమ కింద పెట్టుబడి నిదిలో బాగంగా అందించారు. పెట్టునిధిని మహిళలకు అందించినందుకు ముఖ్యమంత్రిని మెప్మా సభ్యులు గజ మాలతో సన్మానించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ముందుగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారన్నారు. ఒకప్పుడు మహిళ అంటే వంటింకే పరిమితం అయ్యేవారని నేడు అనేక రంగాలలో మహిళలు తమ శక్తిని చాటుతున్నారన్నారు. 1908 వ సంవత్సరంలో న్యూయా ర్క్‌లో 1500 మంది మహిళా హక్కుల కోసం సమావేవమయ్యారన్నారు. తర్వాత ఐక్య రాజ్య సమితి దానిని ఆమోదించటంతో ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరువుకుంటు న్నామన్నారు. మహిళలు శారీరకంగా బలహీనులని, వారు వృత్తులకు పనికి రారన్నది ఒకప్పటి మాటని, ఉద్యోగాలకు శారీరక శ్రమ అవసరం లేదని కంప్యూటర్ల రాకతో మేదోశక్తి అవనరమైందని అది ఇప్పటి మహిళలకు కావాల్సినంత ఉందన్నారు. మహిళలను ప్రోత్సహిం చటానికి 33 శాతం రిజర్వేషన్స్ కల్పించామని, ముఖ్యంగా మహిళలు విద్యను అభ్యచించటం ద్వారా సమాజంలో పూర్తి గా మార్పు వచ్చిందన్నారు.



జాతీయ పార్టీలపై నమ్మకం పోతోంది

- దురదృష్టకర పరిస్థితుల్లోనే నిర్ణయం
- సీఎం చంద్రబాబు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

(అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి) : మంత్రి పదవులకు రాజీనామా చేసిన కామినేని శ్రీనివాస్, మాణిక్యాలరావు నాలుగేళ్ల పాటు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విభజించిన దానికంటే విభజించిన తీరే ఆంధ్రులను తీవ్రంగా బాధించిందన్నారు. ఆనాడు విభజనలో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై బిజెపి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. విభజన జరిగిన సమయంలో పెట్టిన బిల్లులోని అంశాలు, తర్వాత రాజ్యసభలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని చెప్పిన తర్వాతే బిజెపితో పొత్తు పెట్టుకుమని, ఇప్పుడేమో నిబంధనలు అడ్డొస్తున్నాయని కథలు చెబుతున్నారన్నారు. జాతీయ పార్టీగా బిజెపి వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు. ఇలాగా ఉంటే ప్రజలకు జాతీయపార్టీలపై నమ్మకం పోతుందన్నారు. నిన్న ప్రెస్‌మీట్‌లో అరుణ్ జైట్లీ చేసిన వ్యాఖ్యలు చాలా బాధించాయన్నారు. తాము గొంతెమ్మ కోర్కెలు



కోరలేదని, విభజన హామీలు నెరవేర్చాలని మ్రామే కోరుతున్నామన్నారు. కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని సవరించాలని కోరితే ఎద్దేవా చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల కోసం అందరూ ఐక్యమత్యంగా ఉండాల్సిన అవసరం ఉందని, రాష్ట్రానికి కష్టం వచ్చినప్పుడు పార్టీలకతీతంగా పోరాడాల న్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో బీజేపీ నేతలు కామినేని శ్రీనివాస్, మాణిక్యాలరావు గురువారం భేటీ అయ్యారు. దురద ష్టకర పరిస్థితుల్లోనే నిర్ణయం తీసుకోవల్సి వచ్చిందని సీఎం అన్నారు. ఇంతకాలం సహకరించి నందుకు వారికి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. కామినేని, మాణిక్యాల రావు మాట్లాడుతూ 'మీరు కూడా మాకు బాగా సహకరించారని' అన్నారు. ఈ సందర్భంగా మంత్రులు ఇద్దరు తమ రాజీనామాలు ఆమోదించాలని కోరారు. అయితే మంత్రుల రాజీనామా లేఖలను సీఎంవో అధికారులు పరిశీలిస్తున్నారు. అలాగే ఢిల్లీలో టీడీపీ మంత్రుల రాజీనామాలను రాష్ట్రపతికి పంపాక.. ఇక్కడ నిర్ణయం తీసుకోవాలని టీడీపీ భావిస్తున్నట్లు సమాచారం.

మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని మహిళలందరికీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మహిళా దినోత్సవం మహిళా సాధికారతకు మరోసారి స్ఫూర్తినివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి ఇంటా మహిళ ఆర్థిక స్వీయ సాధికారత సాధిస్తే రాష్ట్రం అభివద్ధి సాధించినట్టేనన్న సీఎం అన్నారు. తనకు మొదటి నుంచి మహిళలు గట్టి మద్దతునిస్తూ వచ్చారని, తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఇప్పుడు చేస్తున్న పోరాటానికి కూడా తొలి అండదండలు మహిళల నుంచేనని లభిస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో ఆర్యవైశ్యులకు రూ 30 కోట్లు కేటాయింపు

ముఖ్యమంత్రికి కృతాజ్ఞతలు తెలిపిన మంత్రి శిద్ధా రాఘవరావు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆర్యవైశ్యులను ఆర్థికంగా ఆదుకు నేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ 30 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాష్ట్రమంత్రి శిద్ధా రాఘవరావు కృతాజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శిద్ధా మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ఆర్యవైశ్యులు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడి వారి జీవితాల్లో మార్పు తీసుకొస్తుందన్నారు. ఇది చారిత్రాత్మకం, ఆర్యవైశ్యులందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రుణపడి ఉంటారని అన్నారు. మొదటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆర్యవైశ్యులంటే ఎనలేని ప్రేమ అని ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎంతో మందికి పదవులిచ్చి ప్రోత్సహించారన్నారు. ఆర్యవైశ్యుల్లో కూడా ఎంతో మంది ప్రతిభావంతులున్నారని ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం వారి పురోగతికి ఎంతో చేయూతనిస్తుందన్నారు.

సోమిరెడ్డి వేషధారణ చూసి మెచ్చుకున్న సీఎం



(వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి): వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వేషధారణ చూసి సీఎం చంద్రబాబు నాయుడు మెచ్చుకున్నారు. ఏపీ అసెంబ్లీలో నేడు వ్యవసాయ బడ్జెట్ ఉన్న సందర్భంగా ఆ శాఖ మంత్రి సోమిరెడ్డి రైతు వేషంలో పంచె, కండువా ధరించి అసెంబ్లీకి వచ్చారు. రైతు వేషధారణలో వచ్చిన మంత్రికి శాసనసభ కార్యాలయం లాబీలో మహిళా మన్త్రులు, ఎమ్మెల్యేలు అభినందనలు తెలిపారు. అనంతరం మహిళా శాసన సభ్యులతో కలిసి మంత్రి సోమిరెడ్డి సీఎం ఛాంబర్‌కు వెళ్లారు. తనను కలిసిన మంత్రి సోమిరెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. మంత్రి పదవికి రాజీనామా చేసిన బీజేపీ నేత కామినేని శ్రీనివాస్ కూడా మంత్రి సోమిరెడ్డిని కలిసి అభినందించారు.

పోరాటం స్పెల్లింగ్ జగన్‌కు తెలియదు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా
- ఏపీ ప్రజలు సెంటిమెంట్ ను బీజేపీ గౌరవించాల్సిందే

విజయవాడ, సూర్య బ్యూరో : ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డికి పోరాటం స్పెల్లింగ్ కూడా తెలియదని, అటువంటి ఆయన ప్రత్యేక హోదా కోసం తన వెంట రావాలని టీడీపీని పిలుపివ్వడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సచివాలయంలోని రెండో బ్లాక్ ఉన్న తన కార్యాలయంలో నిర్వహించిన విలేకర్లు సమావేశంలో ఆయన మాట్లాడారు. 14వ ఆర్థిక సంఘాన్ని బూచిగా చూపెడుతూ, ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడం సాధ్యం కాదని బీజేపీ పెద్దలు చెప్పారన్నారు. దేశాన్ని పరిపాలిస్తోంది 14వ ఆర్థిక సంఘమా అని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. 130 కోట్ల మంది భారతీయులు ప్రధానిగా నరేంద్ర మోడిని ఎన్నుకున్నారా...14వ ఆర్థిక సంఘం చైర్మన్ నా అని నిలదీశారు. ప్రత్యేక హోదా వల్ల కలిగే లాభాలన్నింటినీ ప్రత్యేక ప్యాకేజీ పేరుతో ఇస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ హామీ ఇవ్వడంతో సీఎం చంద్రబాబునాయుడు సరేనన్నారు. 29 పర్యాయాలు సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్లారన్నారు. ఎంత ఒత్తిడి తెచ్చినా, ఇచ్చిన హామీని బీజేపీ



పెద్దలు అమలు చేయలేకపోయారన్నారు. మూడున్నరేళ్ల పాటు మిత్రపక్షంగా ఓపిగ్గా ఉన్నామన్నారు. 2018-19 బడ్జెట్ లోనూ ఏపీకి మొండిచేయి చూపడంతో పోరాటబాట పట్టామన్నారు. చివరికి ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న రెండు మంత్రి పదవులు సైతం వదులుకున్నామన్నారు. కేంద్రానికి తాము మిత్రపక్షమైనా రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రతిపక్ష ప్రా పోషిస్తున్నామని మంత్రి సోమిరెడ్డి తెలిపారు. తమకు పదవులు కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని బీజేపీ పెద్దలకు స్పష్టం చేశామన్నారు.

జగన్‌వి లాలూచీ రాజకీయాలు

- మచ్చలేని చంద్రబాబుతో ఎ1 నిందితుడు జగన్‌కు పోలికా ?
- రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి వి కుహనా రాజకీయాలని, 11 కేసుల్లో ఎ1 నిందితుడి ఉన్న ఆయనకు సీఎం చంద్రబాబును విమర్శించే స్థాయి లేదని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్ లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవ్వడం వల్లే టీడీపీ ప్రభుత్వం పోరాటబాట పట్టిందన్నారు. మూడున్నరేళ్ల పాటు ఓపిగ్గా ఉన్నామన్నారు. 2018-19 బడ్జెట్ లోనూ వునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాల ఆధారంగా ఎటువంటి నిధులు కేటాయించలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభాలకు ఎటువంటి గౌరవమూ లభించకపోవడంతో కేంద్ర మంత్రి పదవులకు తెలుగుదేశం పార్టీ సభ్యులు రాజీనామా చేశారన్నారు. ఏపీ ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబునాయుడు ఎంతో త్యాగం చేస్తే, కొనియాడాల్సిందిపోయి, ఆయనపై జగన్ లేనిపోని అబండాలు, అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడు ఎన్డీఏ కన్వీనర్ అని పేర్కొనడం జగన్ రాజకీయ అపరిపకత్వాన్ని తెలియజేస్తోందన్నారు. ఏపీ హక్కుల సాధనలోనూ, రాష్ట్ర ప్రయోజనాల లక్ష్య ఛేదనలోనూ సీఎం చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ రాజీపడలేదని మంత్రి



కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. జాతీయ రాజకీయాల్లోనూ సీఎం చంద్రబాబునాయుడు గతంలో క్రియాశీలకంగా పనిచేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. దేశంలోనే అత్యంత సీనియర్ నాయకుల్లో మొదటి రెండు స్థానాల్లో చంద్రబాబునాయుడు ఉంటారన్నారు. యునైటెడ్ల ప్రభుత్వం, ఎన్డీఏ 1 ప్రభుత్వ హయాల్లో, ముఖ్యంగా మాజీ ప్రధాన మంత్రి వాజ్ పేయితో కలిసి దేశ సమగ్రతకు చంద్రబాబునాయుడు చేసిన క షిని దేశ ప్రజలెవ్వరూ మరువలేదన్నారు. మచ్చలేని రాజకీయ జీవితం గడిపిన చంద్రబాబునాయుడుపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, నోటికిచ్చినట్లు మాట్లాడుతున్న జగన్ ను ప్రజలు ఎప్పుడూ క్షమించరన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఎంపిగా ఉన్న జగన్ తీరును రాష్ట్ర ప్రజలెవ్వరూ ఇంకా మరిచిలేపోలేదని మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు.


వారం రోజుల్లోగా అన్ని సెట్లకు నోటిఫికేషన్లు

సెట్స్ నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్షించిన మంత్రి గంటా

అమరావతి, సూర్య బ్యూరో : కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (సెట్లు)ల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర మానవ వనరుల అభివ ద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. వారం రోజుల్లోగా అన్ని సెట్లకు నోటిఫికేషన్లు విడుదల చేయాలని... సెట్ల కన్వీనర్లకు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని ఎపి ఉన్నత విద్యామండలి కార్యాలయంలో గురువారం సాయత్రం ఆయన అన్ని కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (సెట్స్) ల కన్వీనర్లతో భేటీ అయ్యారు. ఆన్ లైన్‌లోనే అన్ని సెట్ల నిర్వహణ వుంటుందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు జరగకుండా చూడాలని కోరిన మంత్రి గంటా... ప్రతి సెట్ పైనా సమీక్షించారు. ఎంసెట్, ఐసెట్, లాసెట్, పిజిఈసెట్, ఈసెట్, పీఎడ్గ సెట్, ఎడ్గ సెట్ల నిర్వహణపై సుదీర్ఘంగా సమీక్షించి పలు సూచనలను చేశారు. ఎలక్ట్రిసిటీ, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకెళ్లాలని, ఆయా సెంటర్లలో బ్యాక్ అప్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణ అనంతరం త్వరితగతిన ఫలితాలు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎపి ఎడ్గ సెట్, లాసెట్ల కు సంబంధించి ఎక్కువగా సీట్లు



మిగిలిపోతుండటంతో ఆ అంశంపైన విస్తృత చర్చ జరిగింది. పాలిసెట్ రాసే విద్యార్థులు పదో తరగతి విద్యార్థులు కాబట్టి.. ఆ పరీక్షను సాధారణ రీతిలోనే నిర్వహిస్తామని, ఆన్ లైన్ లో నిర్వహించమని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. పాలీసెట్ నిర్వహణపైనా ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు. సమీక్షలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ విజయరాజ్, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమీషనర్ పాండాదాస్ , అన్ని సెట్ల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



సోము వీర్రాజు వర్సెస్ అఖిలప్రియ



(అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం బుడగల పండుగ పేరిట కోట్లు ఖర్చు పెడుతోందని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు విమర్శించారు. శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో టూరిజం అభివద్ధిపై సోము వీర్రాజు, పర్యాటకశాఖ మంత్రి అఖిల ప్రియ మధ్య చర్చ నడిచింది. రాష్ట్రంలో టూరిజం పాలసీయే లేదని, బుడగల పండుగ పేరిట కోట్లు ఖర్చు పెడుతున్నారని, కేరళ కంటే పర్యాటకంగా రాష్ట్రం అభివ ద్ధి చెందే అవకాశాలు ఉన్నా పట్టించుకోవడం లేదని సోము వీర్రాజు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం టూరిజం అభివ ద్ధికి రూ. 250 కోట్లు ఇచ్చినా లంబసింగిలో కనీసం సదుపాయాలు ఎందుకు కల్పించలేదని ఆయన ప్రశ్నించారు. మంత్రి అఖిల ప్రియ స్పందిస్తూ 'కేంద్రం ఇచ్చిన నిధులకు యూసీలు ఇచ్చాం. నిధులు తక్కువగా ఉండటంతో అన్ని చోట్ల అభివ ద్ధి చేయలేకపోతున్నాం. జిల్లాకు మూడు కోట్లు ఇచ్చి కలెక్టర్లను ఖర్చు పెట్టమన్నాం. గండికోట అభివ ద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాం. రోప్ వే కూడా ఏర్పాటు చేస్తున్నాం' అని సమాధానమిచ్చారు.


ఇక వాళ్లతో వేగలేమనే బయటకు : టీడీపీ ఎంపి శివప్రసాద్



న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : కేంద్రంపై తమ పోరాటం కొనసాగుతుందని టీడీపీ ఎంపీలు స్పష్టం చేశారు. గురువారం పార్లమెంట్ గాంధీ విగ్రహం దగ్గర ఎంపీలు నిరసన తెలిపారు. సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. టీడీపీ ఎంపీ శివ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఏపీకి రాజధాని లేదని, సరైన విద్యా సంస్థలు లేవని, ఆస్పులు లేవని, పరిశ్రమలు లేవని, పోలవరం, రైల్వే డివిజన్ ఏమీ లేవని అన్నారు. కట్టుబట్టలతో పంపారని, ఏపీకి అన్నివిధాల సాయం చేస్తామని చెప్పిన కేంద్రం... చివరికి ఏమీ ఇవ్వకుండా మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక వాళ్లతే ఏమేగుతాం.. అందుకే బయటకు వచ్చేశామని శివ ప్రసాద్ అన్నారు. ఏపీలో నెలకొన్న పరిస్థితులకు బీజేపీయే కారణమని కొణకళ్ల నారాయణ అన్నారు. కేంద్రం సకాలంలో రాష్ట్ర సమస్యలు పరిష్కరించి ఉంటే తాము మిత్రపక్షంగానే ఉండేవాళ్లమని, పార్లమెంట్‌లో నిరసన తెలియజేసే అవసరమే ఉండేదికాదని ఆయన అన్నారు. తమ సమస్యల కోసం నిరసనలు తెలువుతూ... మిత్రపక్షంగా కొనసాగలేం కాబట్టి మంత్రి వర్గం నుంచి తప్పుకోవడం జరిగిందని కొణకళ్ల అన్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే టీడీపీ ఎంపీలు కేశినేని నాని, గల్లా జయదేవ్ తదితరులు మాట్లాడారు

తప్పనిసరి పరిస్థితుల్లోనే రాజీనామా

పైడికొండల మాణిక్యాలరావు



(అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి): మంత్రి పదవికి తప్పనిసరి పరిస్థితుల్లోనే రాజీనామా చేయాల్సి వస్తోందని పైడికొండల మాణిక్యాలరావు అసెంబ్లీలో అన్నారు. నాలుగేళ్ల కాలంలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు తన శాఖలో ఏనాడూ జోక్యం చేసుకోలేదన్నారు. తాడేపల్లిగూడెంలో తన గెలువునకు టీడీపీ శ్రేణులు ఎంతో కృషి చేశాయ న్నారు. రాష్ట్రం విడిపోయినందుకు బాధగా ఉన్నా ఆ తర్వాత జరుగుతున్న అభివద్ధిని చూస్తే మ్రాం సంతోషం కలుగుతోందన్నారు. విశాఖ ఆర్థిక రాజధానిగా మారడం, చిన్న పట్టణమైన తాడేపల్లిగూడెంలో నిట్ ఏర్పాటు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఇవన్నీ రాష్ట్రం విడిపోయినందువల్లే జరుగుతున్నాయన్నారు. చంద్రబాబులాంటి సమర్థుడైన ముఖ్యమంత్రి కింద పనిచేయడం గర్వంగా ఉందన్నారు. టెక్నాలజీ విషయంలో ఆయనే తనకు స్ఫూర్తి అని అన్నారు. విభజన బిల్లు రాజ్యసభకు వచ్చినప్పుడు పోరాడిన ఏకైక నాయకుడు వెంకయ్యనాయుడని, అలాంటి నేతని ఇప్పుడు ద్రోహిగా చిత్రీకరించడం బాధగా ఉందన్నారు. ప్రధాని మోదీ చొరవతోనే పోలవరం ముంపు మండలాలు ఆంధ్రప్రదేశ్‌లో చేరాయని, ఈ అంశంలో తెలంగాణలో పార్టీకి నష్టం చేకూరినా ధైర్యంగా ముందడుగు వేశారని అన్నారు.

మంచి స్నేహితులను సంపాదించుకున్నా

కామినేని శ్రీనివాస్



(అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి): మంత్రిగా నాలుగేళ్ల పదవీకాలం తనకు పూర్తి సంతప్తి ఇచ్చిందని మంత్రిగా రాజీనామా చేసిన కామినేని శ్రీనివాస్ అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ నా రాజకీయ జీవితం టీడీపీతోనే ప్రారంభమైంది. ఆ తర్వాత కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉన్నాను. 2014లో వెంకయ్యనాయుడు సూచన మేరకు బిజెపిలో చేరాను. అనంతరం టీడీపీ, బీజెపి పొత్తుతో ఎమ్మెల్యే అయ్యాను. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి పదవి ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో స్వేచ్ఛగా విధులు నిర్వర్తించగలిగాను. నా జీవితంలో మంచి స్నేహితులను సంపాదించుకున్నాను. నా గురించి అభిప్రాయం చెప్పాలని కోరినప్పుడు 'నీ లాంటి అజాత శ్త్రువును నేను ఎప్పుడూ చూడలేదు. మూడున్నరేళ్లలో నీ గురించి ఎవరూ ఫిర్యాదు చేయలేదు' అని చెప్పినప్పుడు ఎంతో ఆనందం కలిగింది. నా కింద అధికారులతోనూ స్నేహభావంతోనే మెలిగాను. రాజకీయ కారణాలతో కొందరు నాపై బురద జల్లేందుకు ప్రయత్నించారు. అవన్నీ నేను పట్టించుకోను. రాజకీయాల్లో ప్రవేశం, నిష్క్రమణ బాగుండాలి. ఆ విషయంలో నేను అదష్టవంతుడినే. మంత్రి పదవి తాత్కాలికమే అని భావించే పనిచేశాను. అందుకే ఇప్పుడు రాజీనామా చేసినా బాధపడటం లేదు' అన్నారు.

ఏపీ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

బిజెపి నేత పురంధేశ్వరి



(అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి): విభజన చట్టంలో అంశాల అమలు నేపథ్యంలో చోటుచేసు కుంటున్న పరిణామాలపై కేంద్రమాజీ మంత్రి, బిజెపినేత దగ్గుబాటి పురందేశ్వరి స్పందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. టీడీపీ, బిజెపి మన్త్రుల పరస్పర రాజీనామాల వ్యవహారంపై స్పందించారు. రాజీనామాల ప్రభావం రాష్ట్రాభివద్ధిపై చూపే అవకాశం లేదన్నారు. రాష్ట్రానికి నష్టం చేసే పనుల్ని కేంద్రం చేయబోదని వురంధేశ్వరి అభిప్రాయపడ్డారు. గుంటూరు శివారులోని మలినేని ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయ సాంకేతిక, సాంస్కతిక ఉత్సవానికి ముఖ్య అతిథిగా వురందేశ్వరి, నటుడు గిరిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వురందేశ్వరి మీడియాతో మాట్లాడారు. ప్రత్యేక హోదాతో ఒనగూరే ప్రయోజనాలన్నీ ప్రత్యేక ప్యాకేజీతో కేంద్రం భర్తీ చేస్తుందని ఆమె వునరుద్ఘాటించారు. ఏపీకి ఎలాంటి నష్టం కలగకుండా చూస్తామని ఆర్థికమంత్రి జైట్లీ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. దశలవారీగా జాతీయ సంస్థల నిర్మాణం జరుగుతుందని, ఐఐటీ వంటి జాతీయ సంస్థలు మూడేళ్లలోనే వూర్తికావని చెప్పారు. జాతీయ సంస్థలు ఎక్కడున్నా కేంద్ర ప్రభుత్వ వుత్రికలేనన్నారు. జాతీయ సంస్థలను కేంద్రమే వూర్తిగా నిర్మిస్తుందని ఆమె స్పష్టంచేశారు.

ఇప్పటికైనా బిజెపి తీరు మారాలి

టీడీపీ ఎంపి కొనకళ్ల నారాయణ



న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : విభజనతో నష్ట పోయిన ఆంధ్రప్రదేశ్‌కు సాయం కోసం నాలుగేళ్లు ఎదురు చూసినా ఎలాంటి ప్రయోజనం లేకపోవడం వల్లే కేంద్ర ప్రభుత్వం నుంచి తప్పుకుంటున్నట్లు తెలుగుదేశం స్పష్టం చేసింది. ఇప్పటికైనా బిజెపి తీరు మార్చుకొని నవ్యాంధ్రకు సాయం చేయాలని ఆ పార్టీ ఎంపీ కొనకళ్ల నారాయణ అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సరైన కేటాయింపులు చేయలేదని ఆరోపించారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలనే నెరవేర్చాలని సీఎం చంద్రబాబు ఎంతో ఓపికతో ఎదురుచూసినా ఫలితం లేకపోవడం వల్లే ఇలాంటి నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో కొనకళ్ల నారాయణ తన అభిప్రాయాలను పంచుకున్నారు.



భారతీయ నయాగరాలు
హొగెనకల్ జలపాతాలు

ప్రకృతి సోయగాల నడుమ జాలువారే అద్భుత జలపాతాలు చూడాలని ఎవరికి ఉండదు. అందులోనూ నయాగరా జలపాతం కనులారా కాంక్షించి, మనసారా ఆస్వాదించాలన్నది కేవలం కవులకే కాదు... సామాన్యుడికి కూడా ఈ జలపాతాలు చూస్తే మనసులో భావన కలుగుతుంది. వీటిని చూడాలంటే అమెరికా వెళ్లాలంటూ సినిమాల్లో, టివిల్లో కనిపిస్తే మురిసిపోతారు. తమని తాము మైమరచిపోతారు. అయితే నయాగరాలను పోలిన జలపాతాలు మన దేశంలోనూ ఉన్నాయంటే ఆశ్చర్యం కలగక మానదు. నిజమే ఇండియన్ నయాగరాలుగా చెప్పకునే ఈ జలపాతాలను చూస్తే.. మీరు కచ్చితంగా ఈ రెండు కవలలు అనటం ఖాయం. కావేరీ నది ప్రవాహ ప్రాంతంలో ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన జలపాతాలివి. కార్బొనటైట్ రాళ్లు దక్షిణాసియాలోను మరియు ప్రపంచంలోనే పురాతనమైన జలపాతాలివి. ఆకాశం నుండి దూకుతున్నట్లుండే జలపాతం... చూపరులకు కళ్లు చెదిరేలా అద్భుత ఆహ్లాదకర విందు అందించడం వీటి ప్రత్యేకత... 'భారతీ య నయాగరా' గా భాసిల్లుతున్న ఈ జలపాతాలు తమిళనాడు రాష్ట్రంలో ఉన్నప్పటికీ చూడాలంటే బెంగళూరు నుంచి వెళ్లడం సౌకర్యవంతం.

ఆకాశం నుండి దూకుతున్నట్లుండే జలపాతాలు ఇట్టే చూపరులను కట్టిపడేసే ప్రత్యేకత నయగరాలకు సొంతమే. అమెరికాలో ఉండే జలపాతాలను చూడాలంటే ఖర్చే ఖర్చు. అయితే అంతటి శోభని, రెట్టింపు అందాలను సంతరించుకుని ఆధునిక ప్రపంచానికి సుదూరంగా ప్రకృతి అందాలను తనలో నింపుకుని పర్యాటకంగా ఆకర్షిస్తోంది హొగెనక్కల్ లోని జలపాతాలు.

సహజత్వానికి చేరువగా ఉండే ఈ జలపాతాల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. కళ్లతో చూస్తే కాని అమితానందాన్నిచ్చే అనుభూతుల నిలయం. హొగెనక్కల్‌కు బెంగళూరు- చెన్నై హైవే నుండి నాలుగు కిలోమీటర్లు లోపలకు వెళ్ళాల్సి ఉంటుంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో దారిపొడుగునా ప్రకృతి అందాలు, పక్షుల కిలకిలా రావాలే కనిపిస్తాయి. వినిపిస్తాయి. మనసుని ఆహ్లాదభరితం చేస్తాయి. దాదాపు దగ్గరకు వెళ్ళేవరకు ఆనవాలు కూడా కనిపించదు. జలపాతానికి కిలోమీటర్ దూరం నుండే ఝుమ్మనే శబ్దం వినిపిస్తుంది. ఆ శబ్దం ఎత్తు నుండి జాలువారుతున్న నీటి సందడిదే. ముందు కెళ్ళే కొద్దీ శబ్దం ఎక్కువై మనసులో ఏవో తెలియని భావనలని కలిగిస్తాయి. హొగెనక్కల్‌కు వెళ్లే దారిలో టెర్రకొట్ట గ్రామంలోని అందమైన తోటలను దర్శించవచ్చు. పట్టుపురుగుల ఆహారమైన మల్బరీ ఆకులతో నిండిన పచ్చటి తోటలతో ఈ పరిసరాలు వనదేవతల్ని సైతం మరి పించేలా ఉంటాయి. గ్రామ సరిహద్దుల్లో యుద్ధ వీరుల్ని తలపించేలా ఉండే ఎర్రమట్టితో చేసిన గ్రామదేవతల (అయ్యనార్లు) ఎత్తన విగ్రహాలు స్వాగతమిస్తాయి.






'హొగెనక్కల్' అంటే...

కన్నడంలో 'హొగ' అనగా పొగ మరియు 'కల్' అనగా రాయి కలిపి 'హొగెనక్కల్' అనగా పొగలు చిమ్మే రాయి. అని అర్థం. పొగరాయి జలపాతం నీరు రాళ్ళమీద పడినప్పుడు లేచిన నీటి తుంపర్లు పొగలాగా కనిపిస్తుంది. పొగతో నిండిన కొండలాగా ఉంటుంది కాబట్టి ఈ జలపాతాన్ని హొగెనక్కల్ అని పిలుస్తారు. ఇక తమిళ ప్రజలయితే మరికొట్టాయం అని ముద్దుగా పిలుచుకుంటారు.

కనువిందు చేసే కావేరీ

కర్నాటకలోని కొడగు జిల్లాలోగల బ్రహ్మగిరి కొండల్లో తల కావేరి వద్ద పుట్టిన కావేరీనది.. తూర్పు దిక్కుగా దిగువకు వేగంగా ప్రవహిస్తుం టుంది. కొండవాలులో ప్రవాహవేగం పెరిగి పిల్లకాలవలను కలువుకుంటూ ముందుకు సాగుతూ, హొగెనక్కల్ వద్ద ఎన్నో జలపాతాలుగా చీలి పర్వతాల గుండా క్రిందికి ప్రవహిస్తుంటుంది. హొగెనక్కల్ చేరే సరికి కావేరీ నది విశాలంగా తయారై కొండ చరియల మీద పడుతూ చాలా జలపాతాల్ని తయారుచేస్తుంది. వీటిలో కొన్ని సుమారు 20 మీటర్లు ఎత్తుపైగా ఉండటం విశేషం. ఈ జలపాతాన్ని సందర్శించడానికి వర్షా కాలం తర్వాత నదీ జలాలు నిండుగా ప్రవహిస్తున్నప్పుడు సరైన సమయం. ఇక్కడి ఉష్ణోగ్రత వేసవిలో గరిష్టం 34, కనిష్టం 23 డిగ్రీలుగా నమోదవుతాయి. ఇక్కడ్నించీ దక్షిణంగా ప్రవహించే ఈ జలపాతం నీరు, జలపాతం దాటిన వెంటనే దక్షిణంగా ప్రవహించి మెట్టూరు ఆనకట్ట స్టాన్లీ జలాశయంలో ప్రవేశిస్తాయి.



స్నానం ఆరోగ్యకరం

ఈ జలపాతం పరిసరాలలో ప్రత్యేకంగా నిర్మించిన స్నానఘట్టాలున్నాయి. కొన్ని మైళ్ళు విస్తరించిన నదీజలా లు అడవుల గుండా ప్రయాణించి ఎన్నో ఔషధ గుణాలున్న చెట్లను, మెక్కలను తాకుతూ మట్టిలోని సారాన్ని, ఔషదగుణాలను తనలో కలుపుకుంటూ కావేరీ నది జాలాలు ప్రవహిస్తాయి. అందువలన ఈ నీటిలో స్నానం ఆరోగ్యానికి ఎంతో మంచిదని భావిస్తారు. చుట్టూ ఉండే కొండలు సుందరంగా కనిపిస్తాయి. రెండు కొండలను చూస్తే మధ్యకు నిలువునా చీలినట్లు ఉంటుంది. ఆ చీలికలోనే ప్రవాహం. ఆ ప్రవాహంలో పడవ ప్రయాణం గొప్ప థ్రిల్లింగ్ ఇచ్చే సాహసం.

తెప్పలలో షికార్లు

జలపాతం అందాలు చూడడానికి ఇక్కడ సుమారు 400 తెప్పలున్నాయి. నీటి ప్రవాహం తక్కువగా ఉండే వేసవి కాలంలో మాత్రమే వీటిని అనుమతిస్తారు. ఒక్కొక్క తెప్పలో ఎనిమిది మందిని తీసుకొని పోగలదు. ఇవి వెదురుతో తయారుచేసి తడిసి పొకుండా జంతు చర్మం లేదా ప్లాస్టిక్ తో కప్పుతారు. ఈ తెప్పల్ని ఒకే తెడ్డుతో సులువుగా నడువుతారు. ఈ తెప్పల విహారం ఒక ప్రసిద్ధి చెందిన సాహస క్రీడ అయినప్పటికీ, ఇది పురాతన కాలం నాటి ఒక ప్రయాణ సాధనం. నీటిపై సాహస క్రీడలకు ఆసక్తి కల పర్యాటకు లకు ఈ తెప్పల విహారం ఆనందానిస్తుంది. తుంగభద్ర నది దక్షిణాన ఉన్న హంపి పట్టణం సందర్శించడానికి వచ్చిన పర్యాటకులు ఎక్కువగా తుంగభద్ర నదిలో ఈ తెప్ప ప్రయాణం చేస్తారు. నదిలో తెప్పపై పయానిస్తూ.. హంపి శిథిలాలను చూడటం అద్భుతమైన అనుభూతి. అలల తాకిడి ఎక్కువగా వున్న చోట ఈ తెప్ప ప్రయాణం మరింత ఆనందం కలిగిస్తుంది.

అక్కడ ఒకటి, రెండు కాదు, లెక్కపెట్టలేనన్ని జలపాతాలు ఉన్నాయి. 250 మీటర్ల ఎత్తు నుండి భూమి మీదకు దూకుతుంటాయి. అంతెత్తు నుండి కిందకు దూకే క్రమంలో నీటి తుంపరలు 20 మీటర్ల ఎత్తు లేస్తాయి. ఇక్కడ ఉన్న రెండు కొండలను చూస్తే ఒక కొండ మధ్యకు నిలువునా చీలినట్లు ఉంటుంది. ఆ చీలికలోనే ప్రవాహం. ఆ ప్రవాహంలో పడవ ప్రయాణం గొప్ప థ్రిల్లింగ్ ఇచ్చే సాహసం. వేసవికాలంలో, ఈ జలపాతాల నీరు బలమైన ప్రవాహాలు లేని సమయంలో, ప్రత్యేక కొరకిల్స్ (రౌండ్ పడవలు) ప్రయాణిం చేందుకు ప్రయాణికులు తీసుకుంటారు.

తైల మర్ధనం


నీటిలో ఔషధ గుణాలు హోగేనక్కల్ ఆరోగ్యపరంగా కూడా ప్రాధాన్యం సంతరించుకున్నవే. ఈ నీటిలో స్నానం చేస్తే చర్మ వ్యాధులు పోతాయన్న భావన ఇక్కడకి వచ్చే పర్యటకులలోనూ ఉంది. ఇక్కడ లభించే వనమూలికలతో ఆయుర్వేద తైలాలను తయారు చేస్తారిక్కడి ప్రజలు. అంతే కాదు కేరళ తరహాలో ప్రత్యేక తైల మర్దన కూడా చేస్తారు. ఇక్కడి వాళ్లకు ఇది కుటీర పరిశ్రమగా మారిపోయింది.

చేప రుచి ఆహా!

ఇక్కడి తప్పక రుచి చూడాల్సిందే హోగెనక్కల్ ట్రిప్‌లో మర్చిపోకుండా రుచి చూడాల్సింది ఒకటుంది. నదిలో చేపలు పట్టి అక్కడే కాల్చి ఇస్తారు. ఆ రుచి మరెక్కడి చేపకూ రాదు. అరుదైన ప్రకృతి సోయగాలను సొంతం చేసుకున్న ఈ ప్రదేశంలో ఎంత సేపు ఉన్నా ఇంకా ఉండాలనే అనిపిస్తూ ఉంటుంది. అప్పుడే పట్టుకున్న తాజా చేపలను కొరకిల్స్‌లో కూడా కొనుక్కోవొచ్చు.

మల్బరీ, టెర్రకోటలు

పెన్నాగరం ఈ గ్రామము దట్టమైన అడవి మధ్యలో హొగెనక్కల్ జలపాతానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇక్కడ పట్టుపురుగుల కోసం పెంచే మల్బారి తోటలు చాలా ఉన్నాయి. ఇక్కడకు బెంగళూరు సిటీ నుంచి బయలు దేరే పర్యాటకులకు దాటిన తర్వాత ప్రకృతి అందాలు ఒక్కొక్కటిగా కనువిందు చేస్తాయి. రోడ్డుకు రెండు వైపులా పచ్చటి తివాచీ పరిచినట్లుగా మల్బరీ తోటలు ఉంటాయి. స్థానికులు టెర్రాకొట్టతో తయారుచేసే విగ్రహాలు ఐయనార్స్ చూడవచ్చు. వారానికొకసారి మార్కెట్‌లో ఇవి దొరుకుతాయి.



సుబ్రమణ్యశివ స్మారక చిహ్నం

సుబ్రమణ్య శివ ధైర్యవంతుడు, గొప్ప దేశభక్తుడు. ఇతను తమిళనాడు ప్రాంతానికి చెందినప్పటికీ ఈ ప్రాంతంలోని యువకులకు స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో ముందుండి నడిపించాడు. దెబ్బలు తిన్నాడు. జైలుకు పోయాడు. అయన మరణించిన తర్వాత జ్ఞాపకార్థంగా ఒక స్మారకచిహ్నాన్ని పెన్నాగరం గ్రామము లోనే ఏర్పాటు చేశారు.

సినిమా సందడి :

సినిమాలలో 'హోగేనక్కల్' జలపాతాలు మనకి చాలా సన్నివేశాలలో కనిపిస్తాయి. విదేశాలలో పాటలు, రొమాంటిక్ సన్నివేశాలు తీసేకన్నా ఇక్కడే తెరకెక్కించేందుకు దక్షిణ భారతావని నిర్మాతలు ఆసక్తి చూపిస్తారు. అందునా యాక్షన్ సన్నివేశాలకు, జలపోరాటాలకు ఇక్కడ తెప్పలపై నుంచి చిత్రీకరణ పెట్టింది పేరుగా నిలచిందనే చెప్పాలి.

హొగెనక్కల్‌కి ఇలా చేరుకోవాలి

హొగెనక్కల్ జలపాతానికి చేరుకోవటానికి సరైన మార్గం బెంగళూరు. తమిళనాడు రాష్ట్రంలో ఉన్నా.. బెంగళూరు నుంచి ఇక్కడికి చేరుకోవడం సులభం. బెంగళూరు వరకు విమానం, రైలు మార్గాల్లో చేరుకోవాలి. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా 180 కిలోమీటర్లు పోతే హొగెక్కల్ చేరుకోవచ్చు. ఈ ప్రాంతానికి 115 కిలోమీటర్లు దూరంలో ఉన్న సేలం వరకు రైలు మార్గం ద్వారా వెళ్లి అక్కడి నుంచి టాక్సీలో, బస్సులో హొగెక్కల్ చేరుకోవచ్చు. బెంగళూరు నుండి నాలుగు గంటలలో, చెన్నై నుంచి ఆరు గంటలలో, సేలం నుంచి రెండు గంటలలో, ధర్మపురి నుంచి గంటలో ఇక్కడికి చేరుకోవచ్చు.

– సత్యగోపాల్, హైదరాబాద్

బుల్లెట్ దేవుడు

భారత పురాణాల ప్రకారం మనకు ముక్కోటి దేవతలు ఉన్నారు. వీరి పేరు పై దేవాలయాలు ఉంటాయి. ఈ ముక్కోటి దేవతలకు అదనంగా భారత దేశంలో కొన్ని ప్రత్యేక దేవాలయాలు ఉన్నాయి.ఒక చోట రాయల్ ఎన్ ఫీల్డ్ ను దేవుడిగా భావించి పూజిస్తున్నారు. మరో చోట కాళీమాతకు విస్కీని నైవేద్యంగా అందజేస్తున్నారు.

రాజస్థాన్ రాష్ట్రంలోని జోద్‌పూర్‌కు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న బండాయి అనే గ్రామంలో ఈ బులెట్ బాబా దేవాలయం ఉంది. ఇక్కడ ప్రధానంగా పూజలు అందుకునేది ఒక ఎన్ ఫీల్డ్ ద్విచక్రవాహనం అంటే ఆశ్చర్యం కలగక మానదు. ఈ వాహనానికి పూజలు చేయడం వల్ల ఎటువంటి రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా ప్రయాణం సుఖమయమవుతుందని ఇక్కడి వారు భావిస్తారు.

స్థానిక ఓం బన్న అనే యువకుడు ఈ బులెట్ పై వెలుతూ రోడ్డు ప్రమాదంలో చనిపోయాడని స్థానికుల కథనం. అప్పటి నంచి అతని ఆత్మ ఈ వాహనంలో ఉందని దీనికి పూజ చేస్తే ప్రమాద రహితంగా తమ ప్రయాణం సాగుతుందని వారు నమ్ముతున్నారు.



విస్కీ నైవేద్యం



మధ్య ప్రదేశ్‌లోని ఉజ్జయిన్‌లో కాలభైరవ దేవాలయం ఉంది. పూజలో భాగంగా భక్తులు ఇచ్చిన మద్యాన్ని ఒక సాసర్‌లో వేసుకుని గుడిలోని పూజారి కాళీ మాత విగ్రహం దగ్గరకు తీసుకువెళుతాడు. అందులో మూడు వంతుల మద్యం సదరు విగ్రహం తాగుతుందని మిగిలినది భక్తులకు ప్రసాదంగా అంద జేస్తారు. భక్తుల ముందే జరిగే ఈ తతంగం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది.

లవ్లీ కపుల్ నాగచైతన్య-సమంత జంటగా ప్రొడక్షన్ నెం.2



షైన్ స్క్రీన్స్ తమ సంస్థ నుంచి రాబోయే రెండో చిత్రాన్ని ఎనౌన్స్ చేసింది. యువ సామ్రాట్ నాగచైతన్య, సమంత జంటగా.. 'నిన్ను కోరి' లాంటి ఫీల్ గుడ్ ఫిలిమ్ తో డైరెక్టర్ గా పరిచయమైన శివ నిర్వాణ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందనుంది. "ఏమాయ చేసావే, మనం" లాంటి సూపర్ హిట్ చిత్రాల అనంతరం చైతూ-సామ్ కలిసి నటిస్తున్న చిత్రం కావడం,

ముఖ్యంగా పెళ్ళైన తర్వాత ఈ జంట కలిసి వెండితెరపై కనిపించనుండడం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

ఈ సందరేంగా చిత్ర నిర్మాతలు సాహు గారపాటి-హరీష్ పెద్ది మాట్లాడుతూ.. "నాగచైతన్య-సమంత జంటగా నటిస్తున్న ఈ చిత్రం త్వరలో సెట్స్ కి వెళ్లనుంది.

మా సంస్థ నిర్మాణ సారథ్యంలో రూపొందుతున్న "కృష్ణార్జున యుద్ధం" ఏప్రిల్ లో విడుదలకు సిద్ధమవుతొంది. నాగచైతన్య-సమంతల కాంబినేషన్ చిత్రానికి సంబంధించిన పూర్తి సమాచారం, నటీనటులు మరియు సాంకేతిక నివుణుల వివరాలు త్వరలో వెల్లడిస్తాం" అన్నారు!!

రామ్,దిల్‌రాజు కాంబినేషన్‌లో హలో గురు ప్రేమ కోసమే ప్రారంభం



ఎనర్జిటిక్ స్టార్ రామ్ హీరోగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ నిర్మాణంలో త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో కొత్త చిత్రం ఈరోజు హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఎర్నేని నవీన్, స్రవంతి రవికిషోర్ స్క్రిప్ట్‌ను డైరెక్టర్‌కు అందించారు. ముహూర్తపు సన్నివేశాకి అనిల్ రావిపూడి కెమెరా స్విచాన్ చేయగా, వంశీ పైడిపల్లి క్లాప్ కొట్టారు. హరీశ్ శంకర్ ముహూర్తపు సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. రామ్ సరసన అనుపమ పరమేశ్వరన్ నటిస్తున్న ఈ చిత్రంలో ప్రకాశ్ రాజ్ కీలకపాత్రలో నటిస్తున్నారు.


ఈ మార్చి 12 నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. దేవిశ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీత సారథ్యం వహిస్తున్నారు. విజయ్ కె.చక్రవర్తి సినిమాటోగ్రఫీ, సినిమా చూపిస్త మావ, నేను లోకల్ వంటి వరుస విజయాలు తర్వాత త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో వస్తోన్న సినిమా కావడంతో పాటు.. దిల్‌రాజు, రామ్‌ల పవర్ ఫుల్ కాంబినేషన్ లో రూపొదుతున్న చిత్రం కానుండటంతో సినిమాపై మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయి. బెజవాడ ప్రసన్నకుమార్ మాటలు.. రచన సహకారం సాయికృష్ణ అందిస్తున్నారు. త్వరలోనే సినిమాకు సంబంధించిన మిగతా వివరాలను తెలియజేస్తామని చిత్ర యూనిట్ తెలియజేసింది!!

సోషల్ మీడియా వ్యసనంగా మారింది!



కథానాయకుడు విజయ్ దేవరకొండకు నాకు మధ్య ఎలాంటి సమస్యలు లేవు. ప్రస్తుతం ఇతర చిత్రాల షూటింగ్‌లతో బిజీగా వుండటం వల్ల ఆయన ఈ చిత్ర ప్రచారానికి రావడం లేదు. విజయ్ మాకు ఎల్లవ్పుడూ అన్ని విధాలా సహకరించాడు. ఆయనతో సినిమా చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు శ్రీధర్ మర్రి. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం ఏ మంత్రంవేసావే. చిన్నతనం నుంచి సినిమాలతో పాటు స్టోరీస్ అంటే చాలా ఆసక్తి వుండేది.

నా స్వస్థలం హైదరాబాద్. అయితే మా కుటుంబం కొన్ని కారణావల్ల బెంగళూరులో స్థిరపడింది. ఇంజినీరింగ్ పూర్తి చేసిన తరువాత మాస్టర్స్ ఇన్ ఇండస్ట్రీయల్ డిజైన్ చేశాను. ఆ తరువాత కోల్‌కొతాలో ఐఏఎమ్ చేశాను. ఇ న్ఫోసిస్‌లో వైస్‌ప్రెసిడెంట్‌గా 15 ఏళ్లు పనిచేశాను. నేనున్న రంగం వేరు కావడంతో సినిమా రంగంవైపు ద ష్టి సారించలేకపోయాను. అయితే కెరీర్‌లో స్థిరపడిన తరువాత సినిమా చేయాలనే కోరికను నెరవేర్చుకోవాలనే సంకల్పంతో సినిమా చేయాలని ఓ కథ రాసుకున్నాను. అదే ఏ మంత్రంవేసావే. సోషల్ మీడియా పిచ్చిలో మన చుట్టూ నిత్యం జరిగే సంఘటనలను తీసుకుని కథ చేసుకున్నాను. మన చుట్టూ వున్న వాళ్లతో కాకుండా ప్రతీ ఒక్కరు నిత్యం సెల్‌ఫోన్‌లో మునిగితేలుతున్నారు. ఈ పిచ్చిలో ప్రతీ చిన్న విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం మొదలైంది. సోషల్ మీడియా మోజులో భావోద్వేగాల్ని, బంధాల్ని మర్చిపోవడం వేలం వెర్రిగా మారింది. దీన్నే ప్రధాన ఇతివ త్తంగా చేసుకుని యూత్‌కు చెప్పాలనుకున్నాను. ఉద్యోగం చేస్తూ సినిమా చేయడం వల్ల కొంత ఆలస్యమైంది. ఈ సమయంలోనే విజయ్ చేసిన పెళ్లిచూపులు, అర్జున్‌రెడ్డి చిత్రాలు సూపర్‌హిట్ అయ్యాయి. ఇక ఈ సినిమా పూర్తయిన తరువాత చాలా మంది డిస్ట్రిబ్యూటర్‌లను సంప్రదించాను. కానీ ఎవరూ దీన్ని విడుదల చేయడానికి ఆసక్తిని కనబరచలేదు. ఆ సమయంలో ఈ చిత్రం కథ నచ్చి ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి మల్కావురం శివకుమార్ ముందుకొచ్చారు!!



ఈనెల 16న నయనతార కర్తవ్యం

దక్షిణాది అన్ని భాషల్లో నటించి స్టార్ హీరోయిన్ నయనతార ప్రధాన పాత్రలో గోపి నైనర్ దర్శకత్వం లో శివ లింగ, విక్రమ్ వేధా వంటి సూపర్ హిట్ చిత్రాలను అందించి, నార్త్ స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత శరత్ మరార్ సంయుక్తం గా ట్రైడెంట్ ఆర్ట్స్ పతాకం పై తమి ళం లో ఇటీవలే విడుదలై సూపర్ హిట్ గా నిలిచిన ఆరమ్ చిత్రాన్ని తెలుగు లో కర్తవ్యం పేరుతో విడుదల చేస్తున్నారు.

ఇది ఒక పొలిటికల్ డ్రామా చిత్రం. నయనతార ఒక డిస్ట్రిక్ట్ కలెక్టర్ గా పాత్రలో లీనమై నటించారు. తెలుగు లో ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి 16న విడుదల చేస్తున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఈ చిత్రం యెక్క మెదటి లుక్ టీజర్ ని విడుదల చేసారు. తమిళం లో విడుదలైన ఈ చిత్రం నయనతార కు లేడి సూపర్‌స్టార్ ఇమేజ్ ని తెచ్చిపెట్టింది.

ఈ సంద ర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ నయనతార కెరీర్ లోనే పెద్ద విజయం సాధించిన ఈ సినిమా తెలుగు లో కూడా మంచి విజయం సాధిస్తుంది అని నమ్మకం మాకు ఉంది. నిత్యం మనం న్యూస్ ఛానల్ లో చూస్తున్న బోరు భావిలో ఆడుకుంటున్న పిల్లలు పడిపోతే, అక్కడ జరుగుతున్న ఆపరేషన్ కథా వస్తువుగా తీసుకుని రియలిస్టిక్ గా ప్రతి ఒక్కరి హ్రుదయం తడిసేలా అద్భుతమైన నేరేషన్ తో దర్శకుడు గోపి నైనర్ తెరకెక్కించాడు. ఈ చిత్రానికి జీబ్రాన్ సంగీతం అందిస్తున్నారు!!



ఈ నెల 16న దండుపాళ్యం 3

ఈ చిత్రంలో ప్రముఖ హీరోయిన్ పూజా గాంధీ కీలకపాత్ర పోషించారు. థియేటర్ ఆర్ట్స్ యాక్టర్స్ రవికాలే, మకరందన్ దేశ్ పాండే తదితరులు ఈ చిత్రంలో నటించారు. ఓ తొమ్మిది మంది నూతన నటీనటులతో దండుపాళ్యం చిత్రాన్ని 3 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కించాడు దర్శకుడు శ్రీనివాస రాజు. ఉన్నది ఉన్నట్లుగా చూపించే ప్రయత్నంలో భాగంగా కొద్దీగా బోల్డ్ గా ఈ సినిమాను తెరెక్కించి అప్పట్లో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు దర్శకుడు. హింసాప్రేరేపిత సన్నివేశాలు ఉన్నాయని ఈ చిత్రప్రదర్శన ఆపేయాలంటూ కన్నడనాట పెద్ద ఎత్తున ఆందోళన జరగడం దండుపాళ్యంకు మరింత ఊవును ఇచ్చింది, అన్ని భాషల్లో కలిపి దాదావు 40 కోట్లకి పైగా గ్రాస్ ను వసూళ్ చేసింది ఈక్రైమ్ థ్రిల్లర్. ఈ రెండు భాగాలు తరువాత డైలాగ్ కింగ్ సాయికుమార్ సోదరుడు రవిశంకర్ కన్నడనాట యాక్టర్ గా బిజీ అయ్యాడు. ఓ వైవు తన గంభీరమైన గాత్రంతో డబ్బింగ్ ఆర్టిస్ట్ గా పేరు తెచ్చుకున్న రవిశంకర్, దండుపాళ్యం సీరిస్ తో నటుడిగా కూడా మరో మెట్టు ఎక్కాడు.

దండుపాళ్యం 2లో కన్నడ హాట్ బ్యూటీ సంజనా కూడా నటించింది. మూడో భాగంలో కూడా మొదటి రెండు భాగాల్లో నటించిన నటీనటుల్నే తీసుకొని దండుపాళ్యం 3ని రెడీ చేశాడు దర్శకుడు శ్రీనివాస రాజు. మార్చి 16న విడుదల కాబోతున్న దండుపాళ్యం 3తో ఈ ట్రాయాలజీకి ఫుల్ స్టాప్ పెడుతున్నట్లుగా దర్శకుడు ప్రకటించారు.

ఈ సక్సెస్ ఫుల్ సీరిస్ లో లేటెస్ట్ పార్ట్ ని శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి ఆశిస్సులతో సాయి కృష్ణ ఫిల్మ్స్ సమర్పణలో శ్రీ వాడపల్లి వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్స్ పై శ్రీనివాస్ మీసాల, రజని తాళ్లూరి, సాయి కృష్ణ పెండ్యాల సంయుక్తంగా తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు!!

సిజి కారణం గానే తొలికిరణం ఆలస్యం



సువర్ణ క్రియేషన్స్ పతాకం పై జాన్ బాబు దర్శకత్వం లో సీనియర్ హీరో భానుచందర్ ముఖ్య పాత్ర చేయగా పి.డి. రాజు యేసు క్రీస్తు రోల్ పోషిస్తున్న చిత్రం "తొలికిరణం". ఈ చిత్రం అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధంగా ఉంది ఈ సందర్బంగా భానుచందర్ మాట్లాడుతూ తొలికిరణం అంటే 'ఫస్ట్ లైట్' అని అర్థం. తొలికిరణం ఆయన చనిపోయి 3 రోజుల తరువాత బ్రతికి వచ్చి ఏం చేసాడు. భక్తులకు ఏం బోధించాదు అనే కాన్సెప్ట్ తో వస్తున్న మొదటి సినిమా ఇజరయిల్ దేశానికి వెళ్లి రీసెర్చ్ చేసి మరీ తీసిన సినిమా ఇది. ఇక క్రీస్తు పాత్రలో పిడిరాజు ఒదిగి పోయారు. డైరెక్టర్ జాన్ బాబు మాటాడుతూ ఈచిత్రం లో గ్రాఫిక్స్ 45 మినిట్స్ ఉండటం అందుకు లండన్ లో వర్క్ జరగటం మూలానే సినిమా విడుదల ఆలస్యం అవుతోంది!!

అమర్ అక్బర్ ఆంటోనీ చిత్ర ప్రారంభం



మాస్ మహారాజా రవితేజ, ఎంటర్ టైన్మెంట్ కి కేరాఫ్ అడ్రస్ లాంటి శ్రీనువైట్లల క్రేజీ కాంబినేషన్ లో "దుబాయ్ శీను" తర్వాత మళ్లీ కలిసి చేయబోతున్న చిత్రం "అమర్ అక్బర్ ఆంటోనీ". రవితేజ సరసన అను ఎమ్మాన్యుల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో ప్రొడక్షన్ నెం. 6గా రూపొందుతుండగా.. ఈ చిత్రం ప్రారంభోత్సవం నేడు (మార్చి 8) హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. రవితేజ బౌండెడ్ స్క్రిప్ట్ ను దర్శకుడు శ్రీనువైట్లకు అందించారు. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీనువైట్ల మాట్లాడుతూ.. "నా హీరో రవితేజతో మళ్లీ ఇన్నాళ్ల తర్వాత కలిసి చేయబోతున్న చిత్రం. షూటింగ్ మొత్తం యునైటెడ్ స్టేట్స్ లోనే చేస్తాం. అత్యధిక శాతం అమెరికాలో చిత్రీకరణ జరుపుకోనున్న మొట్టమొదటి చిత్రమిది. కష్టతరమైన ఈ భారీ షెడ్యూల్స్ ను చాలా జాగ్రత్తగా ప్లాన్ చేసిన మా నిర్మాతలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. స్టార్ కమెడియన్ కమ్ హీరో సునీల్ ఈ చిత్రంలో ఫుల్ లెన్త్ కామిక్ రోల్ ప్లే చేయనున్నారు. నిన్నటితరం కథానాయకి లయ మరియు ఆమె కుమార్తె శ్లోక కూడా ఈచిత్రంలో కీలకపాత్ర పోషించనుండడం విశేషం. ఈ చిత్రంలో రవితేజ తనయుడు మహాధన్ మరో ముఖ్యపాత్ర పోషించనుండడం ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది" అన్నారు. చిత్ర నిర్మాతలు నవీన్ యెర్నేని వై.రవిశంకర్ మోహన్ చెరుకూరి మాట్లాడుతూ.

"మా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థకి "అమర్ అక్బట్ ఆంటోనీ" చాలా స్పెషల్ ప్రాజెక్ట్. రవితేజ సరసన గ్లామరస్ హీరోయిన్ అను ఎమ్మాన్యుల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం రెగ్యులర్ షూట్ త్వరలో ప్రారంభం అవుతుంది

విడుదలకు సిద్ధమైన అభిమన్యుడు



మాస్ హీరో విశాల్ కథానాయకుడిగా పి.ఎస్.మిత్రన్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అభిమన్యుడు'. ఎం.వురుషోత్తమన్ సమర్పణలో హరి వెంకటేశ్వర పిక్చర్స్ పతాకంపై జి.హరి ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేయను న్నారు.యూత్‌స్టార్ నితిన్ విడుదల చేసిన మొదటి పాట ఈ చిత్రంలోని మొదటి పాటను యూత్‌స్టార్ నితిన్ ఈరోజు సాయంత్రం 5 గంటలకు విడుదల చేశారు. 'తొలి తొలిగా తొలకరి చూసి పిల్లాడ్నై.. విప్పారిన కన్నుల్తో లోకాన్నే చూశా..' అంటూ సాగే ఈ పాటను శ్రేష్ట రచించగా, యువన్ శంకర్ రాజా సంగీత సారథ్యంలో జితిన్‌రాజ్ ఆలపించారు. ఈ సందర్భంగా హరి వెంకటేశ్వర పిక్చర్స్ అధినేత జి.హరి మాట్లాడుతూ "హీరో నితిన్‌గారు ఈ చిత్రంలోని మొదటి పాటను విడుదల చేశారు. యువన్ శంకర్‌రాజా అద్భుతమైన సంగీతాన్ని అందించారు. విశాల్ కెరీర్‌లోనే హయ్యస్ట్ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాకి సంబంధించిన షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. త్వరలోనే ఈ చిత్రాన్ని విడుదల చేస్తాం" అన్నారు. మాస్ హీరో విశాల్, సమంత, యాక్షన్ కింగ్ అర్జున్‌తోపాటు భారీ తారాగణం ఈ చిత్రంలో నటిస్తోంది.

ఈ చిత్రానికి సంగీతం: యువన్ శంకర్‌రాజా, సినిమాటోగ్రఫీ: జార్జి సి. విలియమ్స్, ఎడిటింగ్: రూబెన్, ఫైట్స్: దిలీప్ సుబ్బరాయన్, ఆర్ట్: ఉమేష్ జె.కుమార్, మాటలు: రాజేష్ ఎ.మూర్తి, సహ నిర్మాత: ఇ.కె.ప్రకాశ్, నిర్మాత: జి.హరి, దర్శకత్వం: పి.ఎస్.మిత్రన్!!

విజయదేవరకొండ నోటా

విజయ్ దేవరకొండ హీరోగా మెహరీన్ హీరోయిన్‌గా 'ఇంకొ క్కడు' ఫేమ్ ఆనంద్ శంకర్ దర్శకత్వంలో స్టూడియో గ్రీన్ పతాకంపై కె.ఇ.జ్ఞాన వేల్‌రాజా నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం. 14 చిత్రానికి 'నోటా' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను గురువారం సాయంత్రం 5 గంటలకు విడుదల చేశారు.విజయ్ దేవరకొండ, మెహరీన్ జంటగా నటిస్తున్న ఈ చిత్రం లో సత్యరాజ్, నాజర్ ముఖ్య పాత్రలు పోషిస్తుండగా ఈ చిత్రానికి సంగీతం: సి.ఎస్. శ్యాం, కెమెరా: శాంత, ఆర్ట్: కిరణ్, కాస్ట్యూమ్ డిజైనర్: శ్రావ్య, దర్శకత్వం: ఆనంద్ శంకర్, నిర్మాత: కె.ఇ. జ్ఞానవేల్ రాజా!!



దెయ్యం చెప్పిన కథ ఆడియో విడుదల



ఆరాధ్య ప్రొడక్షన్స్ పతాకంపై, శివ, సుప్రియ, సురేష్‌జెండా,సునీల్, పద్మ ముఖ్య నటినటులుగా, ప్రదీప్‌రాజ్ దర్శకత్వంలో, పెనాక దయాకర్‌రెడ్డి నిర్మిస్తున్న చిత్రం "దెయ్యం చెప్పిన కథ". నవీన్ జె.సంగీత దర్శకత్వంలో రూపొందిన పాటలు ఫిలిం చాంబర్‌లో ఘనంగా విదుదలయ్యాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన ప్రముఖ దర్శకులు సాగర్,నిర్మాతలు రామ సత్యన్నారాయణ ,సాయి వెంకట్‌లు సంయుక్తంగా ఆడియో బిగ్ సిడిని ఆవిష్కరించారు. చిత్ర దర్శకుడు ప్రదీప్‌రాజ్ , నిర్మాత పి.దయాకర్ రెడ్డి మాట్లాడుతూ: తొలి ప్రయత్నంగా మేము కష్టపడి చేసిన ఈ సినిమా అందరికి నచ్చుతుంది. ఇందులో నటించిన నటీ నటులు ,టెక్నీషియన్స్ అందరూ బాగా కొపరేట్ చేసారు.పాటలు రిచ్ గా తెరకెక్కించాము ఎందులోను రాజి పడకుండా సినిమా ను తెరకెక్కించాము!!




వేతనం కోల్పోయిన జవానుకు ఊరట

- ప్రధాని జోక్యంతో శిక్ష ఉపసంహరణ
- పరేడ్‌లో ప్రధానిని గౌరవించని జవాను
- వేతనంలో ఏడు రోజుల కోత
- గత నెల 21న ఘటన

కోలకతా : పరేడ్‌లో ప్రధాని నరేంద్ర మోడీని అవమానించారని ఆరోపిస్తూ బిఎస్ఎఫ్ జవాను ఒకరి వేతనంలో ఏడు రోజుల జీతాన్ని కట్ చేస్తూ విధించిన శిక్షను బిఎస్ఎఫ్ ఉపసంహరించుకుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నారు. ఫిబ్రవరి 21న పశ్చిమ బెంగాల్‌లోని మహత్‌పూర్ బిఎస్ఎఫ్ 15వ బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌లో రోజువారీ నిర్వహించే పరేడ్‌లో పాల్గొన్న కానిస్టేబుల్ సంజీవ్ కుమార్ రిపోర్టు ఇస్తూ మోడీ ప్రోగ్రాం అని పేర్కొన్నాడు. మోడీకి ముందు గౌరవసూచకంగా ఉపయోగించే ఆనరబుల్, శ్రీ వంటి పదాలను ఉపయోగించకపోవడంతో బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ అనూప్ లాల్ భగత్ తీవ్రంగా పరిగణించారు. అతడి వేతనంలో ఏడు రోజుల కోత విధించారు. కమాండింగ్ ఆఫీసర్ నిర్ణయంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం కావడంతో విషయం ప్రధాని మోడీ దృష్టికి వెళ్లింది. స్పందించిన మోడీ ఆ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడంతో వాటిని వెనక్కి తీసుకున్నారు.

నాకు స్ఫూర్తిగా నిలిచిన మహిళ ఆమే



- మేకల్ని అమ్మి మరుగుదొడ్డి నిర్మించుకున్న కున్వర్ బాయి
- ప్రతి ఒక్కరి మనసులో ఆమె ఉండిపోతారు
- ప్రతి వారూ తమకు స్ఫూర్తి ఇచ్చిన మహిళ గురించి తెలియజేయాలి
- మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని స్పందన
- సరిగ్గా జీన్స్ వేసుకోలేరు ఆడపిల్లల్ని కాపాడతారా?
- రాజస్థాన్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీని 106 ఏళ్ల మహిళ కదిలించారు. ఆమె గురించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్వయంగా మోడీయే పది మందికి ట్విట్టర్ ద్వారా తెలియజేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన సదరు వృద్ధురాలు తనకు స్ఫూర్తి ఇచ్చారని మోడీ చెబుతూ, అదే విధంగా ప్రతి ఒక్కరూ తమకు స్ఫూర్తి ఇచ్చిన మహిళ గురించి తెలియజేయాలని సూచించారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కున్వర్ బాయి (106) తన జీవనాధారమైన మేకలను అమ్మేసి మరుగుదొడ్డి నిర్మించేందుకు ఆ డబ్బులను ఖర్చు చేసింది. ఆమె స్వగ్రామంలో తొలి మరుగుదొడ్డి కున్వర్ బాయి నిర్మించడం కావడం విశేషం. అందుకు అయిన ఖర్చు రూ. 22 వేలు. స్వచ్ఛ భారత్‌కు ఆమె అందించిన సేవలు మరచిపోలేనివిగా మోడీ పేర్కొన్నారు. ఆమె గొప్ప చర్య తనను ఎంతో ప్రభావితం చేసిందని తెలిపారు. ఛత్తీస్‌గఢ్ పర్యటనలో కున్వర్ బాయిని కలసి ఆశీర్వచనాలు అందుకున్న సందర్భాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. కున్వర్ బాయి ఈ ఏడాది మొదట్లో మరణించారు. బాపూజీ స్వచ్ఛ భారత్ కల సాకారం కోసం పాటు పడే ప్రతి ఒక్కరి మనసులో ఆమె జీవించే ఉంటారని ప్రధాని మోడీ పేర్కొన్నారు.



ఆరడుగుల ఆజానుబాహులు కావాలని ప్రతి ఆడపిల్ల కోరుకుంటుంది. కానీ ఇప్పుడు అలాంటి ఆజానుబాహులు కనిపించడంలేదని అంటున్నారు రాజస్థాన్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సుమన్ శర్మ. గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జైపూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ, సరైన జీన్సులు వేసుకోలేని అబ్బాయిలు తమ సోదరీమణులను ఎలా కాపాడు కోగలుగుతారని ప్రశ్నించారు. 'ఒకప్పుడు ఆరడుగుల ఆజాను బాహుల కోసం అమ్మాయిలు కలలు కనేవారు. కానీ ఇప్పుడు అలాంటి అబ్బాయిలే కనిపించడం లేదు. అందరూలో వెయిస్ట్ (నడుము కిందికి ఉండే) జీన్స్ వేసుకుంటున్నారు. సరిగ్గా జీన్స్ వేసుకోవడం తెలియని అబ్బాయిలు తమ సోదరీమణులను ఎలా కాపాడతారు? జీరో సైజ్ అనేది కేవలం అమ్మాయిలకే ఉండేది. కానీ అబ్బాయిలకు ఏమైంది? చెవి పోగులు పెట్టుకుంటూ అచ్చం అమ్మాయిల్లాగే తయారవుతున్నారు. ఇందుకు నేను వారినేమీ విమర్శించడం లేదు. ఈ తీరు మారాలి అంటున్నాను. వారిని మగాళ్లలా తీర్చిదిద్దాలి. ఆ బాధ్యత తల్లిదండ్రుల పైనే ఆధారపడి ఉంటుంది. అదే విధంగా స్వేచ్ఛ పేరుతో ఆడపిల్లలు హద్దులు మీరి ప్రవర్తించకూడదు. సమాజంలో మగవారికి ఎంత హక్కు ఉందో ఆడవారికి అంతే ఉండాలి' అని అన్నారు.



విద్యార్థినులు సల్వార్ కమీజ్ వేసుకోవాలి

రాజస్థాన్‌లోని అన్ని కళాశాలల్లో చదివే ఆడపిల్లలు సల్వార్ కమీజ్ దుస్తులు లేదా చీరలు ధరించాలని అక్కడి కళాశాలల యాజమాన్యాలు ఆదేశిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని అన్ని కళాశాలలకు కమిషనరేట్ ఓ లేఖ రాసింది. విద్యార్థులు ఎలాంటి రంగుల దుస్తులు వేసుకురావాలో నిర్ణయించే హక్కు కళాశాల ప్రధానోపాధ్యాయులకే ఉండాలని లేఖలో పేర్కొన్నారు. దీనిపై ఈ నెల 12 లోగా స్పందించాలని కోరాయి.

రాహుల్ నవ కాంగ్రెస్ నినాదం



సింగపూర్: కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ గురువారం సింగపూర్‌లో భారత సంతతికి చెందిన సీఈఓలతో భేటీ అయ్యారు. ఉపాధి కల్పన, పెట్టుబడులు సహా పలు వాణిజ్య అంశాలపై సీఈఓల సమావేశంలో రాహుల్ చర్చించారు. 2012 నుంచి కాంగ్రెస్ పార్టీ పలు ఎదురుదెబ్బలు తిన్నదని, వాటి పరిణామాలను ఇప్పుడు చూస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. తాము ఇప్పుడు పార్టీ ప్రక్షాళనతో ముందుకు వచ్చామని, నవ కాంగ్రెస్‌తో నూతన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు. పాలక బీజేపీకి శాంతి, సౌభ్రాతృత్వంపై విశ్వాసం లేదని, కాంగ్రెస్ పార్టీకి వ్యవస్థను సమన్వయంతో నడిపేలా చూసే బాధ్యత ఉన్నదని చెప్పుకొచ్చారు. గ్రామాల నుంచి నగరాలకు వలసలు ప్రధాన సవాల్‌గా ముందుకు వచ్చిందన్నారు.

సి అంటే చోర్!

ఝార్ఖండ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చెబుతున్న పాఠాలు



రాంచీ : ఝార్ఖండ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో బోధనలు ఎంత దారుణంగా ఉన్నాయో కళ్లకు కట్టే కథనాన్ని ప్రముఖ జాతీయ మీడియా జీన్యూస్ చానల్ ప్రసారం చేసింది. ఎ అంటే యాపిల్, బి అంటే బాల్, సి అంటే క్యాట్ అని చెప్పడం విన్నాం. కానీ, ఝార్ఖండ్ రాష్ట్రంలోని కుతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సి ఫర్ అంటే పిల్లలకు ఏం చెబుతున్నారో తెలిస్తే నోరు వెళ్లబెట్టాల్సిందే. సి అంటే చోర్ (దొంగ) అని, చాచా నెహ్రూ (దేశ మాజీ ప్రధాని) చోర్ లకు ప్రధాన మంత్రి అని అక్కడి టీచర్ బోర్డుపై రాసి పిల్లలకు చెప్పడం, ఏమీ తెలియని చిన్నారి విద్యార్థులు టీచర్ చెప్పినట్టు తిరిగి అప్పజెప్పడాన్ని వీడియోలో వినవచ్చు. బ్రాహ్మిణ్స్ అంటే బూర్బక్ (మూర్ఖులు) అని ఆ టీచర్ పలికించడం గమనించవచ్చు. అయితే, ఈ పాఠాల గురించి తమకు తెలియదని, దీనిపై విచారణ జరుపుతామని విద్యా శాఖాధికారులు చెప్పడం ఆశ్చర్యకరం. ఝార్ఖండ్, బీహార్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో గురువులకు పాఠ్యాంశాలపై కనీస అవగాహన కూడా లేదని ఎన్నో సార్లు రుజువైన విషయమే.


హెల్మెట్ ధరించని బైక్‌ను చేజ్ చేసిన పోలీసులు

కిందపడి యువతి మృతి



తిరుచ్చి : తన భర్తతో కలసి బైక్‌పై వెళు తున్న ఓ యువతి పోలీసుల అత్యుత్సాహం కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఘటన తమిళనాడులోని తిరుచ్చి జిల్లాలో జరిగింది. మరిన్ని వివరాల్లోకి వెళితే, ఇక్కడి తిరువెరుంబూరు చెక్ పోస్టు వద్ద వాహనా లను తనిఖీలు చేస్తున్న పోలీసులు రాజా అనే యువకుడు, ఆయన భార్య వస్తున్న బైక్‌ను ఆపేందుకు ప్రయత్నించారు. తలపై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న రాజా బైక్‌ను ఆపకుండా ముందుకు వెళ్లగా, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కామరాజ్ వారి వెనుక పడ్డాడు. ఈ క్రమంలో రాజా అదుపు తప్పి కిందపడగా, వెనక కూర్చున్న ఆయన భార్య దుర్మరణం పాలైంది. మద్యం తాగి ఉన్న ఇన్‌స్పెక్టర్ తన వాహనంతో రాజా బైక్‌ను ఢీకొట్టాడని కొందరు స్థానికులు ఆరోపించారు. ఇదే సమయంలో కిందపడ్డ ఆమెపై నుంచి మరో వాహనం వెళ్లినట్టు కనిపించిందని మరికొందరు చెప్పారు. ఈ ఘటనపై స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం కాగా, సదరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌ను అరెస్ట్ చేశామని, కేసును విచారిస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

సీపీఎం కార్యాలయంలో నివాసానికి దిగిన త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్



అగర్తల : సుదీర్ఘ కాలం త్రిపుర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రిగా ఏలిన మాణిక్ సర్కార్ అధికారం కోల్పోవడంతో తలదాచుకునేందుకు భార్యతో కలసి పార్టీ కార్యాలయాన్ని ఆశ్రయించారు. అగర్తలలో ఉన్న సీపీఎం కార్యాలయంలో రెండు గదుల ఫ్లాట్‌లో భార్య పంచాలి భట్టాచార్జ్‌తో కలసి బస చేశారు. మాణిక్ సర్కార్‌కు ఓ సొంత ఇల్లు కూడా లేదన్న విషయం తెలిసిందే. సీఎంగా ఉన్నంత కాలం ఆయన ప్రభుత్వ అధికారిక భవనంలో నివసించారు. 'పార్టీ కార్యాలయంలో కనీస వసతులు ఉంటాయి. ఇది అసాధారణమేమీ కాదు. మా నేతల్లో ఎక్కువ మంది నిరాడంబర జీవితాన్ని గడిపేవారే' అని త్రిపుర సీపీఎం కార్యదర్శి బిజన్ ధర్ అన్నారు. మాణిక్ సర్కార్ సతీమణి పంచాలి భట్టాచార్జ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి. ఆమెకు అగర్తలలో ప్లాట్ ఉంది. అందులో ఇల్లు కట్టించాలని బిల్డర్‌కు అప్పగించగా వివాదంలో చిక్కుకుంది. దీనితో ఆ దంపతులకు పార్టీ కార్యాలయమే దిక్కయింది.

లక్ష ద్వీప్‌కు సమీపంలో మంటల్లో చిక్కుకున్న భారీ నౌక



కవరట్టి : లక్ష ద్వీప్‌కు సమీపంలోని అరేబియా సముద్రంలో భారీ వాణిజ్య నౌక మంటల్లో చిక్కుకుంది. డెన్మార్క్‌లోని మెర్స్క్ కంపెనీకి చెందిన భారీ వాణిజ్య నౌకకు భారత సముద్ర జలాల్లో మంటలు అంటుకున్నాయి. మంగళవారం అర్ధరాత్రి చెలరేగిన మంటలు రెండు రోజులు గడుస్తున్నా అదుపులోకి రాలేదని సమాచారం అందిందని కోస్ట్ గార్డ్ తెలిపింది. దీంతో నౌకలోని 27 మంది సిబ్బందిలో 22 మందిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. అయితే, సిబ్బందిలో థాయిలాండ్‌కు చెందిన ఒకరు మరణించినట్టు సమాచారం అందిందని తెలిపారు. మరి నలుగురు సిబ్బంది ఆచూకీ తెలియాల్సి ఉందని వారు చెప్పారు. ప్రమాదానికి కారణం, ఆస్తి నష్టం వివరాలు తెలియాల్సి ఉందని కోస్ట్ గార్డ్ తెలిపింది.

రాజ్యసభ ఎన్నికల బరిలోకి అమితాబ్ సతీమణి

ఎస్పీ అభ్యర్థిగా జయా బచ్చన్?



లక్నో : అమితాబ్ బచ్చన్ సతీమణి, రాజకీయ నాయకురాలు జయా బచ్చన్ రాజ్యసభ ఎన్నికల బరిలోకి దిగనున్నారు. వచ్చే నెలలో జరగనున్న ఈ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ తరఫున ఆమె పోటీ చేయనున్నట్టు తెలుస్తోంది. 2004లో సమాజ్‌వాదీ పార్టీ తరపున తొలిసారి రాజ్యసభకు ఎన్నికైన జయా బచ్చన్ 2012లో మూడోసారి రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అమర్ సింగ్ మాట్లాడుతూ, జయా బచ్చన్ సమాజ్‌వాదీ పార్టీకి చాలా విశ్వసనీయమైన వ్యక్తి అని, ఆమె మంచి నాయకురాలిగా నిరూపించుకున్నారని అన్నారు. మరో వైపు బీఎస్పీ చీఫ్ మాయావతి తమ అభ్యర్థిగా అత్యంత నమ్మకస్థుడైన భీమ్‌రావ్ అంబేద్కర్ పేరును ప్రకటించారు. పార్టీ బేరర్లతో నిర్వహించిన సుదీర్ఘ సమావేశం అనంతరం అంబేద్కర్ పేరును మాయావతి ప్రకటించారు.

'హోదా' కోసం పార్లమెంటు ముట్టడికి యత్నం

- ఢిల్లీలో ఏపీసీసీ నాయకుల అరెస్టు
- విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్
- అరెస్టయిన వారిలో ఏపీసీసీ అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ, ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి
- ఆంధ్ర ప్రజల ఆవేదనను మోడీ సర్కార్ పట్టించుకోవడం లేదని ఆగ్రహం



న్యూఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదాను ప్రకటించడంతో పాటు విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఏపీ నేతలు ఢిల్లీలో దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. బుధవారం ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గురువారం పార్లమెంటు ముట్టడికి పిలుపు ఇచ్చింది. ఇందులో భాగంగా పార్ల మెంటు లోపలికి చొచ్చుకు పోయేం దుకు ప్రయత్నించిన నేతలను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఏపీసీసీ అధికార ప్రతి నిధి కొలనుకొండ శివాజీ, ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి నరసింహారావుతో పాటు ఆకుల శ్రీనివాస కుమార్, రాజీవ్ రతన్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు. ఆంధ్ర ప్రజల ఆవేదనను మోడీ సర్కార్ పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు.

రాజస్థాన్ కార్పొరేషన్ ఉప ఎన్నికల్లో కూడా బీజేపీకి షాక్



జైపూర్ : రాజస్థాన్‌లో బీజేపీకి మరోసారి షాక్ తగలింది. రాజస్థాన్‌లో ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో రెండు ఎంపీ స్థానాలను కోల్పోయిన బీజేపీకి తాజాగా జరిగిన లోకల్ బాడీ ఉప ఎన్నికల్లో కూడా షాక్ తగిలింది. రాజస్థాన్‌లో 21 పంచాయతీ సమితి స్థానాలకు ఉప ఎన్నికలు జరగగా అత్యధిక స్థానాలను సొంతం చేసుకుని కాంగ్రెస్ సత్తా చాటింది. వాటి వివరాల్లోకి వెళితే, ఆరు జిల్లా పరిషత్ సభ్యుల స్థానాలకు ఉప ఎన్నికలు జరగగా, నాలుగు స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోగా, బీజేపీ ఒకటి, ఇండిపెండెంట్ ఒకటి గెలుచుకున్నారు. ఇక 21 పంచాయతీ సమితి స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించగా, కాంగ్రెస్ 12, బీజేపీ 8, ఇండిపెండెంట్ ఒకటి గెలుచుకున్నారు.

సొంత జెండాను రూపొందించుకున్న కర్నాటక

- కేంద్రం ఆమోదం కోసం వెయిటింగ్
- పసుపు, తెలుపు, ఎరుపు రంగులతో కర్నాటక జెండా
- ఆమోదం తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం
- కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కోసం పంపనున్న ప్రభుత్వం



బెంగళూరు : కర్నాటక రాష్ట్ర ప్రత్యేక జెండాను ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ జెండాకు సంబంధించిన వివరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపించనుంది. ఆ తరువాత జెండాను కర్నాటక పతాకంగా అధకారికంగా ప్రకటిస్తారు. రాష్ట్ర పతాకాన్ని రూపొందించడానికి గత ఏడాది తొమ్మిది మంది సభ్యులతో కూడిన కమిటీని సిద్ధరామయ్య ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గత జూన్ 6న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారిక ఆదేశాలతో ప్యానెల్ ఏర్పాటయింది. అయితే, ఈ జెండాకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించడం అంత ఈజీ కాదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ వైరి పక్షం బీజేపీ కేంద్రంలో ఉండడమే దీనికి కారణం. మరో వైపు రాష్ట్ర జెండాను 2012లో కూడా బీజేపీ తీవ్రంగా వ్యతిరేకించింది. అప్పుడు కర్నాటకలో బీజేపీ అధికారంలో ఉంది. దేశ సమగ్రతకు రాష్ట్రాల జెండాలు విఘాతం కలిగిస్తాయని అప్పట్లోనే బీజేపీ అభిప్రాయపడింది. సొంత జెండాలను ఏర్పాటు చేసుకోవడం దేశానికి వ్యతిరేకమని తెలిపింది.

కర్నాటక సీఎం సిద్ధరామయ్యపై మాజీ డీజీపీ సంచలన వ్యాఖ్యలు

- జైలులోని శశికళకు వీవీఐపీ ట్రీట్‌మెంట్ కల్పించాలని ఆదేశించారన్న మాజీ డీజీపీ
- బేస్‌లెస్ అంటూ కొట్టిపడేసిన సిద్ధరామయ్య
- వైద్యుల సూచన మేరకే కల్పించామన్న హోమ్ మంత్రి

బెంగళూరు : క్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై జైళ్ల శాఖ మాజీ డీజీపీ హెచ్ఎన్ఆర్ రావు సంచలన ఆరోపణలు చేశారు. అక్రమాస్తుల కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న అన్నా డీఎంకే నేత శశికళకు జైలులో వీవీఐపీ ట్రీట్‌మెంట్ ఇవ్వాలని సీఎం ఆదేశాలు జారీ చేశారని వ్యాఖ్యానించి కలకలం రేపారు. జైలులో ఉన్న శశికళకు మంచం, బెడ్, తలగడ తదితర సౌకర్యాలు సమకూర్చాలని సిద్ధరామయ్య ఆదేశించారని పేర్కొన్నారు. హెచ్ఎన్ఆర్ రావు ఆరోపణలపై కలకలం రేగడంతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. రావు వ్యాఖ్యలను ఖండించారు. శశికళకు సకల సౌకర్యాలు సమకూర్చాలని తాను ఎప్పుడూ అధికారులను ఆదేశించలేదని తేల్చి చెప్పారు. శశికళను పరామర్శించేందుకు వచ్చిన ఓ ప్రతినిధి బృందం శశికళకు కనీస సౌకర్యాలు కూడా అందించడం లేదని ఫిర్యాదు చేసిందని, దీంతో ప్రిజన్ మాన్యువల్ ప్రకారం అందాల్సిన సౌకర్యాలను అందించాలని మాత్రమే తాను ఆదేశించానని చెప్పారు. జైళ్ల శాఖపై వస్తున్న ఆరోపణలపై విచారణకు ఆదేశించడంతోనే రావు తనపై ఈ ఆరోపణలు చేశారని సీఎం పేర్కొన్నారు. ఆయన ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని కొట్టిపడేశారు. కాగా, హోమ్ శాఖ మంత్రి రామలింగారెడ్డి మాట్లాడుతూ, వైద్యుల ఆదేశాల ప్రకారమే



శశికళకు ఆ సౌకర్యాలు కల్పించినట్టు చెప్పారు.

మోడీకి గడ్డు కాలమే... అందరూ దూరమవుతారు

- శివసేన సంచలన వ్యాఖ్య
- ఈ పరిణామాన్ని ముందే ఊహించాం
- భాగస్వామ్య పార్టీలను ఎలా చూసుకోవాలో బీజేపీకి తెలియదు
- ఇక ఒక్కో పార్టీ వైదొలగుతుంది
- శివసేన నేత సంజయ్ రౌత్
- మాకూ ప్రత్యేక హోదా ఇవ్వాలని మరో మిత్రపక్షం డిమాండ్
- బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని నితీష్ కుమార్ డిమాండ్
- గతంలో పలు మార్లు ఇదే డిమాండ్ చేసిన నితీష్
- షాకైన బీజేపీ కీలక నేతలు
- కేరళలో గాంధీ విగ్రహం, తమిళనాట అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసం
- ఆగని విగ్రహాల విధ్వంసం
- కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన మోడీ
- అయినా వినని ఆందోళనకారులు



ముంబయి : ఎన్డీయేలో భారతీయ జనతా పార్టీకి ప్రధాన భాగస్వామ్య పక్షాల్లో ఒకటైన తెలుగు దేశం కేంద్ర ప్రభుత్వం నుంచి తన మంత్రులను ఉపసంహరించుకుంటున్నట్టు ప్రకటించిన నేపథ్యంలో మరో భాగస్వామి శివసేన సంచలన వ్యాఖ్యలు చేసింది. 'ఈ పరిణామాన్ని ముందుగానే గ్రహించాం. ఎన్డీయే నుంచి ఇతర పార్టీలు కూడా బయటకు రానున్నాయి' అని ఆ పార్టీ నేత సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. భాగస్వామ్య పక్షాలతో ఎలా కలసి మెలసి ఉండాలో ప్రధాని నరేంద్ర మోడీకి, బీజేపీకి తెలియడం లేదని, కూటమి నుంచి ఒక్కో పార్టీ వైదొలగుతూ ఉంటే మోడీకి గడ్డు కాలమేనని హెచ్చరించారు. శివసేన ఎంపీ అరవింద్ సావంత్ సైతం ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మిత్ర పక్షాలను గౌరవించడం బీజేపీ పెద్దలకు తెలియడం లేదని, ఈ విషయం తెలుగు దేశం పార్టీ అందరి కన్నా ముందుగానే గ్రహించిందని అన్నారు. 'అందరితో కలసి' (సబ్ కా సాథ్) అని చెప్పే బీజేపీ ఆ పని ఏమాత్రమూ చేయకుండా విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటూ వెళుతోందని, తెలుగు దేశం నిర్ణయంతో బీజేపీ నిజ స్వరూపం మరోసారి బయటకు వచ్చిందని విమర్శించారు.

మోడీకి మరో తలనొప్పి

విభజన హామీలను నెరవేర్చాలని, ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీతో తెలుగు దేశం పార్టీ తెగతెంపులు చేసుకుంటున్న తరుణంలోనే ప్రధాని నరేంద్ర మోడీకి మరో తలనొప్పి మొదలైంది. బీహార్‌కు కూడా ప్రత్యేక హోదా ఇవ్వాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ డిమాండ్ చేశారు. మరో మిత్రపక్ష నేత నుంచి ఇలాంటి డిమాండ్ రావడంతో బీజేపీ కీలక నేతలు షాకయ్యారు. గతంలో కూడా ప్రత్యేక హోదా కోసం నితీష్ పలు మార్లు డిమాండ్ చేశారు. ఓ వైపు పార్టీలకు అతీతంగా ఏపీ ఎంపీలంతా ప్రత్యేక హోదా కోసం ఆందోళనలు ఉద్ధృతం చేసిన తరుణంలో నితీష్ మరో మారు ప్రత్యేక హోదా పల్లవి అందుకోవడం చర్చనీయంగా మారింది.



మోడీ హెచ్చరించినా వినలేదు



విగ్రహాల విధ్వంసం లెనిన్, పెరియార్ రామస్వామిలతో మొదలై ఇప్పుడు మహాత్మా గాంధీ, అంబేద్కర్ వరకూ చేరింది. త్రిపురలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత వామపక్ష నేత లెనిన్ విగ్రహాన్ని కూల్చేయడం, ఆపై తమిళనాట బీజేపీ కార్యదర్శి హెచ్ రాజా చేసిన వ్యాఖ్యలు, పెరియార్ రామస్వామి విగ్రహానికి అవమానం, కోలకతాలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ విగ్రహ ధ్వంసం మొదలైన సంఘటనలపై ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా హోమ్ శాఖతో మాట్లాడి హెచ్చరికలు జారీ చేసినా, విగ్రహాల విధ్వంసానికి ఫుల్‌స్టాప్ పడలేదు. తాజాగా గురువారం ఉదయం కేరళలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. కన్నూరు జిల్లాలోని తాలిపరంబ తాలూకా కార్యాలయంలో ఉదయం 7 గంటల సమయంలో ఈ పని జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారిస్తున్నట్టు తెలిపారు. ఇదే సమయంలో తమిళనాడు రాజధాని చెన్నైకి సమీపంలోని తిరువొత్రియూరులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించారు. విగ్రహాల విధ్వంసానికి పాల్పడే వారిని ఉపేక్షించబోమని హెచ్చరించిన తరువాత కూడా ఈ ఘటనలు జరగడం గమనార్హం.

అయోధ్య వివాదంపై వ్యాఖ్యలకు 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' రవిశంకర్‌పై ఫిర్యాదు



లక్నో : రామ జన్మభూమి- బాబ్రీ మసీదు స్థల వివాదాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించకుంటే భారతదేశం సిరియా మాదిరిగా తయారవుతుందని వ్యాఖ్యానించిన 'ఆర్ట్ ఆఫ్ లివింగ్ (ఏఓఎల్)' వ్యవస్థాపకుడు శ్రీశ్రీ రవిశంకర్‌పై మజ్లిస్ నేత తౌహీద్ సిద్ధిఖి లక్నోలో ఫిర్యాదు చేశారని ఏఎన్ఐ వార్తా సంస్థ తెలిపింది. అయోధ్య స్థల వివాదాన్ని సత్వరం పరిష్కరించకుంటే భారత్‌లో సిరియా తరహా హింసాత్మక ఘటనలు చోటు చేసుకునే ప్రమాదం ఉందని ఓ టీవీ షోలో రవిశంకర్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. దేశవ్యాప్తంగా అనేక పార్టీలు ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పు పట్టుతున్నాయి. 'రామాలయానికి వ్యతిరేకంగా కోర్టు తీర్పు ఇస్తే రక్తసిక్తమైన పరిస్థితులు నెలకొంటాయి. మెజారిటీ హిందువులు అలాంటి తీర్పును అంగీకరిస్తారా? చెప్పండి? వారు ముస్లిం వర్గంపై కోపావేశాలను ప్రదర్శించే అవకాశం ఉంది' అని రవిశంకర్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఆయన వ్యాఖ్యలపై మజ్లిస్‌తో పాటు శివసేన కూడా మండిపడ్డాయి. తన వ్యాఖ్యలపై చెలరేగిన దుమారాన్ని సద్దుమణిగేలా చేసేందుకు ఆయన ప్రయత్నించారు. అయోధ్య కేసులో తాను చేసిన వ్యాఖ్యలు హెచ్చరిక కాదని, కేవలం ముందు జాగ్రత్త మాటలేనని ఆయన స్పష్టం చేశారు. అయోధ్య వివాదానికి సుప్రీం కోర్టు పరిష్కారం చూపలేదని ఆయన వ్యాఖ్యానించారు.

సోషల్‌మీడియాకు భారత క్రికెటర్లు దూరం!

కొలంబో : ఎప్పుడూ సోషల్‌మీడియా ద్వారా అభిమానులకు టచ్‌లో ఉండే భారత క్రికెటర్లు కొద్ది రోజులుగా ఎందుకు దూరంగా ఉన్నారు? క్రికెటర్లు అంటే అందరూ కాదండోయ్.. లంక పర్యటనకు వెళ్లిన వారు మాత్రమే. ప్రస్తుతం లంకలో మత ఘర్షణలు చోటు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ దేశ ప్రభుత్వం సామాజిక మాధ్యమాల సేవలను నిలిపివేయాలని సర్వీసు ప్రొవైడర్లకు అదేశించింది. దీంతో లంక పర్యటనలో ఉన్న భారత ఆటగాళ్లు ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సాప్ తదితర మాధ్యమాలకు దూరంగా ఉండాల్సి వస్తుందట. ఘర్షణల నేపథ్యంలోనే భారత ఆటగాళ్లు బుధవారం ప్రాక్టీస్ సెషన్లో పాల్గొనలేదు. పూర్తి సమయాన్ని హోటల్‌లోనే గడిపారు. నా ఫోన్‌కి వాట్సాప్ మెసేజ్‌లు వస్తున్నాయి. వాటిని చదవగలుగుతున్నాను. కాకపోతే కాల్స్ చేయడానికి అవకాశం లేదు అని భారత జట్టుతో వెళ్లిన ఓ సిబ్బంది తెలిపాడు. ముక్కోణపు టోర్నీ కోసం రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు లంకలో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. ఆతిథ్య లంకతో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 5 పరుగుల తేడాతో ఓడిపోగా.. గురువారం బంగ్లాదేశ్‌తో తలపడనుంది.



కోహ్లి వల్లే నా పదవి పోయింది

బీసీసీఐ మాజీ చీఫ్ సెలక్టర్ దిలీప్ వెంగ్‌సర్కార్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : దాదావు పదేళ్ల క్రితం విరాట్ కోహ్లిని భారత జట్టులో ఎంపిక చేయడం వల్ల తన చీఫ్ సెలక్టర్ పదవిని పోగొట్టుకోవాల్సి వచ్చిందంటూ భారత దిగ్గజ ఆటగాడు దిలీప్ వెంగ్‌సర్కార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విరాట్ కోహ్లిని ఎంపిక చేయడమనేది బీసీసీఐ మాజీ అధ్యక్షుడు, అప్పటి బీసీసీఐ కోశాధికారిగా ఉన్న ఎన్ శ్రీనివాసన్‌కు నచ్చని కారణంగానే చీఫ్ సెలక్టర్ పదవిని కోల్పోవల్సి వచ్చిందని తాజాగా స్పష్టం చేశాడు. 2008 ఆస్ట్రేలియా పర్యటనలో తమిళనాడు ఆటగాడు ఎస్ బద్రీనాథ్‌ను తప్పించి కోహ్లిని ఎంపిక చేయడంతో శ్రీనివాసన్ ఆగ్రహాన్ని చవిచూడాల్సి వచ్చిందన్నాడు.

'2008లో జరిగిన అండర్ 19 వరల్డ్ కప్‌ను కోహ్లి నేతృత్వంలోని భారత జట్టు గెలుచుకుంది. ఆ క్రమంలోనే ముందుగా ఆ ఏడాది శ్రీలంక పర్యటనకు కోహ్లిని భారత సీనియర్ క్రికెట్ జట్టులోకి తీసుకున్నాం. అదే సమయంలో బద్రీనాథ్ కూడా వన్డే అరంగేట్రం చేశాడు. లంకేయులతో వన్డే సిరీస్‌లో భాగంగా రెండో వన్డేలో బద్రీనాథ్‌ను అరంగేట్రం జరిగింది. ఆ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఆడిన బద్రీనాథ్ (27 నాటౌట్, 6, 6) తీవ్రంగా నిరాశపరిచాడు. అదే సిరీస్‌లో కోహ్లి ఐదు మ్యాచ్‌లు ఆడాడు. తొలి మ్యాచ్‌లో 12 పరుగులు చేసిన కోహ్లి.. రెండో వన్డేలో 37 పరుగులు చేశాడు. ఇక మూడో వన్డేలో 25 పరుగులు చేయగా, నాల్గో వన్డేలో 54 పరుగులు, ఐదో వన్డేలో 31 పరుగులు చేశాడు. దాంతో ఆపై ఆసీస్ పర్యటనకు బద్రీనాథ్‌ను పక్కకు పెట్టి కోహ్లిని ప్రాముఖ్యత నిచ్చాం. ఇది నా చీఫ్ సెలక్టర్ పదవికి ఎసరు పెట్టింది. బద్రీనాథ్‌పై ఎందుకు వేటు వేయాల్సి వచ్చిందంటూ శ్రీని నన్ను ప్రశ్నించారు. దానికి నేను విరాట్‌ను వెనుకేసుకొచ్చా. విరాట్‌లో ఒక అసాధారణ ఆటగాడ్ని నేను చూశా. అందుకే అతన్ని ఆసీస్ టూర్‌కు ఎంపిక చేయడానికి కారణమని చెప్పా. దాంతో నాకు, శ్రీనికి వాగ్వాదం జరిగింది. ఆ సీజన్‌లో తమిళనాడు తరవున 800 పరుగులు చేసిన ఆటగాడ్ని ఎలా తప్పిస్తారు అని ప్రశ్నించారు. అతనికి మరొక చాన్స్ ఇద్దామని శ్రీనికి నేను సర్దిచెప్పే యత్నం చేశా. ఇంకా ఎప్పుడు చాన్స్ ఇస్తావు. అతనికి ఇప్పటికే 29 ఏళ్లు అని నిలదీశారు. దానికి నేను చాన్స్ ఇద్దామని చెప్పాను కానీ, ఎప్పుడు అనేది చెప్పలేకపోయా. ఆ మరుసటి రోజు నా చీఫ్ సెలక్టర్ పదవి ముగిసిపోయిందని చెప్పారు. కృష్ణమాచారి శ్రీకాంత్‌కు సెలక్షన కమిటీ చీఫ్ బాధ్యతలు అప్పచెప్పారు. అయితే శరద్ పవార్ బీసీసీఐ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత నాకు మళ్లీ సెలక్షన్ కమిటీలో చోటు దక్కింది' అని వెంగీ తెలిపారు. 2006లో తొలిసారి దిలీప్ వెంగసర్కార్ బీసీసీఐ సెలక్షన్ కమిటీ చీఫ్ సెలక్టర్ బాధ్యతలు చేపట్టారు. భారత మాజీ వికెట్ కీపర్ కిరణ్ మోరే నుంచి వెంగసర్కార్ ఆ పదవిని స్వీకరించిన వెంగీ.. రెండేళ్ల తర్వాత ఆ పదవికి ఉన్నపళంగా గుడ్ బై చెప్పారు. ఆపై 2011లో తిరిగి మరోసారి బీసీసీఐ చీఫ్ సెలక్టర్‌గా వెంగ సర్కార్ ఎంపికయ్యారు. అప్పటి బీసీసీఐ అధ్యక్షుడు శరద్ పవార్ మద్దతుతో వెంగీ మరోసారి సెలక్షన్ కమిటీ బాధ్యతలు చేపట్టారు.

కోహ్లిని ధోనీ వద్దన్నాడు



ఇప్పుడంటే మహేంద్ర సింగ్ ధోనీ – విరాట్ కోహ్లి మంచి స్నేహితులు. ధోనీ నుంచే కెప్టెన్సీ అందుకున్న కోహ్లి అతని సలహాలు, సూచనలు తీసుకుంటూనే జట్టును నడిపిస్తున్నాడు. కానీ, ఒకప్పుడు విరాట్ కోహ్లిని జట్టులోకి తీసుకుందాం అంటే ధోనీ ససేమిరా అన్నాడట. కోహ్లిని తీసుకుందాం అన్నందుకు వెంగ్‌సర్కార్‌ని బీసీసీఐ కోశాధికారిగా ఉన్న శ్రీనివాసన్ సెలక్టర్ పదవి నుంచి ముందుగానే తప్పించాడట. ఈ విషయాలన్నింటినీ బీసీసీఐ మాజీ సెలక్టర్ దిలీప్ వెంగ్‌సర్కార్ స్వయంగా తెలిపారు.

ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న వెంగ్‌సర్కార్... 2008లో టీమిండియా శ్రీలంక పర్యటనకు వెళ్లాల్సి ఉంది. అండర్–23లో ఆడే ఆటగాళ్లను జట్టులోకి తీసుకోవాలని సెలక్షన్ కమిటీ నిర్ణయించుకుంది. అదే ఏడాది కోహ్లి నాయకత్వంలోని అండర్–19 భారత జట్టు ప్రపంచకప్ గెలిచింది. ఆ తర్వాత ఇండియా–ఎ తరవున బ్రిస్బేన్‌లో జరిగిన ఓ మ్యాచ్‌లో కోహ్లి 123 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్ చూసిన నేను అతనికి లంక పర్యటనకు వెళ్లే భారత జట్టులో స్థానం కల్పించాలనుకున్నా. నా నిర్ణయాన్ని సహ సెలక్టర్ల ముందు ఉంచా. వారంతా అంగీకరించారు. అప్పుడు కోచ్‌గా ఉన్న గ్యారీ కిర్‌స్టన్, కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ మాత్రం ఒప్పుకోలేదు. నేను కోహ్లి ఆట తీరు చూశాను. అందుకే జట్టులో స్థానం ఇవ్వాలనుకుంటున్నట్లు చెప్పాను. కానీ, వారు ససేమిరా అన్నారు. వారు ఎందుకు ఒప్పుకోవడం లేదో నాకు తెలుసు. కోహ్లికి జట్టులో చోటు ఇస్తే చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాడు బద్రీనాథ్‌పై వేటు పడుతుందేమోనని వారి భయం అని వివరించాడు దిలీప్. అంతేకాదు అప్పుడు బీసీసీఐ కోశాధికారిగా పని చేస్తున్న శ్రీనివాసన్‌కు నా నిర్ణయం నచ్చలేదు. ఎందుకంటే చెన్నై అతని రాష్ట్ర జట్టే కదా! ఆ తర్వాత బద్రీనాథ్‌పై ఎందుకు వేటు వేయాలనుకుంటున్నావ్ అని శ్రీ వచ్చి నన్ను అడిగాడు. ఆస్ట్రేలియా పర్యటనలో విరాట్ ప్రదర్శన చూశాను. అందుకే తీసుకోవాలని అనుకుంటున్నాను అని చెప్పా. అంతకు ముందు జరిగిన ఓ టోర్నీలో తమిళనాడు తరవున బరిలోకి దిగిన బద్రీనాథ్ 800 పరుగులు చేశాడు. మరి అతనికి ఎందుకు స్థానం ఇవ్వకూడదు అని నాతో వాదించాడు. తర్వాత ఛాన్స్ ఇస్తానన్నా. ఇంకా ఎప్పుడు ఛాన్స్ ఇస్తావు? ఇప్పటికే అతడి వయస్సు 29 అన్నాడు. ఎప్పుడిస్తానో ఇప్పుడే కచ్చితంగా చెప్పలేను. కానీ తప్పకుండా బద్రీనాథ్‌కు అవకాశం మాత్రం ఇస్తా అని బదులిచ్చాం.



భారత్ బోణీ

- మరోసారి ధావన్ ఇన్నింగ్స్ ధనాధన్
- బంగ్లాదేశ్‌పై ఆరు వికెట్ల తేడాతో గెలుపు
- ముక్కోణపు సిరీస్‌లో భారత్‌కు తొలి విజయం

కొలంబో : భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న టీ20 ముక్కోణపు సిరీస్‌లో భారత్ బోణీ కొట్టింది. బౌలర్లు సమష్టిగా రాణించి తొలుత బంగ్లాదేశ్‌ను తక్కువ పరుగులకే కట్టడి చేయగా... అనంతరం బ్యాట్స్‌మెన్ తమదైన శైలితో బ్యాట్ ఝులిపించారు. దీంతో బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌ను భారత్ ఆరు వికెట్ల తేడాతో గెలుచుకుంది. ఓపెనర్ శిఖర్ ధావన్ 55(43బంతుల్లో; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధశతకం, సురేశ్ రైనా 28 (27బంతుల్లో; 1 ఫోర్లు, 1 సిక్స్), మనీశ్ పాండే 27 (19బంతుల్లో; 3ఫోర్లు) నిలకడగా ఆడి బంగ్లాదేశ్ నిర్దేశించిన 140 పరుగుల లక్ష్యాన్ని 18.4 ఓవర్లలో ఛేదించారు. అంతకుముందు కెప్టెన్ రోహిత్ శర్మ 17 (13బంతుల్లో; 3 ఫోర్లు) తన వైఫల్యాల పరంపరను కొనసాగించాడు. ముస్తాఫిజర్ వేసిన 3.3 ఓవర్‌లో క్లీన్‌బౌల్డ్‌గా వెనుదిరిగాడు. శ్రీలంకతో జరిగిన మొదటి టీ20లో సరిగా రాణించని యువ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ 7 (8బంతుల్లో; 1 ఫోర్) వన్‌డౌన్‌లో దిగినా వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోలేకపోయాడు. బంగ్లా బౌలర్లలో రుబేల్ హసన్, సౌమ్య సర్కార్ చెరో వికెట్ తీశారు.

రాణించిన భారత బౌలర్లు...



శ్రీలంకతో జరిగిన తొలి టీ20లో తేలిపోయిన భారత్ బౌలర్లు.. బంగ్లాతో మ్యాచ్‌లో విజృభించారు. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కెప్టెన్ రోహిత్ శర్మ నమ్మకాన్ని బౌలర్లు నిలబెట్టారు. పేస్ బౌలర్ జయ్‌దేవ్ ఉనద్కత్(3/38), ఆల్‌రౌండర్ విజయ్ శంకర్(2/32) వెంటవెంటనే బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్‌ను పెవిలియన్‌కు పంపించారు. ఈ క్రమంలో బంగ్లా బ్యాట్స్‌మెన్ భారీ షాట్లు కొట్టే అవకాశం కూడా లేకుండా చేశారు. శార్దూల్ ఠాకూర్, చాహల్ కూడా చక్కగా బౌలింగ్ చేయడంతో బంగ్లాదేశ్ తక్కువ పరుగులకే పరిమితమయింది. తొలి ఐదు ఓవర్లకే ఓపెనర్లు పెవిలియన్ బాట పట్టినప్పటికీ వన్‌డౌన్ బ్యాట్స్‌మెన్ లిటన్ దాస్ 34 (30 బంతుల్లో; 3 ఫోర్లు), మరో బ్యాట్స్‌మెన్ షబ్బీర్ రహ్మాన్ 30 (26బంతుల్లో; 3 ఫోర్లు, 1 సిక్స్) స్కోరుబోర్డును ముందుకు నడిపించే ప్రయత్నం చేశారు. మిగతా బ్యాట్స్‌మెన్ సరిగా రాణించకపోవడంతో నిర్ణీత 20ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి 139 పరుగులే చేయగలిగింది. అయితే, భారత ఫీల్డర్లు సుమారు ఐదు క్యాచ్‌లు వదిలేయడం, బౌలర్లు కూడా ఎక్స్‌ట్రాల రూపంలో మరికొన్ని పరుగులు అందించడంతో బంగ్లాదేశ్ ఆ మాత్రం స్కోరు అయినా చేసింది.



డికాక్ మ్యాచ్ ఫీజులో 25-శాతం కోత

దర్బన్ : దక్షిణాఫ్రికా వికెట్‌కీపర్, బ్యాట్స్‌మెన్ డికాక్‌కు కూడా ఐసీసీ జరిమాన విధించింది. దర్బన్‌లో ఆస్ట్రేలియా–దక్షిణాఫ్రికా మధ్య జరిగిన తొలి టెస్టులో మైదానం వెలుపల డేవిడ్ వార్నర్–డికాక్ మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై ఐసీసీ విచారణ చేపట్టింది. రిఫరీ చేపట్టిన విచారణలో వార్నర్ నోరు పారేసుకున్నట్లు తప్పును అంగీకరించడంతో అతని మ్యాచ్ ఫీజులో 75 శాతం కోత విధించారు. అలాగే మూడు డీమెరిట్ పాయింట్లను తన ఖాతాలో వేశారు. తాజాగా ఇదే వివాదంపై రిఫరీ డికాక్‌ను ప్రశ్నించి అతడి మ్యాచ్ ఫీజులో 25శాతం కోత విధించి ఒక డీమెరిట్ పాయింట్‌ను ఖాతాలో వేసింది. తొలి టెస్టు నాలుగో రోజు ఆటలో టీ విరామ సమయంలో ఇరు జట్ల ఆటగాళ్లు డ్రస్సింగ్ రూమ్‌కు వెళ్తున్న సమయంలో వార్నర్.. డికాక్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాడు. సహచరులు వద్దని వారిస్తున్నా డికాక్‌పైకి దూసుకెళ్లడం అక్కడి కెమెరాల్లో నమోదైన సంగతి తెలిసిందే.

జయపూర్‌లోనే రాయల్స్ మ్యాచ్‌లన్నీ



న్యూఢిల్లీ : రెండేళ్ల నిషేధాన్ని ఎదుర్కొని ఈ ఏడాది తిరిగి ఐపీఎల్‌లో అడుగుపెట్టిన జట్లలో ఒకటి రాజస్థాన్ రాయల్స్. నిన్నమొన్నటి వరకు సొంత గడ్డపై ఆడే మ్యాచులను రాజస్థాన్ రాయల్స్ ఎక్కడ ఆడుతుందా అని అందరూ ఆసక్తిగా ఎదురుచూశారు. తాజాగా ఆ ఫ్రాంఛైజీ జయపురలోని సవాయ్ మన్‌సింగ్ స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదుర్చుకుంది. మార్చి 5 నాటికి రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్(ఆర్‌సీఏ) మైదానాన్ని సిద్ధం చేయడంతోపాటు పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని బీసీసీఐ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అసోసియేషన్ అధ్యక్షుడు సీపీ జోషి, ఛైర్మన్ రంజీత్ ఆ పనిలో నిమగ్నమయ్యారు. తాజాగా పనులన్నింటినీ క్లియర్ చేయడంతో రాజస్థాన్ క్రీడల మంత్రి ఆధ్వర్యంలో ఆర్‌సీఏ ఒప్పందం చేసుకుంది. ఈ ఏడాది రాజస్థాన్ సొంతగడ్డపై ఏడు మ్యాచ్‌లను ఆడనుంది. ఈ సందర్భంగా ఆర్‌సీఏ నిర్వాహకులు మాట్లాడుతూ..ఐపీఎల్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇచ్చేందుకు మరోసారి సవాయ్ మన్‌సింగ్ మైదానం పూర్తి స్థాయిలో సిద్ధమైంది. ఇక ఎలాంటి పెండింగ్ పనులు లేవు. జైపూర్ ప్రజలకు ఇదో కానుక. ఇక నుంచి రాష్ట్రంలో క్రికెట్‌ను అభివృద్ధి చేసేందుకు పూర్తి స్థాయిలో పని చేస్తాంఅని తెలిపారు.

బీసీసీఐపై అభిమానుల ఆగ్రహం



న్యూఢిల్లీ : టీమిండియా క్రికెటర్ల వార్షిక వేతనాలను భారీగా పెంచిన భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)పై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జీతాల పెంపులో పురుష, మహిళా క్రికెటర్లకు వ్యత్యాసం చూపించడంపై నెటిజన్లు మండి పడుతున్నారు. భారత పురుషుల క్రికెటర్లకు కోట్లలో వార్షిక వేతనం ఉండగా.. మహిళా క్రికెటర్లకు లక్షల్లో ఉండటం ఏమిటని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా క్రికెటర్లకు ఇచ్చిన కానుక ఇదేనా? అని నిలదీస్తున్నారు. దేశం తరువున ఇరు జట్లు అద్భుతంగా రాణిస్తున్నా జీతాల్లో ఇంత వ్యత్యాసం ఏమిటో ప్రశ్నించండి అని ఒకరంటే.. షేమ్ బీసీసీఐ.. మహిళా టాప్ క్రికెటర్ల జీతాలు పురుషుల సీ గ్రేడ్ ఆటగాళ్ల వేతనాల్లో సగం ఉండటం సిగ్గుచేటని మరోకరు ట్రోల్ చేస్తున్నారు. పురుషుల కెప్టెన్ విరాట్ కోహ్లికి రూ 7 కోట్లు వస్తే మహిళా జట్టు కెప్టెన్‌కు మరి రూ. 50 లక్షలా అని విమర్శలు గుప్పిస్తున్నారు. ఇక భారత పురుషుల క్రికెటర్ల జీతాలు ఏ+ గ్రేడ్– రూ. 7 కోట్లు, ఏ గ్రేడ్– రూ. 2 కోట్ల నుంచి 5 కోట్లు, బీ గ్రేడ్ – రూ.1 కోటి నుంచి 3 కోట్లు, సీ గ్రేడ్– రూ. 50 లక్షల నుంచి 1 కోటి మేర పెంచారు. ఇటీవల మహిళా క్రికెటర్ల అద్భుతంగా రాణించడంతో అభిమానుల నుంచి ఆదరణ పెరిగింది. ఈ నేపథ్యంలో వీరి జీతాలు కూడా భారీగా పెరుగుతాయని అందరు భావించారు. కానీ బీసీసీఐ మహిళా దినోత్సవం నాడే మహిళా క్రికెటర్లకు మొండి చెయ్యి చూపించింది. జీతాలు పెంచిన అవి పురుష క్రికెటర్లతో పోల్చితో చాలా తక్కువ. భారత మహిళా క్రికెటర్ల వార్షిక వేతనాలు.. గ్రేడ్ ఏ– 50 లక్షలు, గ్రేడ్ బీ– 30 లక్షలు, గ్రేడ్ సీ –10 లక్షలుగా ప్రకటించారు. ఈ వార్షిక వేతనాల వ్యత్యాసం మరీ ఇంతగా ఉండటం నెటిజన్లకు ఆగ్రహం కలిగిస్తోంది.

షమి ఆత్మహత్యా యత్నం కూడా చేశాడు



న్యూఢిల్లీ : ఒకానొక సందర్భంలో టీమిండియా పేసర్ మహ్మద్ షమీ ఆత్మహత్యకు యత్నించిన విషయాన్ని అతని భార్య హసీన్ జహాన్ తాజాగా వెలుగులోకి తెచ్చారు. అదొక షాకింగ్ ఘటనగా పేర్కొన్న జహాన్..ఒక అమ్మాయితో కుటుంబ సభ్యులు పెళ్లి వద్దన్నందుకే షమీ అలా చేశాడని ఆమె పేర్కొన్నారు. షమీకి పలువురు మహిళలతో సంబంధాలున్నాయని, తనపై గృహ హింసకు పాల్పడుతున్నాడని తెలిపిన ఆమె బుధవారం సాయంత్రం కోల్‌కతా పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే షమీకి సంబంధించిన విషయాల్ని జహాన్ బయట పెట్టారు. 'మేమిద్దరం 2012లో తొలిసారి కలుసుకున్నాం. అంతకుముందు షమి సమీప బంధువుల్లో ఒక అమ్మాయిని ప్రేమించాడు. ఆమెతో ఐదు సంవత్సరాల ప్రేమాయణాన్ని షమీ సాగించాడు. పెళ్లి కూడా చేసుకోవాలనుకున్నాడు. కానీ, ఆ అమ్మాయి కుటుంబసభ్యులు షమితో పెళ్లికి ఒప్పుకోలేదు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన షమి ఆత్మహత్యకు యత్నించాడు' అని జహాన్ తెలిపారు. 'షమి కోసం నేను అన్ని చేశా. నా మోడలింగ్ కెరీర్, ఉద్యోగం వదులుకున్నా. దక్షిణాఫ్రికా పర్యటన నుంచి తిరిగి వచ్చినప్పటి నుంచి నన్ను వదిలించుకు నేందుకు ప్రయత్నిస్తున్నాడు' అని జహాన్ పేర్కొన్నారు.

నేను ఆమెకు ఫోన్ చేస్తూనే ఉన్నా



నా భార్య చేసిన ఆరోపణలు నిజమైతే క్షమాపణ అడగడానికి నేను సిద్ధంగా ఉన్నా అంటూ క్రికెట్ ఆటగాడు షమీ ఒక వార్తాపత్రిక అడిగిన ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు. షమికి పలువురు మహిళలతో అక్రమ సంబంధాలు ఉన్నాయని, తనపై గృహ హింసకు పాల్పడుతున్నాడని అతడి భార్య బుధవారం సాయంత్రం కోల్‌కతా పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసింది. దీంతో బీసీసీఐ కాంట్రాక్టును షమి కోల్పోవలసి వచ్చిన సంగతి తెలిసిందే.

హసీన్ చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి..ఇదంతా నా పేరును దెబ్బతీయడానికి చేస్తున్న కుట్ర. నేను నా భార్యతో మాట్లాడానికి చాలా సార్లు ఫోన్ చేశాను. కానీ ఆమె నా ఫోన్ ఎత్తడం లేదు. నా మీద వచ్చిన ఆరోపణలన్నీ నిజమైతే నా భార్య, అభిమానులను క్షమించమని అడగడానికి నేను సిద్ధంగా ఉన్నా అని భారత్ ఫాస్ట్ బౌలర్ షమి అన్నారు. ఈ ఆరోపణలన్నీ ఏ ఆధారం లేకుండా వచ్చాయి. నాకు తెలియని వాటి గురించి ఇప్పుడు నేనేమి మాట్లాడలేను. మేమిద్దరం కలిసే ఉంటున్నాం. కలిసే హోలీ వేడుకలు చేసుకున్నాం. దక్షిణాఫ్రికా పర్యటన తరవాత ఇద్దరం కలిసి షాపింగ్ కూడా చేశాం. నేను ధర్మశాలలో ఉన్నపుడు వీటి గురించి విన్నాను. నాకు వేరే వారితో సంబంధం ఉండి ఉంటే ఇతరులు ఈ విషయాన్ని వెల్లడించేవారు. మీడియాలో నా భార్య వెల్లడించిన వాట్సప్ సందేశాలు ఏవీ నావి కావు. కావాలంటే నా ఫోన్ చెక్ చేసుకోండి. నేను మా మామయ్యతో మాట్లాడాను. అతడు నాతో మంచిగా మాట్లాడారు. తొందర్లో అన్ని సద్దుమణుగుతాయని ఆశిస్తున్నా అన్నారు.

దేవుడి సృష్టిలోనే మహిళ గొప్పది



హైదరాబాద్ : ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని భారత క్రీడాకారులు శుభాకాం క్షలు తెలిపారు.

★ భోపాల్‌లోని ఓ మురికివాడలో 9 ఏళ్ల ముస్కాన్ లైబ్రరీ నడువుతోంది. 121 వుస్తకాలతో ఆమె ఈ లైబ్రరీని ప్రారంభించింది. ఆమె అందరికీ స్ఫూర్తి. అలాగే 19 ఏళ్ల జైనాబ్ చిన్నతనంలో బాల కార్మికురాలిగా పని చేసింది. ఆ తర్వాత తల్లిదండ్రులకు చేయూతగా ఉంది. ఇప్పుడు పిల్లలందరూ చదువుకోవాలని ఉద్యమకారిణిగా మారింది. ప్రతి రోజు విమెన్స్ డేనే: వీరేంద్ర సెహ్వాగ్

★ మహిళలందరికీ విమెన్స్ డే శుభాకాంక్షలు. ప్రతి ఇంట్లో, అందరి మనస్సుల్లో సంతోషానికి మీరే కారణం. మీకు దూరంగా ఉన్నప్పుడు మీతో గడిపిన మధురక్షణాలను గుర్తు చేసుకున్నప్పటికీ ఆ లోటు తీరనిది : శిఖర్ ధావన్

★ మహిళలు.. మీరు ఎంతో ప్రత్యేకం. మీరో శక్తి. మీ వైవిధ్యాలను ఈ రోజు గుర్తు చేసుకుని, పండగలా జరువుకుందాం. హ్యాపీ విమెన్స్ డే: సురేశ్ రైనా

★ హ్యాపీ విమెన్స్ డే. తల్లి, సోదరి, భార్య, కుమార్తెగా నా జీవితంలో అద్భుతమైన మహిళలు ఉన్నారు : హర్భజన్

★ ప్రతి మహిళ ఎంతో విభిన్నం. అలాగే ఎంతో ప్రత్యేకం. మహిళలందరికీ హ్యాపీ విమెన్స్ డే. మీ అడుగుజాడలతో ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తారు: వీవీఎస్ లక్ష్మణ్

★ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ఈ ప్రపంచంలో దేవుడి సృష్టించిన వాటిల్లో గొప్పది.. మహిళ: సౌరభ్ గంగూలీ

★ మీ పనిలో ప్రగతి సాధించండి. దినదినాభివృద్ధి చెందండి. హ్యాపీ విమెన్స్ డే: సైనా నెహ్వాల్

★ హ్యాపీ విమెన్స్ డే. మహిళగా పుట్టినందుకు గర్వపడండి : పీవీ సింధు

★ హ్యాపీ.. ఇంటర్నేషనల్ విమెన్స్‌డే : సాక్షి మాలిక్

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.